VISALAANDHRA Phone 5301
ఉదయం
● ● Regd No, H 203

విశాలాంధ్ర

700520

సంపుటి 18, సంచిక 54] విజయవాడ 23—5—1968 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు 44-00	రు 51-00
6 నెలలకు	రు 22-00	రు 25-50
3 నెలలకు	రు. 11 25	రు 12-75
నెలకు	రు 3-75	రు. 4-25

ప్యాసింజర్ రైలుతో గూడ్సురైలు ఢీ

గోరఖ్‌పూర్ స్టేషన్‌లో

గోరఖ్‌పూర్, మే 22

ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో నిలబడియున్న ప్రయాణీకుల రైలుతో గూడ్సురైలు గతరాత్రి ఢీకొన్న ఫలితంగా రాకపోకలకు ఎనిమిది గంటలు అంతరాయం కలిగింది. నష్టాల వివరాలు తెలియరాలేదు.

జెరూసలేంనగర ప్రతిపత్తి మార్పుకు భద్రతాసంఘం వ్యతిరేకత

ఇజ్రాయిల్ తీసుకున్న చర్యలపట్ల విచారం వ్యక్తంచేస్తూ తీర్మానం ఆమోదం

ఇజ్రాయిల్ వాదనలకు అమెరికా, కెనడాల వత్తాసు, ఓటింగులో తాటస్థ్యం

ప్రైగాన్ మే 21

జెరూసలెం నగర ప్రతిపత్తిని మార్చుతూ ఇజ్రాయిల్ ఇటీవల కాలంలో తీసుకున్న చర్యలన్నింటినీ తిరస్కరిస్తూ భద్రతా సంఘం నేడొక తీర్మానం చేసింది. ఆ చర్యలన్నింటినీ రద్దు పరచవలసిందిగా ఇజ్రాయిల్‌ను ఆదేశించింది. బ్రిటన్, ఫ్రాన్స్, సోవియట్ లోనహా 13 దేశాలు యీ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి. కాగా అమెరికా కెనడాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

పంజాబ్ శాసనసభ నిరవధికంగా వాయిదా

చండీగఢ్, మే 22

పంజాబ్ శాసనసభ అసాధారణ సమావేశం మూడు రోజులపాటు జరిగిన అనంతరం నేటి మధ్యాహ్నం నిరవధికంగా వాయిదా పడింది.

రాష్ట్ర హైకోర్టు తీర్పుదృష్ట్యా జులై 15 వరకు - 3 మాసాల బడ్జెట్‌ను సభ ఆమోదానికి పెట్టాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకొనుటతో మామూలుగా మే 29 వరకు జరుగవలసిన సమావేశం వాయిదా పడింది

సభ వాయిదాపడే ముందు బస్ ధరల కంట్రోలు బిల్లును సభ ఆమోదించింది. బస్ లోని టిక్కెట్ల ధరలను నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఇవ్వబడింది.

కంచికచర్ల కేసు విచారణ జూలై 29న ప్రారంభం

బందరు సెషన్సు కోర్టులో

బందరు, మే 22

కృష్ణాజిల్లా కంచికచర్ల హరిజన బాలుని సజీవదహనోదంతం కేసు విచారణ కృష్ణాజిల్లా సెషన్సు కోర్టులో జూలై 29 నుంచి ప్రారంభమవుతుంది. ఆగస్టు 13 వరకు విచారణ సాగుతుంది.

ఈ కేసు ప్రాథమిక దర్యాప్తు గన్నవరం స్పెషలు జ్యుడీషియల్ మేజిస్ట్రేటుకోర్టులో పూర్తయిన విషయం పాఠకులకు విదితమే.

కంచికచర్ల గ్రామంలో హరిజనబాలుడైన అరికట్ల కోటేశును గత ఫిబ్రవరి 24వ తేదీన సజీవదహనం చేసిన విషయం విదితమే.

ఈ కేసులో ముద్దాయిలు పన్నపనేని కోటేశ్వరరావు, పన్నపనేని ఆదెన్న, బండారుపల్లి వెంకటేశ్వరరావు, గద్దె కోటేశ్వరరావు, గద్దె నరసింహారావు, జొన్నలగడ్డ చిన్ని, జొన్నలగడ్డ మధుసూదనరావు (వి. వి.)

అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్, కెనడా ప్రతినిధి జార్జి ఇగ్నాటెఫ్ సంక్లిష్టమైన పశ్చిమ ఆసియా సమస్య మొత్తంనుండి ఒక్క జెరూసలెం సమస్యను వేరుచేసి పరిష్కరించ జూడటం సరికాదని ఇజ్రాయిల్‌ను వెనకేసుకు వచ్చారు. ఈ చర్య పశ్చిమ ఆసియాలో జరుగుతున్న శాంతికృషికి అవరోధం అవుతుందని వారు వాదించారు.

తీర్మానం

జెరూసలెం నగర ప్రతిపత్తి మార్చరాదంటూ జనరల్ అసెంబ్లీ సమావేశం గత జులైలో చేసిన రెండు తీర్మానాలకు విరుద్ధంగా ప్రవర్తించిన ఇజ్రాయిల్ చర్యపట్ల యీ తీర్మానం విచారం వ్యక్తంచేసింది. ఇజ్రాయిల్ ఆ నగరంలో జరిపిన శాసనచర్యలు, పరిపాలనా సంబంధమైన చర్యలు ఏవీ చెల్లనేరవని ప్రకటించింది. ఇదివరకే తీసుకున్న చర్యలన్నింటినీ వెంటనే రద్దుపర్చాలనీ జెరూసలెం నగర ప్రతిపత్తిని మార్చేలాంటి చర్యలు యికముందు ఏవీ తీసుకోరాదనీ ఇజ్రాయిల్‌ను ఆదేశించింది.

చెన్నారెడ్డిచే సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు

ఆంధ్ర హైకోర్టుతీర్పుపైన

న్యూఢిల్లీ మే 22

తన ఎన్నికను రద్దుచేస్తూ ఆంధ్ర హైకోర్టు యిచ్చిన తీర్పుననుసరించి కేంద్ర ఉక్కు గనుల మంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ ఎం చెన్నారెడ్డి, హైకోర్టుతీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేశారు.

హైకోర్టు తీర్పు అమలును నిలుపుచేస్తూ "స్టే" ఇవ్వవలసిందిగా కోరుతూ మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు.

బరౌని విద్యుత్ కేంద్రం లోపాలు

పాట్నా మే 21

రు 15 కోట్లతో బరౌని విద్యుచ్ఛక్తి కేంద్రంలో మొదటి దశ ప్రతిష్ఠాపించిన మూడు ఉత్పత్తి విభాగాలు లోపభూయిష్టమైనవేనని నేడు బీహారు శాసనసభలో వ్యవసాయ మంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్ అన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు చావన్ కృషి

ఢిల్లీలో మూడు కొత్త జైళ్ళ నిర్మాణం — వార్త

(శంకర్స్ వీక్లీ సౌజన్యంతో)

మార్క్సిస్టుల ద్వేషపూరిత రాజకీయాలు

కేరళ పారిశ్రామికమంత్రి శ్రీ థామస్ విమర్శ

తిరువనంతపురం, మే 22

మార్క్సిస్టుపార్టీ వారు ద్వేషపూరిత రాజకీయాలను అనుసరిస్తున్నారని కేరళ పారిశ్రామికమంత్రి శ్రీ టి వి థామస్ (కమ్యూ) నేడు విమర్శించారు.

మార్క్సిస్టుపార్టీని ఏకాకిని చేసి, దానికి వ్యతిరేకంగా మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కమ్యూనిస్టుపార్టీ యత్నిస్తున్నదన్న మార్క్సిస్టుల నిందారోపణను శ్రీ థామస్ నిరాకరించారు.

మార్క్సిస్టులను ఏకాకులను చేయడానికి తమపార్టీ యత్నించుటలేదని అయితే వారంతట వారే ఏకాకులౌతున్నారని నేడిక్కడ విలేకరులతో మాటాడుతూ స్పష్టీకరించారు. "వారిని ఏకాకులను చేసి వారికి వ్యతిరేకంగా మిశ్రమ ప్రభుత్వం స్థాపించటలో పులేదు ఇంతవరకు కమ్యూనిస్టుపార్టీ దానిని గురించి యోచించలేదు ప్రస్తుత పార్టీ విధానం అటువంటి ఆలోచనను కూడా అనుమతించదు" అని చెప్పారు

కేరళ పారిశ్రామికీకరణ అవకాశాలను తెలుసుకొనేందుకు తాను ముఖ్యమంత్రి శ్రీ నంబూదిపాద్ సోవియట్ యూనియన్, యూరప్‌లోని మరికొన్ని సోషలిస్టు దేశాలను సందర్శించ నున్నామని, అయితే ఏదేశం నుండి ఇంతవరకు ఆహ్వానం అందలేదన్నారు ఈ పర్యటన ప్రతిపాదన జూన్ లేదా జూలై చివరిలో అమలులోనికి రావచ్చు నన్నారు

సోవియట్ యూనియన్‌పై శ్రీ నంబూద్రి

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘానికి బ్రహ్మానందరెడ్డి పోటీ

న్యూఢిల్లీ మే 21

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, సి బి గుప్తా, అతుల్యఘోష్, డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్‌లు పోటీ చేస్తారని తెలుస్తోంది. జూన్ 3వ తేదీన ఎన్నికలు జరుగుతాయి

కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులు 8 మందితోగాక మరో 8 గురుని కేంద్రఎన్నికల సంఘానికి ఎ. ఐ. సి. సి సభ్యులు ఎన్నుకుంటారు

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ యస్ యస్ మిశ్రా, శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, శ్రీ వి పి నాయక్‌ల పేర్లుకూడా ఎన్నికల సంఘానికి పోటీచేసేవారి పేర్లలో వినవస్తున్నాయి.

శ్రీ త్రివెడే ప్రమాణ స్వీకారం

మహారాష్ట్ర అటవీ మంత్రిగా

బొంబాయి మే 22

రాష్ట్ర అటవీశాఖ కాబినెట్ మంత్రిగా శ్రీ ఎన్ కె త్రివెడే నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు

మహారాష్ట్ర గవర్నరు శ్రీ డాక్టరు పి. వి. చెరియన్ ఆయనచే పదవీ ప్రమాణస్వీకారం చేయించారు.

కేంద్ర హోంమంత్రి చవాన్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, ఇతర మంత్రులు, మహారాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి తదితరులు ఈ ఉత్సవానికి హాజరైనారు.

తాజా వార్తలు

ఇటలీ సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీకి 177 స్థానాలు లభించాయి. గతంలో 166 స్థానాలు మాత్రమే ఉన్నవి. మొత్తం పార్లమెంటు స్థానాల సంఖ్య 630

• • •

ఫ్రాన్స్‌లో డిగోల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విస్తృత స్థాయిలో జరుగుతున్న సమ్మెలో నేడు పారిస్‌లోని 15 వేల మంది టాక్సీ డ్రైవర్లుకూడా చేరారు

27½ లక్షల నిరుద్యోగులు

న్యూఢిల్లీ మే 22

1967 డిసెంబరుకి దేశంలోని వివిధ ఎంప్లాయిమెంటు ఎక్చేంజిలలో తమ పేర్లు నమోదు చేయించుకున్న నిరుద్యోగుల సంఖ్య 27, 40 435 వుంది.

వీరిలో 60 శాతానికి పైగా మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులు కానివారు. నిరక్షరాస్యులు 35 శాతానికి పైగా. అండర్ గ్రాడ్యుయేట్లు (మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణులైనవారితో సహా). 5 శాతానికి తక్కువ గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు.

పారిస్‌లో 4 వ దఫా శాంతి చర్చలు

ఉత్తర వియత్నాం, అమెరికా ప్రతినిధి వర్గాలమధ్య

పారిస్ మే 22

ఉత్తర వియత్నాం, అమెరికా ప్రతినిధుల మధ్య నేడిక్కడ 4 వ దఫా వియత్నాం సమస్యపై ప్రాథమిక సంభాషణలు ప్రారంభమైనవి.

ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గ నాయకుడు క్సువాన్‌థుయ్ శాంతి సమావేశం గదిలోనికి వచ్చారు. తరువాత కొంత నిమిషాలో అమెరికా ప్రధాన ప్రతినిధి అవెరల్ హారిమన్ అరుదెంచారు.

ఇరువురు మందహాసం చేస్తూ కొంత నిమిషాలసేపు ఫోటో గ్రాఫర్లు ఫొటోలు తీసుకొనడానికి వీలుగా నిలుచున్నారు.

చర్చలు తిరిగి సోమవారానికి వాయిదా

పారిస్, మే 22

వియత్నాం శాంతి చర్చలు తిరిగి వచ్చే సోమవారానికి వాయిదా పడ్డాయి

ఫిబ్రవరిలో యు. పి. మధ్యంతర ఎన్నికలు

లక్నో, మే 22

ఉత్తర ప్రదేశ్‌లో వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ యస్. పి. సేన్ వర్మ నేడిక్కడ చెప్పారు.

రాష్ట్రంలోని రాజకీయ పార్టీల అభిప్రాయం మీద ఆయన చెప్పారు.

శ్రీ సేన్ వర్మ అంతకు ముందు ఈ విషయమై 18 పార్టీల ప్రతినిధులతో చర్చించారు

మధ్యంతర ఎన్నికల తేదీ ఇంకా నిర్ణయింపబడలేదన్నారు, కొన్ని పార్టీలు ఫిబ్రవరి చివరివారం మరికొన్ని పార్టీలు ఫిబ్రవరి 2, 3 వారాల్లో ఎన్నికలు జరపాలని కోరాయి ఈ విషయమై వివిధ పార్టీల మధ్య స్వల్ప అభిప్రాయ భేదం మాత్రమే వుందన్నారు.

ఒక రోజు పోలింగ్ జరపడం అవసరమైనది. అయితే ఇంత పెద్దరాష్ట్రంలో అది సాధ్యపడక పోవచ్చునని శ్రీ వర్మ చెప్పారు.

ఓటర్ల జాబితాలో తప్పులున్నాయని అన్ని పార్టీలు ఫిర్యాదు చేస్తున్నదృష్ట్యా ఎన్నికల జాబితాను పునర్వ్యవస్థీకరించి క్రొత్త జాబితాను తయారు చేయవలసి వుంటుందన్నారు

ఓటర్లను ఇక్కడిగిరి నుండి పోలింగ్ కేంద్రానికి ఉచిత వాహనాలలో తీసుకురావడాన్ని బహిష్కరించాలని కొన్ని పార్టీలు సూచించాయని అయితే ఈ రాయితీని తాను వ్యతిరేకించానన్నారు దీనిని తాను కేంద్రానికి సిఫారసు చేస్తానన్నారు

సర్వసాధారణంగా పెరిగిన ధరల దృష్ట్యా ఎన్నికల వ్యయం పరిమితిని పెంచాలన్న సూచన పరిశీలింపబడుతున్నదన్నారు

ఏ కొత్త గుర్తింపు ఎన్నికల చిహ్నం కేటాయించవలసివచ్చినా అది తరువాత పరిశీలింపబడుతుందన్నారు.

బెంగాల్ మధ్యంతర ఎన్నికల వాయిదా ప్రతిపాదనలేదు

శ్రీ సేన్‌వర్మ ప్రకటన

లక్నో, మే 22

నవంబరులో పశ్చిమబెంగాల్‌లో జరుగనున్న మధ్యంతర ఎన్నికలను వాయిదావేసే ప్రతిపాదనలేదని ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ యస్ పి. సేన్‌వర్మ నేడిక్కడ చెప్పారు.

నవంబరులో పోలింగ్ జరప డానికి రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించాయన్నారు.

సైదాబాద్ కాలనీకి నీటి కొరత

హైదరాబాద్ మే 22

సైదాబాద్ కాలనీలో గత 20 రోజులుగా నీటి కొరత ఏర్పడింది. ఆ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.

దూరప్రాంతాలలోని బావుల నుంచి ఆ కాలనీలోని నివాసితులు నీరు తెచ్చుకొనక తప్పని పరిస్థితి ఏర్పడింది

హుగ్లీపై రెండవ వంతెన

కేంద్రంచే 8 కోట్లు మంజూరు

కలకత్తా మే 21

కలకత్తాలో హుగ్లీపై రెండవ హౌరా వంతెనను నిర్మించే నిమిత్తం నాల్గవ ప్రణాళికా కాలములో కేంద్రంచే 8 కోట్ల రూపాయలు మంజూరు చేయబడింది

ఈ విషయాన్ని కేంద్ర రవాణా నౌకా మంత్రి నేడు పత్రికలవారికి తెలిపారు

కలకత్తాలో రవాణా తీవ్రత దృష్ట్యా హుగ్లీపై రెండవ వంతెన నిర్మించటం అవసరమని తాను భావిస్తున్నాననీ ఈ విషయంపై రేపు గవర్నర్ ధర్మవీరతో తాను చర్చించగలనని ఆయన చెప్పారు

వియత్నాం యుద్ధానికి అదనంగా రు. 300 కోట్లు

అమెరికా పార్లమెంటుకు జాన్సన్ సిఫారసు

వాషింగ్టన్ మే 22

దక్షిణ వియత్నాం, దక్షిణ కొరియాలలో యుద్ధ ఖర్చుల నిమిత్తం అదనంగా నూరో 39 కోట్ల డాలర్ల మొత్తాన్ని (సుమారు రు. 300 కోట్లు) మంజూరు చేయవలసిందిగా అధ్యక్షుడు జాన్సన్ నిన్న అమెరికా కాంగ్రెస్‌ను అర్థించారు.

ఈ మొత్తాన్ని కలుపుకుంటే యీ సంవత్సరం జూన్ నాటికి ముగిసే పన్నెండు మాసాల వ్యవధిలో అమెరికా యుద్ధ వ్యయం 16 2 బిలియన్ల డాలర్లు అవుతుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో వేసిన అంచనా 13 7 బిలియన్ల డాలర్లు

జాన్సన్ యిప్పుడు ప్రతిపాదిస్తున్న అదనపు వ్యయం 3 బిలియన్లలో అత్యధిక భాగాన్ని వియత్నాంకు కేటాయించాలని కోరుతున్నారు.

ఈ అదనపు ఖర్చును కాంగ్రెస్ అత్యవసరంగా పరిగణించి మంజూరు చేయాలని అతడు ప్రతినిధుల సభ స్పీకరుకు రాసిన లేఖలో కోరారు

సాధ్యమైనంత తొందరలో న్యాయబద్ధమైన శాంతి ఏర్పడాలనే వాంఛ వున్నప్పటికీ అందుకై అవిరామ కృషి జరిగే పర్యంతం మన శక్తిని వినియోగించక తప్పదు. ఆ రంగంలో పోరాడుతున్న సైనికుల తోడ్పాటుకు మనం చేయవలసిందంతా చేయాల్సి వుంటుంది అని జాన్సన్ యీ లేఖలో చెప్పారు.

అమెరికా విదేశాంగశాఖ డిప్యూటీ కార్యదర్శి సార్‌విస్ట్ పత్రికలవారితో మాట్లాడుతూ, వియత్నాంలో వియత్‌కాంగ్‌వారు ప్రారంభించిన ఎదురుదాడి కారణంగానూ, ప్యూబ్లో ఉదంతం ఫలితంగా కొరియా రంగంలో పెరిగిన ఉద్రిక్తత దృష్ట్యాను అదనపు సైనిక వ్యయం అవసరం అవుతూ వుంది అని చెప్పారు.

తాను కోరుతున్న మొత్తంలో దక్షిణ వియత్నాంలోనే ఖర్చుపెట్టవలసిన అవసరం రాకపోవచ్చునని మిగిలిన మొత్తాన్ని అంతర్జాతీయ మిస్సైల్ వ్యవస్థను అభివృద్ధి పరచేందుకు వినియోగించ వచ్చునీ జాన్సన్ యీ లేఖలో చెప్పారు

తిరుపతి దేవుని అందరు చూచేందుకు వీలుగా మందిరంలో టెలివిజన్ పెట్టాలని శ్రీ అనంతశయనం అయ్యంగార్ రాష్ట్ర దేవాదాయ మంత్రికి సూచించారు.

వేతన స్తంభన బిల్లుకు బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదం

అతి స్వల్ప మెజారిటీతో

లండన్, మే 22

విల్సన్ ప్రభుత్వం తెచ్చిన వేతన స్తంభన బిల్లుకు అతికష్టంమీద కామన్స్‌సభ ఆమోదం లభించింది

35 వోటుల మెజారిటీతో ఈబిల్లు కామన్స్ సభలో నెగ్గింది ఇంతతక్కువ మెజారిటీతో ఇటీవల ఏ బిల్లూ బ్రిటిష్ పార్లమెంటులో పాసుకాలేదు

లేబర్‌పార్టీలోని 40 మంది పార్లమెంటు సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనకుండా తటస్థంగా వున్నారు. లేకపోతే ఈ బిల్లుకు కేవలం 10 ఓట్ల మెజారిటీ లభించవలసి వుండేది

కన్సర్వేటివ్ పార్టీ సభ్యులంతా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు చేశారు. మైనారిటీ లిబరల్ పార్టీతో కలిసి విల్సన్ ప్రభుత్వ అనుకూల సభ్యుల సంఖ్య సభలో 290 కాగా బిల్లుకు అనుకూలంగా 255 ఓట్లు మాత్రం వచ్చాయి

కాలికట్ జిల్లాలో 33 కోట్ల టన్నుల ఇనుప ఖనిజం

న్యూఢిల్లీ మే 21

కేరళలోని కాలికట్ జిల్లాలో 33 కోట్ల టన్నుల ఇనుపఖనిజం వున్నట్లు భారత భూగర్భశాఖ పరిశీలనలో తేలింది

ఇప్పటికి ఈ నిక్షేపం గురించి ప్రాథమిక పరిశీలన మాత్రమే జరిగింది. ఈ ఖనిజం నాణ్యత, ఇతర స్వభావాల గురించి ఇంకా పరిశీలన జరగవలసివుంది

ఈ పరిశోధనను మూడు దశలుగా నిర్వహించటానికి జాతీయ ఖనిజాల అభివృద్ధి కార్పొరేషన్ రు 13 లక్షలు కేటాయించింది. మూడు దశల పరిశోధన పూర్తిగావటానికి సుమారు రెండు మూడు సంవత్సరాలు పట్టవచ్చు. పరిశోధన ఫలితాలు ప్రోత్సాహకరంగా వుంటే ఈ ఖనిజాన్ని ఎగుమతి చేయటానికి కేరళ తీరంలో ఆధునిక ఓడరేవు నిర్మాణం అవసరం అవుతుంది

ఈ నెల 22 వ తేదీన హైదరాబాద్‌లో శంకర మందిరానికి కంచి జగద్గురు శ్రీ శంకరాచార్య శంకుస్థాపన చేస్తారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ మే 22

విజయవాడలో నేటి మధ్యాహ్నం 3½ గంటలకు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 114.5 ఫారన్‌హీట్ డిగ్రీలు

పాలశుద్ధిలో హోమోజినైజేషన్ పద్ధతి

జంటనగరాలలో అమలు

విజయవాడ మే 21

ఈనెల 1 వ తేదీ నుండి హోమోజినైజేషన్ అనే ప్రత్యేక పద్ధతిలో తయారు చేసిన పాలను సరఫరాచేసే విధానాన్ని పాల ప్రాజెక్టు ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిని హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలోని పాలవినియోగదారులకు వర్తింపచేస్తున్నామని సికింద్రాబాద్ నగర పాలసరఫరా ప్రాజెక్టు అధికారి ఒకరు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు

ఈ పద్ధతివలన పాలలోని క్రొవ్వు పదార్థం చిన్నచిన్న భాగాలుగా విడిపడి పాలలోని ఇతర కణాలతో కలిసిపోతుంది. ఇందువలన సులభంగా జీర్ణమవుతుంది. ప్రత్యేకించి బాలబాలికలకు మంచిది

ఒకే విధమైన పెరుగు ఈ పద్ధతివలన తయారవుతుంది. పైవరకు మీగడ కట్టదు. మీగడ రూపొందే ప్రతిని విడిచి వెళ్తుంది. ఎక్కువ మొత్తం పాలను ఒకే విధంగా పంపిణీ చేయటం సులభతరమవుతుంది. పాలు చాలా చిక్కగా కనిపిస్తాయి అని ఆ ప్రకటనలో తెలిపారు

హోమోజినైజేషన్ పద్ధతి వలన పాలలో పోషక పదార్థ విలువ అలాగే ఉంటుందనే విషయాన్ని వినియోగదారులు గ్రహించాలని ఈ ప్రకటనలో కోరారు. (వి. వి.)

పొరుగుదేశాలతో సత్సంబంధాల స్థాపన

గౌరవప్రదమైన ప్రాతిపదికపై భారత్ సిద్ధం; కాన్‌బెర్రాలో భారత ప్రధాని ప్రకటన

కాన్‌బెర్రా మే 22

పాకిస్తాన్ - చైనాలతో సత్సంబంధాలు లేనందుకు భారత ప్రభుత్వం ఎంతో విచారిస్తున్నదని, గౌరవ ప్రదమైన ప్రాతిపదికపై ఈ దేశాలతో సత్సంబంధాలకై భారత్ నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటుందని భారత ప్రధాని ఇందిరాగాంధి ఆస్ట్రేలియా ప్రధాని గార్టన్ ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ అన్నారు.

పార్లమెంట్ హౌస్‌లో శ్రీమతి గాంధి గౌరవార్థం ఏర్పాటు చేయబడ్డ విందులో గార్టన్ ప్రసంగానంతరం శ్రీమతిగాంధి ప్రసంగిస్తూ భారత సరిహద్దుదేశాలైన పాక్ చైనాల వైఖరి వల్ల ఖేదాన్ని వ్యక్తపరిచారు.

ఆ దేశాలతో భారత్ సంబంధాలు సరిగ్గా లేనందున భారత్ రక్షణపై అధికవ్యయం హెచ్చించాల్సి వస్తోందని అన్నారామె

అయితే ఆ దేశాలతో ఉభయులకూ గౌరవప్రదమైన సంప్రదింపులకు భారత్ ఎప్పుడూ సిద్ధమేనని ఆమె అన్నారు.

భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఒకే విధంగా కృషి గావిస్తోందని తెలిపారు. స్వతంత్రం వచ్చిన నాటినుండి భారత్ పెట్టుబడిలో 20 శాతం మాత్రం విదేశాల నుండి వచ్చిందని ఆమె అన్నారు

ఒక దేశంలో ధనిక పేద వ్యత్యాసాలు సమస్య మాత్రమేగాక అంతర్జాతీయ సమస్య కూడానని ఆమె అన్నారు. అంతర్జాతీయ స్థిరత్వం శాంతికొరకు దేశాల సర్వతోముఖాభివృద్ధి గావాలన్నారు

భారత్ ఆస్ట్రేలియాలవలె ఏరెండు దేశాలైనా పూర్తి భిన్నంగా ఉంటాయా అని తనకు ఆశ్చర్యం వేస్తోంది. దూరం మాత్రమేగాక చరిత్ర సంస్కృతి కూడా రెండు దేశాలను దూరంచేశాయి

ఈ ఉభయదేశాలకూ ఎన్నో సమాన సమస్యలున్నాయి. పసిఫిక్, ఆగ్నేయ ఆసియా ప్రాంతాల సమస్యల విషయంలోను వాటిని శాంతియుతంగాను సాంకేతికంగాను అభివృద్ధి పరచే విషయంలోను భారత ఆస్ట్రేలియా దేశాలు సహకరించవచ్చునని ఆమె సూచించారు

కొద్ది సంవత్సరాల క్రితం రైతులను వ్యవసాయములో నూతన విధానాలను ప్రవేశపెట్టే విషయంలో ఒప్పించలేక పోయామని అయితే ఇప్పుడు వారి అవసరాలను తట్టుకోలేక పోతున్నామని ఆమె అన్నారు.

భారత్ ఇప్పుడు ఉక్కు, రైల్వే వేగన్లు, యంత్ర పరికరాలు ఎగుమతి చేయగలుగుతోందన్నారు.

భారత్‌నుంచి ఆస్ట్రేలియా ఉక్కు

(మిగతా 6 వ పేజీలో)

విశాఖలో నౌకా పరిశోధనా కేంద్రం

రక్షణశాఖ శాస్త్రీయ వ్యవహారాల సలహాదారు శ్రీ భగవంతం సూచన

బెంగుళూరు, మే 22

విశాఖపట్నంలో నౌకా పరిశోధనా కేంద్రాన్ని నిర్మించాలని, కొచ్చిన్, బొంబాయి కేంద్రాలను అభివృద్ధి చేయాలని రక్షణ మంత్రిత్వ శాఖలోని పరిశోధన, అభివృద్ధి నిర్వహణ విభాగంలో ప్రత్యేక సైంటిఫిక్ డైరెక్టరు కార్యాలయాన్ని స్థాపించాలని, దేశ రక్షణ నిర్మాణానికి తగు ప్రాముఖ్యం ఇవ్వాలని నేడిక్కడ జరిగిన డైరెక్టర్లు, శాస్త్రవేత్తల, సంస్థల వార్షిక సమావేశంలో రక్షణ శాఖ శాస్త్రీయ సలహాదారు శ్రీ భగవంతం ప్రకటించారు.

మైసూరు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన యీ సమావేశాన్ని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ప్రారంభించారు.

శ్రీ స్వరణ్ సింగ్ మాట్లాడుతూ మన దేశం అభివృద్ధిలో కీలకదశలో నున్నదని ప్రతినిధులకు తెలియ జేశారు.

రక్షణ ఏర్పాట్లలో మనం మన మీదనే ఆధారపడేలా అభివృద్ధిని సాధించాలని యీ విషయంలో శాస్త్రవేత్త, ఉత్పత్తి దారుడు, వినియోగదారుడు, సమన్వయంగా కృషి చేయాలని శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు.

మన అభివృద్ధికి అదే సరైనదారి అని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

వ్యవసాయం, పరిశ్రమ, రక్షణ ఆదితర అన్ని రంగాలలోనూ మన బలాన్ని పెంచుకొనేందుకు శీఘ్రకృషి చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.

మన దేశాన్ని పటిష్టవంతం చేసి, ప్రజా జీవితాన్ని సుభిక్షం చేసేందుకు మన శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధిని పూర్తిగా వినియోగించుకో వలసిన సమయం ఇదేనని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఈలక్ష్యాన్ని సాధించుకొనేందుకు ప్రభుత్వం శాస్త్రవేత్తలకు అన్ని విధాలా సహాయం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

ప్రాథమిక విద్యా పాఠ్యక్రమంలో సంగీతం

రాష్ట్ర గవర్నరు సూచన

హైదరాబాద్ మే 21

ప్రాథమిక విద్యాసంస్థలలో కళలను, సంగీతాన్ని చేర్చాలని వాటి ద్వారా నే పిల్లలలో సామర్థ్యాన్ని పెంపొందించే అవకాశం ఎక్కువగా వుంటుందని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ సూచించారు.

నిన్న సాయంత్రం రవీంద్ర భారతిలో జరిగిన ఉత్సవంలో మాట్లాడుతూ శ్రీ దేశాయ్ యీ విషయాన్ని చెప్పారు.

సభకు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ టి వి రాఘవులు అధ్యక్షత వహించారు. శ్రీ దేశాయ్ నాట్యవిద్యాలయంలో ఉత్తీర్ణులైన వారికి పట్టాలను పంచారు.

భారతదేశంలోని వివిధ నాట్యరీతులతో పాటు అంతర్జాతీయ నాగరికతకు చెందిన వివిధ నాట్యరీతులను మేళవించి విద్యార్థులకు ఉన్నత శిక్షణ యిచ్చిన ఆంధ్ర ప్రదేశ్ నాట్య సంఘాన్ని గవర్నర్ అభినందించారు.

జానపద కళల యొక్క, జానపద సంగీతం యొక్క ప్రాముఖ్యతను ఆయన ఉగ్గడిస్తూ మనం వాటిని చిరకాలం భద్రపరచుకోవాలని, ఇతర నాగరికతలతో వాటిని మేళవించి అభివృద్ధి చేయాలని శ్రీ దేశాయ్ వివరించారు.

శ్రీ రాఘవులు మాట్లాడుతూ జాతీయ సమగ్రతా సాధనలో నాగరికత సాధించిన సమన్వయాన్ని మనం దృష్టిలో వుంచుకొని గవర్నరు సూచించినట్లుగా ప్రాథమిక పాఠ్యాంశాలలో కళలను, సంగీతాన్ని చేర్చాలని అన్నారు.

సంఘ నిర్వాహక కార్యదర్శి శ్రీ బోడు కూరి సాంబశివరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

సభానంతరం శ్రీ శ్రీ వేదం వెంకట్రాయ శాస్త్రి "ప్రతాపరుద్రీయం" నాటకాన్ని ప్రదర్శించారు.

ఉపాధ్యాయుల తొలగింపు ఉత్తర్వు

ప్రభుత్వ పునః పరిశీలన?

హైదరాబాద్ మే 21

సెకండరీ స్కూళ్లలో తాత్కాలికోపాధ్యాయుల తొలగింపు ఉత్తర్వును ప్రభుత్వం పునః పరిశీలన చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు శాసన మండలి సభ్యుడు శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం గారిచ్చిన వినతికి సమాధానంగా తెలియజేశారు.

ఆరేండ్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను సహితం తాత్కాలికోపాధ్యాయులుగా పాఠశాలల్లో పనిచేస్తున్నారని, తెలుగు పండితులు తగినంత మంది లేనందున సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు చాలా చోట్ల ఆ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని, ఈ పరిస్థితులలో తాత్కాలికోపాధ్యాయుల తొలగింపు ఉత్తర్వు అన్యాయం మాత్రమే కాక చాలా పాఠశాలలలో రోజువారీ పని నిర్వహణకు భంగం కలిగిస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యంగారు తమ వినతిలో పేర్కొన్నారు.

మహిళా రోగిపై డాక్టరు దౌష్ట్యం

ఆదిలాబాదులో

ఆదిలాబాదు మే 18

ఈనెల 13 వ తేదీన ఆదిలాబాదులో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరవచ్చిన ఒక ముస్లిం యువతిని బలాత్కారించాలని తలచిన అసిస్టెంట్ సర్జన్ శ్రీ పద్మారెడ్డి దౌష్ట్యానికొడిగట్టినందున ఆయనను వెంటనే అక్కడినుండి బదిలీ చేయాలని కోరుతున్నారు.

ఈ దుర్వార్త విన్న వెంటనే స్థానిక శాసన సభ్యులు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కర్ణం రామకిషను నాయకత్వాన 200 మంది ఊరేగింపుగా జిల్లా కలెక్టరు వద్దకు వెళ్ళి డాక్టరుపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈనెల 20వ తేదీన జరగనున్న జిల్లా ఆరోగ్య సమావేశంలో ఈ విషయం పైవిచారణ చేస్తామని కలెక్టరు తెలిపారు.

ఆదిలాబాదు నుండి 50 మంది ప్రతినిధులు

నాగపూర్ ఆదివాసి మహాసభకు

హైదరాబాదు మే 22

ఈ నెల 25,26 తేదీలలో నాగపూర్‌లో జరుగనున్న అఖిలభారత ఆదివాసి మహాసభకు ఆంధ్రదేశంలో అధిక సంఖ్యలో గోండులు గల ఆదిలాబాదు జిల్లానుంచి 50 మంది గల ప్రతినిధివర్గాన్ని పంపటానికి ఇటీవల జరిగిన జిల్లా ఆదివాసుల మహాసభ నిర్ణయించింది.

ఆంధ్రరాష్ట్రంలో శ్రీకాకుళం, ఖమ్మం, వరంగల్ ప్రాంతాలనుండి కూడా ప్రతినిధులు గణనీయమైన సంఖ్యలో ఈ అఖిలభారత మహాసభకు హాజరు కానున్నారు.

భూస్వాములు, వడ్డీ వ్యాపారులు, అటవీ అధికారుల అమానుష దోపిడికి, నిర్బంధ కాండకు గురి అవుతున్న ఆదివాసీ ప్రజల న్యాయమైన కోర్కెలను సాధించే పోరాట రూపాలను, కార్యక్రమాన్ని రూపొందించనున్న అఖిలభారత మహాసభపట్ల రాష్ట్రంలోని గోండులు, కోయలు, చెంచులు, ఇతర ఆదివాసి ప్రజలు విశేష ఆసక్తి ప్రదర్శిస్తున్నారు.

ఆదిలాబాదు ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించనున్న జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ పి. నర్సయ్య ఈ సందర్భంగా నేడొక ప్రకటన చేస్తూ అఖిలభారత మహాసభకు హాజరుకానున్న ప్రతినిధులు ఆయా ప్రాంతాలలో ఆదివాసులపై జరుగుతున్న దోపిడి, నిర్బంధ వివరాలను వ్రాతపూర్వకముగా తీసుకొని రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

టెలిగ్రాఫ్ పనివారి మహాసభ సమాప్తి

హైదరాబాదు మే 21

అఖిలభారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ 3వ తరగతి ఉద్యోగుల యూనియన్ 6వ వార్షిక మహాసభ నేటి సాయంత్రం ఇక్కడ ముగిసినది. శ్రీ పి రంగనాయకులు అధ్యక్షత వహించారు. మహాసభను శ్రీ ఎస్ ఎమ్ సదు డి. ఇ. (టెలిగ్రాఫ్స్) ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ ప్రతినిధుల సభలో ప్రసంగించారు.

మహాసభ శ్రీ పి రామమోహనరావును నూతన అధ్యక్షునిగా ఎన్నుకొంది. ఉపాధ్యక్షులుగా శ్రీ అంజయ్య, కార్యదర్శిగా శ్రీ రాధాకృష్ణమూర్తి సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు మల్లారెడ్డి, దయానంద్, కోశాధికారిగా శ్రీ జయదేవ్‌లు ఎన్నికైనారు.

వెంకటారెడ్డి పేటలో అగ్ని ప్రమాదం

భద్రాచలం, మే 21

ఇక్కడికి 8 మైళ్ళ దూరంలో ఉన్న వెంకటారెడ్డి పేటలో గత గురువారం అగ్ని ప్రమాదం సంభవించిన కారణంగా మొత్తం 31 గృహాలు దగ్ధమైనాయి. దీనిమూలంగా 51 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు. సమాచారం అందిన వెంటనే అధికారులు గ్రామాన్ని దర్శించి అవసరమైన పునరావాస సౌకర్యాలకై ఏర్పాట్లు చేశారు.

శ్రీ టి అంజయ్య (శాసనసభ్యుడు)ను రాష్ట్ర కార్మిక సలహాబోర్డు సభ్యునిగా తీసుకున్నారు.

అశోకా పేపర్ మిల్స్ కుంభకోణం

పాట్నా, మే 21

అశోకా పేపర్ మిల్స్ వ్యవహారాలపై బీహార్ శాసనమండలిలో మే 31న 2 గంటలపాటు చర్చించేందుకు అనుమతి లభించింది.

ఎస్ ఎస్ పి. సభ్యుడు భోలాప్రసాద్‌సింగ్ చేసిన డిమాండ్‌ను అధ్యక్ష స్థానంలోవున్న శ్రీ మోకోరీ బోర్డా ఇందుకు అనుమతించారు.

పరిశ్రమల మంత్రి రమాపతి యిచ్చిన సమాధానం సభ్యులకు సంతృప్తి కలుగ లేదని శ్రీ సింగ్ అన్నారు.

ఆ మిల్లును ప్రభుత్వ స్వాధీనం నుండి విడిచిపెట్టడం ఒక కుంభకోణమని ఇదొక పెద్ద పారిశ్రామికవాదుల ఈ కుట్ర వెనుక ఉన్నారని శ్రీ సింగ్ విమర్శించారు.

ఆ మిల్లు డైరెక్టరుగా రాష్ట్ర ప్రభుత్వ ముందని మిల్లు సక్రమంపై నడుస్తోందని మిల్లును పూర్తిగా ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలా లేదా అనే విషయంపై భిన్నాభిప్రాయాలున్నాయని అంతకుముందు పరిశ్రమల మంత్రి శ్రీ రమాపతి చెప్పారు.

ఋషికేష్ ఫ్యాక్టరీ

క్రిమి సంహారక మందులకు డిమాండ్

న్యూఢిల్లీ, మే 22

ఋషికేష్‌లో ప్రభుత్వ రంగంలో ఉన్న క్రిమిసంహారక ఔషధాల ఫ్యాక్టరీ ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చాయి. వీటి కొరకు మనదేశంలోనేగాక విదేశాల నుండి కూడా ఆర్డర్లు వస్తున్నాయి.

ఈ ఫ్యాక్టరీలో తయారైన పెన్సిలిన్ కొనుగోలు చేసేందుకు రెండు రోజుల కితమే హాంగరీ ఒప్పందం కుదుర్చుకున్నది. యుగోస్లావియా దీని కొనుగోలుకు జరుపుతున్న చర్చలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి.

భారత ఔషధ సంస్థ దేశంలోనే టెండర్ల ద్వారా రు 30 లక్షల విలువ చేసే కంట్రాక్టులను సంపాదించింది.

మందులలో అతిముఖ్యమైన స్ట్రెప్టోమైసిన్ వచ్చే నెలలో ఈ ఫ్యాక్టరీ విక్రయించనున్నది. ఇంతవరకు ఒక టన్ను స్ట్రెప్టోమైసిన్ తయారు అయింది. ఇది మందుల సంస్థ పెట్టిన కఠిన పరీక్షల నన్నింటిని సంతృప్తి పరచింది. ఇంకా దీనికి సరియైన రంగును ఇచ్చే ఏర్పాటును పూర్తిచేయవలసి ఉంది.

సంవత్సరంలో 70 టన్నుల స్ట్రెప్టోమైసిన్ పల్వేలును తయారుచేసే శక్తి ఈ ఫ్యాక్టరీకి వుంది దీనికితోడుగా 15 టన్నుల డైహైడ్రో స్ట్రెప్టోమైసిన్ తయారు చేయగలుగుతామని భారత ఔషధసంస్థ అధ్యక్షుడు శ్రీ ఇంద్రజిత్ సింగ్ విలేకరులతో అన్నారు.

గత వారంలో పత్రికా విలేకరులు ఈ ఫ్యాక్టరీని సందర్శించినపుడు మెడికల్ సెంటు ప్రపంచవ్యాప్తంగా పెన్సిలిన్ డిమాండ్ పడిపోవడం వల్ల ఆందోళనను వ్యక్తం చేసింది. ఈ ఫ్యాక్టరీకి 75 టన్నుల పెన్సిలిన్ సాల్ట్ తయారు చేసే శక్తి ఉంది. అంతకంటే తక్కువ ఉత్పత్తి జరిగినా, ధరలు పడిపోయినా సంస్థ ఏకరమైన లాభాలు వస్తాయని శ్రీ ఇంద్రజిత్‌సింగ్ తెలిపారు.

సాలీనా 290 టన్నుల వివిధ క్రిమి సంహారక మందులను తయారుచేసేందుకు ఉద్దేశించిన ఈ ఫ్యాక్టరీ ప్రస్తుతం 140 టన్నుల మందులు తయారు చేస్తోంది. త్వరలో లక్ష్యాన్ని కూడా చేరుకోవచ్చు. 200 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి చేరుకుంటే ఈ ఫ్యాక్టరీ హైదరాబాదులోని సింథటిక్ డ్రగ్స్ ప్లాంటుకూ మద్రాసులోని శస్త్రచికిత్స పరికరాల ఫ్యాక్టరీకి తన లాభాలను వినియోగించుకుంటుందని శ్రీ సింగ్ అన్నారు.

ఆసియా ఖండంలో ఈ రకమైన మందులను పెద్దమొత్తంలో తయారుచేసే ఫ్యాక్టరీ మరొకటిలేదు. మొత్తం ఆసియాకు కావలసిన క్రిమిసంహారక ఔషధాలు ఇందులో తయారవుతాయి.

రు. 80 లక్షల ఖర్చుతో నీరు శుభ్రపరచే కేంద్రం

ఋషికేష్ ఫ్యాక్టరీనుండి వెలువడే విష పదార్థాలనుండి గంగానది నీరును శుభ్రంగా ఉంచేందుకు 80 లక్షల ఖర్చుతో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

దీని నిర్వహణకు సాలీనా ఒక లక్ష రూపాయలు ఖర్చవుతాయి. ఫ్యాక్టరీనుండి బయటికి వచ్చునీరును ఈ విభాగం శుభ్రపరచిన తరువాత సమీపపొలాలకు వినియోగిస్తారు.

ఆయుధాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

కేంద్రమంత్రి వెల్లడి

డార్జిలింగ్ మే 21

మనదేశ అవసరాలకు సరిపోను రక్షణ పరికరాలను తయారు చేసేందుకు మన ఫ్యాక్టరీల ఉత్పాదక శక్తిని బాగా పెంచామని నేడు ఇక్కడ పత్రికా సమావేశంలో రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ అన్నారు.

మనదేశం ఇప్పుడు విమానాలు, టాంకులు, రాడార్ ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేస్తున్నది. విదేశాలపై పూర్తిగా ఆధారపడే పని లేదని ఆయన అన్నారు.

పారిశ్రామిక సంబంధాలపై ఐ.యన్.టి.యు.సి. ముఠా తగాదాల దుష్ప్రభావం

జాతీయ లేబర్ కమిషన్ బృందం నివేదిక

న్యూఢిల్లీ 22 మే

ఐ. ఎన్. టి. యు సి లోని ముఠా తగాదాలు, అవసరమయిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వివాదాలను పరిష్కరించటానికి పూనుకోకుండా ఉపేక్ష వహించడం ఆంధ్రప్రదేశ్‌లో చాలా పారిశ్రామిక వివాదాలు విషమించటానికి కారణమని జాతీయ లేబర్ కమిషన్ పరిశీలన బృందం తన నివేదికలో పేర్కొన్నది.

రాష్ట్ర మంత్రి న్యాయమూర్తుల దృష్ట్యా ఒక ముఖ్య వివాదంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా పూనుకున్నదని కార్మిక నాయకులు ఒకరు ఈ బృందానికి చెప్పారు.

ఒక గానో ఫ్యాక్టరీలోని యూనియన్‌ను తన చేతిక్రిందికి తెచ్చుకునేందుకుగాను రాష్ట్ర మంత్రి ఒకరు ప్రయత్నించటంవల్ల, మెజారిటీ యూనియన్‌కు గుర్తింపు రాకుండా విఫలమైపోయింది. మెజారిటీ యూనియన్‌కు పోటీగా ఏర్పడిన పోటీ సంఘానికి ఆ మంత్రి స్వయంగా ప్రారంభోత్సవం చేశారు.

కొన్ని సంవత్సరాలలో త్వరితగతిన ప్రభుత్వ జోక్యం యూనియన్ మధ్య అంతర్గత వైరుధ్యాలు దక్షిణాది రాష్ట్రాల్లో పారిశ్రామిక అశాంతికి కొంతకారణమని ఈ బృందం పేర్కొన్నది.

మద్రాస్ ప్రభుత్వ విధానం ఆరాష్ట్రంలో అశాంతికి కారణమని అన్నది. కేరళలో పారిశ్రామిక సంబంధాలు సంతృప్తికరంగా వున్నా యూనియన్ల మధ్య వైషమ్యాలున్నాయి.

రాజీ సంప్రతింపుల యంత్రాంగం కేరళలో చురుగ్గా పనిచేస్తున్నదని బృందం పేర్కొన్నది.

పారిశ్రామిక ట్రిబ్యునల్స్, లేబర్‌కోర్టుల స్థానే పారిశ్రామిక న్యాయస్థానాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

కలకత్తా రేవుకు రు 3.11 కోట్ల నష్టం

న్యూఢిల్లీ మే 22

కలకత్తా ఓడరేవుపై ఈ సంవత్సరం రు. 3.11 కోట్లకన్నా ఎక్కువ నష్టం వచ్చినట్లు పోర్టు పరిపాలన విభాగం నివేదిక తెలియజేసింది. గతసంవత్సరం ఈ నష్టం రు 1.74 కోట్లు వుంది.

ఈలోటుకు కారణం రేవుపై రెండుసార్లు వేతనాన్ని పెంచవలసివచ్చినందువల్లనూ, ప్రయాణీకుల రద్దీ తక్కువగా ఉన్నందువల్లనూ, రు. 2 7 మేరకు ఉద్యోగుల జీతాలు, బోనసు ఇతర సౌకర్యాలు పెంచినందు వల్ల వచ్చిందని ఆ నివేదిక తెలిపింది.

గత సంవత్సరం వచ్చిన నష్టాన్ని రు 1.5 కోట్ల మేరకు పూడ్చుకునేందుకు ప్రయత్నం చేశారు.

ఈ సంవత్సర రేవులో ఎగుమతులు తగ్గిపోయాయి దిగుమతులు పెరిగాయి.

1965-66 సంవత్సరంలో ఎగుమతులు 45. 6 లక్షల టన్నులు ఎగుమతి కాగా ఈ సంవత్సరం 43 1 లక్షల టన్నులు మాత్రమే ఎగుమతి జరిగింది దిగుమతులు మాత్రం 52 8 లక్షల టన్నుల నుండి 57.9 లక్షల టన్నుల వరకు పెరిగింది

ఆదాయ వ్యయాలు

గత సంవత్సరం రు. 20 80 కోట్లున్న ఖర్చు 1966 67 లో రు.23.87 కు పెరిగింది 1966 67 లో రు. 20 45 కోట్లుగా 1965-66 లో రు. 18.66 కోట్లు ఆదాయం వచ్చింది.

కేరళలో అవసర బియ్యం నిల్వలు

అలెప్పీ మే 21

జూన్ నెల కరువు నెలంతగాను రాష్ట్ర ప్రభుత్వం బియ్యం నిల్వలను సమకూర్చు కుంటోందని గత రాత్రి ఇక్కడ జరిగిన సభలో కేరళ రెవిన్యూ మంత్రి శ్రీమతి గౌరీ థామస్ తెలిపారు.

ఐక్యసంఘటన ప్రభుత్వం లోగడ పాలించిన ప్రభుత్వాల కన్నా రెట్టింపు ధాన్య సేకరణ చేసిందని ఆమె అన్నారు.

రాజ్యాంగ పరిధిలో పని చేసే వీలు లేనందువల్ల మార్క్సిస్టులు ప్రభుత్వం నుండి నిష్క్రమిస్తారనే వార్తలను ఆమె ఖండించారు.

కమ్యూనిస్టుపార్టీపై గోపాలన్ దూషణలు

కాలికట్ మే 20

కేరళ ఐక్యసంఘటనను ఎదిరించేందుకు అభివృద్ధి నిరోధక శక్తులతో కమ్యూనిస్టుపార్టీ సహకరిస్తున్నదని కేరళ రాష్ట్ర మార్క్సిస్టు కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ గోపాలన్ నేడు యిక్కడ ఆరోపించారు.

కేరళ ఎరిగేషన్ మంత్రి శ్రీ థామస్ కాంగ్రెసుకు రక్షణ దళంగా ఉంటున్నాడని ఆయన నిందించారు.

కేరళకు ఆహార సరఫరా విషయంలో కేంద్ర వైఖరికి నిరసనగా ప్రారంభించదలచిన ఆందోళన విషయంలో మార్క్సిస్టుల ఒంటెత్తు పోకడలను విమర్శిస్తూ శ్రీ థామస్ చేసిన ప్రకటనపై శ్రీ గోపాలన్ సైతం కోపణలను గావించారు.

అణు జలాంతర్గాముల సంఖ్య హెచ్చింపు

అమెరికా కాంగ్రెస్ సిఫారసు

వాషింగ్టన్ మే 22

అణు జలాంతర్గాముల సంఖ్యను రక్షణ మంత్రిత్వశాఖ సూచించిన 69 సంఖ్యకంటే పెంచాలని అమెరికా కాంగ్రెస్ నిన్న ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

1970 లో కూడా అణు జలాంతర్గాముల నిర్మాణాన్ని కొనసాగించాలని కాంగ్రెస్ సైనిక వ్యవహారాల ఉపసంఘం సిఫారసు చేసింది.

సోవియట్ దేశం తరచు పంచ మొదలు నూట పదవరకు అలాంటి జలాంతర్గాములను కూడా కలిగివున్నది.

యూరప్‌లో బంగారు గిరాకి

లండన్, మే 21

ఫ్రాన్స్ పారిశ్రామికరంగం పూర్తిగా స్తంభించి పోవటంతో అంతర్జాతీయ మార్కెట్లో ఫ్రెంచి కరెన్సీ విలువ దారుణంగా పడిపోయింది. లండన్‌తో సహా యూరప్ మార్కెట్లలో బంగారానికి గిరాకీ అసాధారణంగా పెరిగింది. లండన్ మార్కెట్‌లో బంగారం ధర నిన్న ఒక్క రోజునే ఔన్సుకు 30 సెంట్లుపైగా పెరిగింది.

బంగారంకోసం జనం ఎగబడుతుంటే దుకాణాల్లో బంగారం లభ్యం లేకుండా పోయాయి.

స్విట్జర్లాండ్‌లో ఔన్సు ధర 50 సెంట్లు పెరిగింది.

ఫ్రాంక్ ధర పడిపోయినా పౌండ్ ధర పెరగలేదు. పౌండ్ ధర కూడా నిన్న తగ్గింది.

మరో 4 అమెరికా విమానాల కూల్చివేత

ఉత్తర వియత్నాంపై

టోక్యో, మే 22

ఈ నెల 17,20 తేదీల మధ్య సైనికరహిత మండలాన్ని దాటి తన భూభాగంపైకి వచ్చిన 4 అమెరికన్ విమానాలను ఉత్తర వియత్నాం రక్షణదళాలు నేలకూల్చాయి.

ఉత్తర వియత్నాం అధికార వార్తాసంస్థ నిన్న యీ విషయం ప్రకటించింది 1964 ఉత్తర వియత్నాంపై దాడులు ప్రారంభించిన నాటినుండి యిప్పటికి కూల్చివేయబడిన అమెరికా విమానాల సంఖ్య 2,933 అని ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

రవీంద్ర భారతి నిర్వహణలో లోపాలు

థియేటర్ అసోసియేషన్స్ ఫెడరేషన్ ప్రతినిధుల సూచన

హైదరాబాద్, మే 22

హైదరాబాదులోని 'రవీంద్ర భారతి' థియేటర్ నిర్వహణను అభివృద్ధి చేయడంలో తమకుగల అభిప్రాయాలను ఆంధ్రప్రదేశ్ థియేటర్ అసోసియేషన్స్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గం నేడు విద్యాశాఖ కార్యదర్శికి, రవీంద్ర భారతి మేనేజింగ్ కమిటీ గౌరవ కార్యదర్శి అయిన శ్రీ యస్. ఆర్. రామమూర్తికి తెలియజేసింది.

తమ అభిప్రాయాలను తాను కాయ శక్తుల అమలుపరుస్తానని విద్యాశాఖ కార్యదర్శి యీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. లైటింగ్ తదితర ఏర్పాట్ల విషయమై యీ ప్రతినిధులు చేసిన సూచనలను పరిశీలించవలసిందిగా విద్యాశాఖ కార్యదర్శి, రవీంద్ర భారతి మేనేజరుకు తెలియజేశారు.

రవీంద్ర భారతి అద్దె తగ్గింపు విషయమై మాట్లాడుతూ విద్యాశాఖ కార్యదర్శి తాను ఏక సూచనకు సంతృప్తి చెందినప్పటికీ అప్పుడే ఎట్టి హామీని చేయలేనని అన్నారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సంబంధాల అధికారి శ్రీ పి యస్ ఆర్ అప్పారావుతో కలుసుకొని మాట్లాడవలసిందిగా ఆయన ఈ ప్రతినిధి వర్గానికి సలహా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ థియేటర్ అసోసియేషనుల వారు రేట్ల పెంపకంపై ఒక నిర్ణయాన్ని చేసేవరకు ఎయిర్ కండిషను చేసినందువల్ల పెంచిన రేట్లను తగ్గించవలసిందిగా ఆ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

కళాప్రపూర్ణ బళ్ళారి రాఘవ వర్ధంతి ఉత్సవాలను గతనెల 16వ తేదీన జరపడానికి నిరాకరించడంలో ప్రభుత్వ అభిప్రాయమేమిటో తెలియనంతవరకు యీ ప్రతినిధి వర్గం అన్నది.

వినోద ప్రదర్శనలకు తప్ప తక్కిన వేటికి రవీంద్రభారతిని అనుమతించరాదని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అందుచేతనే బళ్ళారి వర్ధంతి ఉత్సవాన్ని తరువాత ఒకనాటకం జరగవలసి వుండగా మేనేజ్‌మెంటువారు అనుమతించలేదు.

ది ఆంధ్ర నంది అవార్డులను ఇవ్వడానికి కాకినాడ నాగేశ్వరరావు పంతులుగారి వర్ధంతి ఉత్సవాలను జరపాలని ప్రభుత్వం, మొదట చేసిన తన స్వంత నిర్ణయాలను ఉల్లంఘించిన సంఘటనలను యీ ప్రతినిధులు విద్యాశాఖ కార్యదర్శి దృష్టికి తెచ్చారు.

దానిపై విద్యాశాఖ కార్యదర్శి, థియేటర్ అసోసియేషన్ల వారు తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు వీలుగా ఒక సలహాల పెట్టె (కంప్లెయింట్స్‌బాక్స్)ను ఏర్పాటు చేయవలసిందిగా థియేటర్ మేనేజరుకు సలహా ఇచ్చారు.

రేవారి వద్ద పోలీసు కాల్పులు

ఇద్దరి మృతి

8 మందికి గాయాలు

(పంజాబ్) గుర్గాం, మే 21

రేవారి తాలూకాలోని ఒక గ్రామంలో పోలీసు కాల్పుల మూలంగా నేడు ఇద్దరు వ్యక్తులు మరణించారు. 8 మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది. పోలీసులు ఒక వారెంటుపై సోదా జరుపుతున్న సమయంలో కొందరు వ్యక్తులు అడ్డుతగిలారని ఆ సందర్భంగా కాల్పులు జరిపారని అధికార సమాచారం ప్రకారం తెలుస్తున్నది.

జోర్డాన్ స్థావరాలపై ఇజ్రాయిల్ కాల్పులు

1½ గంట పాటు తీవ్ర పోరాటం; ఐదుగురు ఇజ్రాయిల్ సైనికుల వధ

అమ్మాన్ (జోర్డాన్), మే 22

నిన్న ఉదయం జోర్డాన్ నదిపై గల దామియా బ్రిడ్జి వంతెనవద్ద జోర్డాన్ బలగాలకూ ఇజ్రాయిల్ బలగాలకూ మధ్య సుమారు ఒకటిన్నర గంటలపాటు జరిగిన పోరాటంలో జోర్డాన్ బలగాలు ఐదుగురు శత్రు సైనికుల్ని వధించాయి. చాలామందిని గాయపరచాయి.

ఇజ్రాయిల్ మరతుపాకులతో, టాంక్ ఫిరంగులతో దామియా వంతెన పరిసరాల్లోని తమ స్థానాలపై కాల్పులు జరపడంతో యీ పోరాటం ప్రారంభమైందని జోర్డాన్ సైనికాధికార ప్రతినిధి ఒకరు పత్రికలవారికి చెప్పారు.

జోర్డాన్ నదీలోయ ప్రాంతంలోని మరొక గ్రామం పైన కూడా నిన్న ఇజ్రాయిలీలు కాల్పులు జరిపారని జోర్డాన్ అధికారులు ప్రకటించారు.

నెల్లూరుజిల్లా గూడూరు ఆర్. డి. ఓ. ఆఫీసు గుమాస్తా శ్రీ రామయ్య రెడ్డి (కింద పని) ఈ నెల 21 న ఆత్మహత్య చేసుకున్నారు.

అనంతపురం బస్సుల హీనస్థితి

ఆర్. టి. ఓ.కు జిల్లా కిసాన్ నాయకుల మెమోరాండం

అనంతపురం, మే 21

బస్సు రూట్లను హెచ్చించి పాత బస్సులనే నడుపుతున్నారని బస్సుల సంఖ్య హెచ్చించాలని, కొత్తబస్సులు తెప్పించాలని నేడిక్కడ ఆర్ టి ఓ కు జిల్లా కిసాన్ సభ అధ్యక్షులు శ్రీ నరసింహన్, కార్యదర్శి శ్రీ గోపాలకృష్ణయ్య మెమోరాండం అందజేశారు.

నిర్ణీతమైన రేట్ల కన్నా ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు తెలిపారు.

మంచి స్థితిలో ఉన్న బస్సులనే నడుపాలని, దూర ప్రయాణీకులను వదలివేయరాదని ఆయన బస్సు అవసరాలను కోరారు.

ప్రస్తుతమున్న రూట్లలో బస్సుల సంఖ్య హెచ్చింపు, కొత్త రూటు తెరచే విషయం పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

5వ ఆంధ్రప్రదేశ్ రైతు మహాసభ

మే 27, 28, 29 తేదీల్లో ఆళ్లగడ్డలో

సభాధ్యక్షులు: శ్రీ బద్దం ఎల్లారెడ్డి (యం పి)

ప్రారంభకులు: శ్రీ జడ్ ఎ. అహమ్మద్ (యం పి)
(కార్యదర్శి అఖిలభారత రైతుసంఘము)

ఉపన్యాసకులు: శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం ఎల్.ఏ)
(ఉపాధ్యక్షుడు, ప్రదేశ్ రైతు సంఘము)
శ్రీ వై వి కృష్ణారావు ఎం ఎల్. సి.
(కార్యదర్శి ప్రదేశ్ రైతు సంఘము)
శ్రీ కడియాల గోపాలరావు

ఇంకా సర్వోదయ నాయకులు, ప్రముఖ రైతు నాయకులు పాల్గొంటారు.

28 వ తేదీన బహిరంగ సభ అనంతరం అల్లూరి సీతారామరాజు నాటకం కడప జిల్లా ప్రజానాట్యమండలి (నాయకునిగా ప్రఖ్యాతి గాంచిన హాస్యనటులు కోమలాది విజయగార్ల బృందము) వారిచే ప్రదర్శింపబడును.

ఇట్లు
ఆహ్వాన సంఘము

ప్రదేశ్ రైతు మహాసభకు ప్రతినిధులు

హైదరాబాదు మే 21

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డలో జరుగనున్న ప్రదేశ్ రైతు మహాసభకు వరంగల్ జిల్లా నుండి 40 మంది ప్రతినిధులు ప్రత్యేక బస్సులో వెళ్లనున్నారు.

ఆదిలాబాదు జిల్లా నుండి 30 మంది ప్రతినిధులు హాజరౌతున్నట్లు తెలియవచ్చింది.

కరీంనగర్ జిల్లా నుండి 65 మంది ప్రతినిధులను పంపడానికి ఇంతకు పూర్వమే నిర్ణయం తీసుకోబడింది.

కడప నుండి 25 మందికి పైగానూ అనంతపురం నుండి 100 మందికి పైగా ప్రతినిధులు, ప్రేక్షకులు హాజరుకానున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో చక్కెర ఉత్పత్తి అభివృద్ధి

లక్నో, మే 21

ఉత్తర ప్రదేశ్ చక్కెర ఉత్పత్తి ఈ సంవత్సరం 10లక్షల క్వింటాళ్లు పెరిగింది ఈ సంవత్సరం 81 లక్షల 10 వేల క్వింటాళ్ళ ఉత్పత్తి అయింది

రిజర్వుడు ప్రాంతాలలో చెరకుపంట 6 లక్షల 40 వేల ఎకరాలలో తగ్గినప్పటికీ ఈ సంవత్సరం ఉత్పత్తి 10 శాతం తగ్గుతుందని చెరకుశాఖవారు అభిప్రాయపడ్డారు. అయితే మొత్తం ఈ సంవత్సరం 85 కోట్ల 21 లక్షల క్వింటాళ్ళ చెరకు ఆడబడింది. గత సంవత్సరం 74 కోట్ల 10 లక్షల చెరకు ఆడబడింది.

సాంఘిక ప్రయోజనం లేని సహకార పద్ధతి దేశానికి అనర్థకం

శ్రీ చావన్ ప్రసంగం

బొంబాయి, మే 21

సాంఘిక, ఆర్థిక ప్రయోజనాలు లేని సహకార ఉద్యమం ఎన్నడూ విజయవంతం కాదని హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడిక్కడ అన్నారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుచేసిన కాంగ్రెసు కార్యకర్తల శిబిరంలో శ్రీ చావన్ ప్రసంగిస్తూ, సహకార కార్యకర్తలు ఎక్కువగా వున్నంతనే సహకార ఉద్యమం విజయవంతమవుతుందని చెప్పడం సాధ్యం కాదని అన్నారు. అది పెట్టుబడిదారీ విధానానికి సమానమైనదేనని ఆయన అన్నారు.

సాంఘిక, ఆర్థిక ప్రయోజనాలులేని సహకార ఉద్యమం పెట్టుబడిదారీ విధానాన్ని స్థాపించే మరో ఆయుధం కాగలదని ఆయన పేర్కొన్నారు.

"సహకార ఉద్యమం ఒక ప్రత్యేక సిద్ధాంతంకాదు. దోపిడిలేని సమాజమే. దానిని గ్రామాలలోనికి కూడా విస్తరింప చేయాలి" అని శ్రీ చావన్ విజ్ఞప్తి చేశారు.

మహారాష్ట్రలోని సహకార ఉద్యమం గ్రామాలకు ఎంతో సేవ చేసిందని, అధికోత్పత్తికి బాగా తోడ్పడినదని ఆయన వివరిస్తూ ప్రభుత్వ సహకారం లేనిదే సహకార ఉద్యమం విజయం పొందలేదని అట్టి సహకారాన్ని అందించిన మహారాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని ఆయన అన్నారు.

సహకార ఉద్యమాన్ని మంచి మార్గంలో నడిపించే బాధ్యత ప్రభుత్వానిదేనని శ్రీ చావన్ వివరించారు.

ప్రజాస్వామిక సోషలిజాన్ని స్థాపించి ఆర్థిక విప్లవాన్ని తీసుకొనిరావటమే సహకార ఉద్యమంయొక్క ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు.

థామస్ విమర్శ

(1 వ పేజీ తరువాయి)

పార్టీ ఇటీవల చేసిన విమర్శ తమపరి ఆ వేళాన్ని సందర్భోచితంగా విజ్ఞతతో కూడు కున్నదా అన్న ఆశ్చర్యాన్ని శ్రీ థామస్ వ్యక్తంచేశారు.

ఎర్నాకుళం సమీపంలోని చెంగమనాడ్ (ఇక్కడ కోసిమా లాండ్ ఫ్యాక్టరీ నెలకొల్పబడింది)లోని స్థానిక ప్రజలు, ఎర్నాకుళం సమీపంలో ప్రభుత్వరంగంలో నెలకొల్పిన హిందూస్తాన్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల ప్రజలు, అటువంటి పరిశ్రమల్లో ఆ ప్రాంత ప్రజలకే ఉద్యోగవసతి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు పూనుకుంటున్నందుకు విచారాన్ని వ్యక్తం చేశారు. చెంగమనాడ్ ఆందోళన వార్తలను మార్క్సిస్టు పార్టీ పత్రిక ప్రముఖంగా ప్రచురిస్తున్న దృష్ట్యా, ఆందోళన వెనుకవారి హస్తమున్నదని తాను భావిస్తున్నా నన్నారు.

తాను కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నట్లు మార్క్సిస్టులు చెప్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ రంగంలోని సంస్థలలో ప్రత్యేకించి కేరళ వంటి రాష్ట్రంలో పోరాటాలను దిగేముందు సంప్రదింపులు అవసరమని తన అభిప్రాయమని శ్రీ థామస్ చెప్పారు.

తాను కార్మిక పోరాటాలకు వ్యతిరేకిని కానని, అయితే అవి అనవసరమైన మితిమీరిన కోర్కెల ప్రాతిపదికపై జరగరాదన్నారు.

సమన్వయ కమిటీలో యస్. యస్. పి. అడ్‌హాక్ కమిటీ ప్రాతినిధ్యాన్ని గురించి మాట్లాడుతూ ప్రభుత్వంలో పాల్గొనడం, కనీస కార్యక్రమాన్ని అమలుపరచడంపై అడ్‌హాక్ కమిటీ అభిప్రాయాన్ని తెలుపు తున్న తరుణంలో ఐక్యసంఘటనలోని అన్ని పార్టీలు నిర్ణయించవలసిన విషయమిదని అన్నది తన అభిప్రాయమని శ్రీ థామస్ చెప్పారు.

ఐక్యసంఘటన నిర్ణయాల ఉల్లంఘన

ఐక్యసంఘటన కమిటీ అనేక సూత్రాలనూ, నిర్ణయాలనూ మార్క్సిస్టు పార్టీవారు అదేపనిగా వుల్లంఘిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ పార్టీల మంత్రుల మధ్య వైమనస్యాలు తీవ్రంగా పెరిగి పోయాయి, అని కేరళ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి వి. థామస్ నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

సమన్వయ కమిటీ నిర్ణయాలను ఉల్లంఘించి మార్క్సిస్టు పార్టీకి చెందిన రెవెన్యూ మంత్రి బంజరుభూములను తమపార్టీ అనుచరులకు కట్టబెట్టారని, అఖిలపక్ష కమిటీలను ఏర్పాటు చేసి వాటి ఆమోదం పొందాలన్న కార్యక్రమాన్ని జరిపించక నిరాకరిస్తున్నారని ఆయన చెప్పారు.

రాష్ట్రాలపట్ల కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వివక్షతకు వ్యతిరేకంగా సమైక్య పోరాటం అవసరం అని ఆయన చెప్పారు.

ఐక్య సంఘటన సమన్వయ కమిటీ పునర్వ్యవస్థీకరణ

కేరళ ఆర్.ఎస్.పి డిమాండ్

తిరువనంతపురం, మే 21

కేరళ ఐక్య సంఘటన విధానాలను రూపొందించే సమన్వయ కమిటీకి శాశ్వత కార్యదర్శి వర్గాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కేరళ ప్రభుత్వంలోని ఆర్ ఎస్. పి. వ్యాఖ్యాత అన్నారు.

సమన్వయ సంఘం సమర్థవంతంగా పనిచేసేందుకు ఈ పునర్వ్యవస్థీకరణ అవసరమని ఆయన అన్నారు.

సమర్థవంతంగాను, ఐక్యంగాను పని చేయలేకపోతే ఐక్యసంఘటనను రద్దు చేసుకోవటం మంచిదని ఆయన అభిప్రాయం.

విశాఖపట్నం, మే 21

గతరాత్రి ఇక్కడ హోటల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం యూనియన్ అధ్యక్షులు శ్రీ భవనమూర్తి అధ్యక్షతన సమావేశమై ఈనెల 26వ తేదీన ఒకరోజు నిరసన సమ్మె చేసేందుకు నిర్ణయించారు.

విశాలాంధ్ర

1968, మే 23 గురువారం

గ్రామీణ పరపతికి పి. ఎల్. 480 నిధులు?

అమెరికా రాయబార కార్యాలయం అధీనంలో ఉన్న పి. ఎల్. 480 నిధులను దేశంలో గ్రామీణ పరపతి సౌకర్యాలను కల్పించే పథకానికి ఉపయోగించవచ్చునని భారతదేశంలో అమెరికా సహాయ కార్యక్రమాల సంస్థ డైరెక్టర జాన్ ల్యూయిస్ ఇటీవల ప్రకటించారు.

కొద్ది వారాలలోనే సంసిద్ధం కాగల ఈపథకానికి రు 50 కోట్ల వరకు ఈ ఏడాదిలో యిస్తామని ల్యూయిస్ తెలియజేశారు

ఈ ప్రకటన భారత ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా అమెరికా రాయబార కార్యాలయమే తొలిసారిగా ప్రకటించడం గమనించదగిన విషయం

అమెరికా పి. ఎల్. 480 ఆహార ద్రవ్యాల దిగుమతిద్వారా భారతదేశం ఆహార స్వయం పోషకత్వాన్ని సాధించుకోకుండా అమెరికా పైననే ఆధారపడి ఉండేటట్టు అమెరికా సయావలసవాదులు వారికి వత్తాసుగా ఉన్న భారత గుత్త పెట్టుబడిదారీ భూస్వామ్యవర్గ ప్రతినిధులు కుట్రచేశారు విప్లవాత్మక వ్యవసాయ సంస్కరణల బదులు కమ్యూనిటీ డెవలెప్‌మెంట్ ప్రాజెక్టులద్వారా గ్రామ పునర్నిర్మాణం జరిగిపోగలదంటూ అరచేతి స్వర్గం చూపారు. అమెరికా సి ఐ ఎ. ఏజంట్లను గ్రామసీమలకు దింపడానికి ఒక సాధనం తప్పితే ఈ కమ్యూనిటీ ప్రాజెక్టులవలన ఒరిగినది ఏమీలేదని తేలిపోయింది.

ఇప్పుడు గ్రామీణ పరపతికి పి. యల్. 480 నిధులను పంచి పెడతామంటూ అమెరికా రాయబార కార్యాలయం వేస్తున్న ఎత్తుగడ మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మరింత ఎక్కువగా చొరబడడానికే ఉద్దేశించబడింది

పి యల్. 480 నిధులు ఇప్పటికే దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా పరిణమించాయి 1967 సెప్టెంబరువరకు రు. 1831 కోట్లకు పి. ఎల్. 480 నిధులు పేరుకున్నాయి ఇది దాదాపు మన దేశ కరెన్సీలో మూటికి 40 వంతులు. అమెరికా - భారత బడాపెట్టుబడిదారీ వర్గాలు జాయింటుగా నెలకొల్పుతున్న పరిశ్రమలకు, అమెరికా స్వయంగా నడుపుతున్న పరిశ్రమలకు ఈ పి. ఎల్. 480 నిధులు పెద్దయెత్తున ఇవ్వబడుతున్నాయి

అమెరికా రాయబార కార్యాలయంద్వారా కోట్లకొలది డబ్బు గూఢచారి కార్యకలాపాలకు దేశంలో వెదజల్లబడుతూంది.

దేశంలో ద్రవ్యోల్బణం హెచ్చడానికి అమెరికా పి.ఎల్. 480 నిధులుకూడా ఒక ప్రధాన కారణం.

ఇట్టిపరిస్థితిలో గ్రామీణ పరపతికి అమెరికా పి ఎల్ 480 నిధుల వినియోగించవలసిన దుర్గతి ఎందుకు పట్టింది?

బ్యాంకులను జాతీయంచేసి అపారంగాఉన్న బ్యాంకు ద్రవ్యాన్ని గ్రామీణ పరపతికి మళ్ళించడానికి భారత గుత్త పెట్టుబడిదారీవర్గ ప్రతినిధులైన కాంగ్రెస్‌పాలకులు నిరాకరించడమే ఇందుకు కారణం

దాదాపురు. 8 వేల కోట్ల పైగా ఉన్న బ్యాంకు ద్రవ్యంలో కనీసం సగభాగమైనా వ్యవసాయరంగానికి మళ్ళించాలి. అందుకు బ్యాంకులను జాతీయం చేయడం ఒక్కటే మార్గం. శ్రీ మురార్జీ దేశాయి తలపెట్టిన సామాజిక అజమాయిషీ బిల్లు ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించదు.

అందుకే మన ఆర్థిక మంత్రి వర్యులు పి ఎల్. 480 నిధులను గ్రామాలకు మళ్లించే అమెరికా సయావలస వాదుల కొత్త పథకానికి ఆమోదముద్ర వేశారు. అమెరికా సి ఐ.ఎ. ఏజంట్లు మన గ్రామాలలో ప్రవేశించడానికి మరొక సరికొత్త రంగం సంసిద్ధం చేయబడుతూంది

ఈ పథకాన్ని ఆదిలోనే ప్రతిఘటించడం దేశశ్రేయోభిలాషులందరి కర్తవ్యం

వాస్తవికత: పిడివాదం

భారతీయక్రాంతిదళ్ బెంగాల్ విభాగమైన బంగ్లా కాంగ్రెస్ రాష్ట్ర మార్క్సిస్టుపార్టీ నాయకత్వమూ చర్చలు జరిపి, ఐక్య సంఘటనను బలపరచాలనే నిర్ణయానికి వచ్చాయి. ఐక్య సంఘటననుండి తగు సమయంలో నిష్క్రమించాలని బి కె డి కేంద్ర నాయకత్వం ఇచ్చిన తాఖీదును అజయముఖర్జీ ప్రస్తుతానికి బుట్టదాఖలు చేయక తప్పలేదు

సంయుక్త సోషలిస్టుపార్టీ బీహార్ శాఖ పశ్వాన్ మంత్రి మండలిలో చేరేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా కేంద్ర ఎస ఎస్ పి. నాయకత్వాన్ని కోరింది. ఇతర వామపక్ష పార్టీలన్నీ పశ్వాన్ మంత్రి మండలిలో చేరాయి. యస్ యస్.పి. కొరకుగాను మంత్రిమండలిలో స్థానాలు ఖాళీగా వుంచబడ్డాయి.

కేరళ ఐక్యసంఘటన నుండి వైదొలగాలని అఖిలభారత యస్. యస్. పి ఇచ్చిన విచ్ఛిన్నకరమైన పిలుపుకు నిరసనగా, కేరళ రాష్ట్రంలోని యస్. యస్ పి లో అధిక సంఖ్యాకులు, కేంద్ర కార్యవర్గంతో తెగతెంపులు చేసుకున్నారు. ప్రత్యేక పార్టీని ఏర్పరచారు.

ఈ ఘటన అన్నిటిలోనూ ఒకేఒక గుణపాఠం వ్యక్తమౌతున్నది.

వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వాలు కొనసాగాలని, మరింత చొరవతో ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టాలని, కేరళ, బీహార్ రాష్ట్రాల ప్రజానీకం కోరుతున్నారు ఐక్యసంఘటన ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావలెనని బెంగాల్ ప్రజానీకం కోరుతున్నది, ప్రజాప్రియమైన ఈ ప్రజావాంఛను, ఆయా రాష్ట్రాలకు చెందిన బి. కె డి, యస్. యస్. పి శాఖలు గుర్తించి వాస్తవిక దృష్టితో వ్యవహరిస్తున్నవి. పై రెండుపార్టీల కేంద్ర నాయకత్వాలు మాత్రం అవాస్తవికమైన పిడివాదధోరణితో, కమ్యూనిస్టు వ్యతిరేకతతో వ్యవహరిస్తున్నాయి. కనుకనే వారి ఆదేశాలను వారి అనుయాయులే త్రోసివుచ్చుతున్నారు.

కాంగ్రెసు వ్యతిరేక ప్రజాతంత్ర వెల్లువ ఫలితంగానే గత జనరల్ ఎన్నికలలో బెంగాల్, కేరళ, బీహార్లలో వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వాలేర్పడ్డాయి ఆ ప్రజావాంఛను గుర్తించి, గౌరవించినమేరకే బి కె డి, యస్. యస్. పి లకు ప్రజాదరణ లభించింది ఇక ముందూ లభిస్తుంది తద్విరుద్ధంగా ప్రవర్తిస్తే ఆచరణలో కాంగ్రెసు గెలుపుకు ఈ పార్టీలు తోడ్పడుతున్నాయని ప్రజలు గుర్తించగలరు.

బి కె డి యస్. యస్. పి ల కేంద్ర నాయకత్వాలు ఇప్పటికైనా ఈ వాస్తవాన్ని గ్రహించి తమ పొరపాటు వైఖరిని మార్చుకోవటం అవసరం.

మాచర్ల పంచాయతీలో ఆరు నెలల కాలంలో రు 20 వేల కైంకర్యం

అధికార కాంగ్రెసువాదుల అదృశ్య హస్తం

పై అధికార్లు పట్టించుకోని వైనం

[రెండు లక్షల ఆదాయం సాలీనా వచ్చే మాచర్ల పంచాయతీలో ఆరునెలల కాలంలో 20 వేల రూపాయలు వివిధ బిల్లుల క్రింద దుర్వినియోగం జరిగింది. ఆ వివరాలను యీ వ్యాసం వివరిస్తుంది — సం.]

గుంటూరు జిల్లాలోకెల్లా మున్సిపాల్టీ కాదగినంతటి సాలీనా సుమారు రెండు లక్షలరూపాయల ఆదాయంగల, ప్రకృతి శోభ చెందినది మాచర్ల మేజరు పంచాయతీ 1964 మే నెలలో ఎన్నికైన ప్రస్తుత పాలకవర్గం పంచాయతీలో రాజకీయాలకు తావులేకుండా గ్రామాభివృద్ధినే శ్రేయస్సుగా [illegible] దాదాపు 3 సంవత్సరముల కాలం అంకిత కృషిని సాగిస్తూ వచ్చింది. 1964 సెప్టెంబరు నెల 23 వ తేదీన మాచర్ల గ్రామ చరిత్రలో [illegible] ఎనుగని పోటు వరద తీవ్రత మూలంగా గ్రామం ఒక మారణహోమంగా మారి రోడ్లు నామరూపాలు లేకుండాపోయాయి నీటి వసతీ, లైటింగు వసతులు దెబ్బ తినగా గ్రామమే ఒక శ్మశానవాటికగా మారి పోయింది

ఈ దుస్థితిలో పంచాయతీ పాలకవర్గం ప్రభుత్వ సహాయాన్నర్థించి తన ఉన్న శక్తి నంతా వొడ్డి ఆ బోర్డు శ్రమించి అనతికాలంలోనే గ్రామాన్ని యథా స్థితికి గాచి రావటమేగాక గ్రామ పారిశుద్ధ్యం ఆరోగ్యం, నీటి వసతి, లైటింగు రోడ్లు, కల్వర్టులు, కాలవల నిర్మాణం మొదలుగా గల పనులేగాక పట్టణాభివృద్ధికి కొన్ని శాశ్వతమైన పంచాయతీకి ఆదాయాన్ని చేకూర్చేవిగూడా పూర్తిగావించటం జరిగింది

తక్కువ కాలంలోనే
ఎక్కువ నిర్మాణాలు

మాచర్ల పంచాయతీ చరిత్రలోనే యింత స్వల్పకాలంలో యింత భారీగా పనులు పూర్తిగావించటం గమనించవలసిన విషయం వరద తీవ్రతవలన దెబ్బతిన్న రోడ్లు బాగుచేయటమేగాక 1 సంవత్సర కాలంలోనే 30 గదులతో [illegible] మాచర్లలోని పాఠశాల కట్టడాలు 1 వ వార్డులో పక్కా భవనం 14 వ వార్డులో 3 ఎకరాల విస్తీర్ణంలో ఒక సుందరమైన పార్కు, 11 వ వార్డులో ఎలిమెంటరీ పాఠశాల భవనం, ఒక ఆయుర్వేదిక్ రూరల్ డిస్పెన్సరీ నిర్మించబడి నిర్మించి ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా అయుర్వేద పాఠశాలలో ఒక గెస్టుహౌసు నిర్మించబడటం జరిగాయి

అంతేగాక పంచాయతీ స్వంతంగా 50 వేల రూపాయలతో కూరగాయల మార్కెట్టు నిర్మాణం గూడా జరిగిపోయింది ఇదిగాక కూరగాయల మార్కెట్టు, ఇంటి పన్నుల రికార్డు ఒక పెద్ద ఆడిటోరియం గ్రామానికి పూర్తికాలం నర్సుగా మంచి నీటి సరఫరా స్కీము కూడా సాధించుకొని ప్రభుత్వంతో వాటి నిర్మాణానికై పరమైన సహాయాన్ని పొందుటకు ప్రయత్నం జరుగుతూ వస్తూంది.

ఇంతలో వచ్చిపడినై
రాజకీయాలు!

1967 జనరల్ ఎన్నికలలో యీ పంచాయతీలో రాజకీయాలు ప్రవేశించినై మాచర్ల నియోజకవర్గంలో ప్రస్తుత మంత్రివర్యులు

శ్రీ టి. రామాంజనేయులు

(పంచాయతీ బోర్డు మెంబరు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి)

భూస్వాముల ప్రతినిధి శ్రీ తిమ్మారెడ్డి అను చరుడు శ్రీ వెన్నా లింగారెడ్డి [illegible] పోటీకి కేవలం 70 వోట్ల మెజార్టీతో గెలుపొంది తన బలాన్ని పెంపొందించుకోవాలనే దృష్టితో మాచర్ల పంచాయతీమీదికి వారి అధికార హస్తాన్ని చాచారు ఇప్పటివరకు ఏకమతంతో ప్రశాంతంగా పనులుచేస్తూ పోతున్న మాచర్ల పంచాయతీకి అప్పటి వరకు ప్రెసిడెంటుగా పనిచేస్తూ సుమారు 10నెలలకాలం శెట్టి శ్రీ లింగారెడ్డి ఎన్నికల ప్రచారానికి సారథ్యం వహించిన శ్రీ అంజనేయులురెడ్డి వారి ఎన్నికల ఒప్పందం ప్రకారం మాచ

ర్లకు కార్య నిర్వాహక అధికారిగా [illegible] ఈ విషయాన్ని ముందే తెలుసుకొన్న మాచర్ల పర్సంట్ ది 5 4 67 న జిల్లా కలెక్టరుగారికి [illegible] రాజీనామా ఆ దరఖాస్తును తలపెట్టింది శ్రీ అంజనేయురెడ్డి మీద యిక్కడను ఇదివరకు [illegible] పని చేసినా రాజీను విన్నపాలకు పరిపాలనను జరిపే వారిని మాచర్ల జరిపి చేయటం జరిగింది

మాచర్లకు 12 మైళ్ళదూరానగల వెల్దుర్తి కాపురస్థుడే శ్రీ అంజనేయురెడ్డి తమకు కోపటంకూడా మాచర్లలోనే ఈ సహాను [illegible] పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా చేసుకుంటూ కమీ! ఏదాద ఏ వ్యాపకం పెట్టి ప్రజాపనసమూహం కనుగొన్న వ్యక్తిగాను తన్నుకు బిల్లులు రాయటం. తన్నుకు డైరీ రాయటం. రోజీ యింటిగుండే తాను నడుచ వలసిన గుర్రాలు ఎలాగంటే కాదిటే యు

స్పెక్టరు శ్రీ పీరయ్య, హెడ్డు అసిస్టెంటు రొండా సుబ్బారెడ్డి వీరిద్దరూ కోమటికొంత లక్ష్మ్యాని గ్రామంలో పుట్ట అధికార కాంగ్రెసు మూకలో ఉంటూ కాలం. వీరిద్దరు, విశ్వాసం, వరదాలకు తెగగొట్టుకు పంచాయతీపరం స్వాహా చేయాలని పంచాయతీలో గూడా మూడు తీర్మానాలు ది 13.10 67 న అప్పటివరకు పర్సంటుగా వున్న శ్రీ కంచం ప్రసన్నాంజనేయులు పైన అవిశ్వాసం పెట్టి తన ఓటు అర్హతను పోగొట్టుకున్న రంగారావు ఓటుతో అవిశ్వాసాన్ని ప్రకటించడం జరిగింది.

అవిశ్వాసం చెల్లనేరదని పర్సెంట్ హైకోర్టులో దరఖాస్తు చేయటం యీ దరఖాస్తు విచారించబడేవరకు పర్సెంట్ ఎన్నిక జరగరాదని కోర్టు స్టే ఇవ్వటం జరిగింది (ది 11-4 68న హైకోర్టు శ్రీ రంగారావు పక్షం తప్పు చెల్లనేరదని తీర్పు యిచ్చింది) అవిశ్వాస తీర్మానం పాస్ అయినట్లు జరిగినప్పటికీ కానీ, శ్రీ ప్రసన్నాంజనేయులు తిరిగి అధికారం లోనికి పంచాయతీకివచ్చి యీ ఆరునెలల కాలంలో జరిగిన పంచాయతీ నిధుల దుర్వినియోగము పరిశీలించే దాకా, పంచాయతీలో ఏమి జరుగుతున్నదో బయట ప్రపంచానికే తెలియనీయలేదు.

20 వేల రూపాయలు
వివిధబిల్లులపేర్లతో కైంకర్యం

ఈ ఆరునెలల కాలంలో పంచాయతీ పరిపాలనే స్తంభించింది గ్రామంలో వాడ వేయించిన ఎరువు మచ్చుకైనా లేదు. గతంలో ఆమోదింపబడిన పనులు కూడా సరిగా జరగ లేదు గ్రామంలో ఏదు పనిగా అంతరించి ఇటీవల జరిగిన తుఫాను సంవత్సరంలో ఏపురోడ్ల [illegible] పట్టించుకొన్న నాథుడేలేడు! ఆ తరువాత పంచాయతీ వారి దృష్టికి వచ్చి కాల్వ బ్రిడ్జికి రిపేరు ఫ్యాక్టరీ వారు [illegible] చెప్పినని గమనం జరిగింది పంచాయతీ పరిపాలనలో అవినీతి వారి అనుయాయులు యింతగా వెనిదాటికి చేయుటంవల్ల పూర్వో పూర్వ్వేదిక్కు తేకుండా పోయింది కాని పీప తను తెలుసుకొని ఆనుమానం కాలంలో పంచాయతీలో పన్ను డబ్బును మాత్రం బాగా గడిపారు.

ఉదాహరణకు ఏనుగుల వారి పాయఖానాల [illegible] బ్లీచింగ్ పౌడరుగాని లేక కరుకుగాని ఉల్లిక పారిశుద్ధ్యానికి ఆ నూతు కట్టడాలకు 4 వేల రూపాయలు కాని గ్రామంలో కలిపినట్లు లెక్క వ్రాశారు

అలాగే ఎలెక్ట్రికు సిద్ధపరచిన స్లేషను కు తాము యత్నించగా 4, 5 వేలల రూపాయలు కొన్నట్లుగా అది గూడ గ్రామంలో అవసరమైనచోట్ల వాడినట్లు పంచాయతీ పుస్తకాలలో తమ చేతులమీదుగా ఉన్నారు. కాని పై పొయ్యిల్ని కాని గ్రామంలో అమర్చినట్టు రు 8 600 లు ఒకచోట, బిల్లులు వ్రాసినారు. ఆ ఒకచోట 4910 ప్రత్యేకంగా పోయినోటం కొన్న ఒక వరి బియ్యం (9 అణాలు) రు 12 లు పెనువులు (కట్టెలు గాదు) రు. 16.80లు

(మిగతా 6 వ పేజీలో)

ముఖాముఖి...

జీతం తెచ్చుకొనే ఒకేఒక వ్యక్తిపై మొత్తం కుటుంబం ఆధారపడే సాంఘిక వ్యవస్థను విడనాడి కుటుంబంలో ప్రతిసభ్యుడు కుటుంబాదాయాన్ని పెంచడానికి కృషి చేయాలి అని విశాఖలోని విద్యావంతుల సమావేశంలో ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అన్నారు.

జీతం తెచ్చుకొనే ఒకేఒక వ్యక్తిపై ఆధారపడి ఉండాలని ఈ రోజుల్లో ఎవరూ అనుకోవటం లేదు జీతాలు తెచ్చుకొని జీవించే వారు సర్వసాధారణంగా మధ్య తరగతి గ్రామీణ వర్గాల కుటుంబాలవారై ఉంటారు ఈ కుటుంబాలలోని వారు విద్యావంతులైనా అవిద్యావంతులైనా పనిదొరికితే అవని చేయడానికి, ఎంతో కొంత సంపాదించుకొని జీవించడానికి సిద్ధంగానేవున్నారు

"పనిచేస్తాం చూపండి" అని అడిగితే సమాధానం చెప్పే వారెవరు! అన్నదే నేటి ప్రశ్న.

ప్రభుత్వ లెక్కల ప్రకారమే దేశంలో నిరుద్యోగుల సంఖ్య కోట్లకొలది ఉంది. ఉన్న వారిని రిట్రెంచి చేసి ఇళ్ళకు పంపుతున్నారు. విద్యాగారి మొన్న ఆంధ్ర ప్రభుత్వం వేలాది టీచర్లకు ఉద్వాసన చెప్పింది దేశ మంతా దాదాపు 80 వేల మంది ఇంజనీయర్లు నిరుద్యోగులైవున్నారు

విద్యావంతులకే చేద్దామంటే పనిలేని స్థితిలో ఇకవిద్యలేనివారి నిరుద్యోగం శారీరక శ్రమ చేసేవారి నిరుద్యోగం చెప్పనలవి కాకుండా ఉంది.

శారీరక శ్రమ చేసే పట్టణ గ్రామీణ శ్రామిక కుటుంబాలలో దేహ దారుఢ్యం కలిగిన వారందరూ పనులకు పోయి తమ పొట్టలకు తామే సంపాదించుకుంటున్నారు. తమకు స్కూలుకు వెళ్ళి చదువు నేర్చుకో వలసిన పసి పిల్లలు కూడా కూలి నాలి పనులకు పోతేగాని వారి కుటుంబాలు గడవడం లేదు

ప్రభుత్వంగనుక పని చూపిస్తామంటే కుటుంబంలో దేహ దారుఢ్యం గల సభ్యులందరూ పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నారనడంలో సందేహం లేదు మధ్యతరగతి స్త్రీలెందరో నేడు ఉద్యోగులకు, పనులకు వెళ్లడానికి ముందుకు వస్తున్నారు ఇదీ నేటి వాస్తవిక పరిస్థితి.

పోదే జాము కష్టించకుండా ఇతరుల కష్టఫలితాన్ని అనుభవించే వారి సంగతి బహుశా శ్రీ గిరి దృష్టిలో ఉన్నదో లేదో! అంటే మున్ముందు ఈ పరాన్న భుక్కులనుగురించి శ్రీ గిరి చెప్పి ఉండే వారే నేటి సమాజంలో కొద్దిమంది చేతుల్లో యావత్తు సంపద ప్రోగుపడి ఉన్న విషయం, ఆర్థిక అసమానత్వం విపరీతంగా ఉన్న విషయం శ్రీ గిరికి తెలియనిది కాదు

సామూహికంగా ఉత్పత్తి చేస్తున్న సంపద వ్యక్తులదైతే సామూహికంగా వినియోగం కావటం లేదో అప్పుడే ఈ ఆర్థిక వ్యత్యాసాలు. తద్ఫలితంగా దారిద్ర్యం నిరుద్యోగం ఏర్పడుతున్నాయి కొద్దిమందికి అవకాశాలు. హెచ్చుమందికి అవకాశాలు మృగ్యం అవుతున్నాయి ఈ విషయమూ శ్రీ గిరికి తెలియనిదికాదు

అంతవేక ముందు ఆర్థిక వ్యత్యాసాలతో కూరుకున్న ప్రస్తుత సాంఘిక వ్యవస్థ పూర్తిగా నశించనంతవరకు అందరికీ అవకాశాలు లభించవు. ఉద్యోగాలు లభించే ప్రాతిపదికఏర్పడదు ఆర్థిక సామాజికవ్యవస్థ మార్పుకుండా ఒకరు సంపాదించితే పదిమంది తినే కుటుంబ వ్యవస్థ మారడానికి కావలసిన పరిస్థితులు ఏర్పడవు.

దానికి ఒక్కటేమార్గం సోషలిజమేనని చెప్పే కొందరు శ్రీ గిరి ఈ వాస్తవాన్ని మరుగుపరచి ఇందుకు రక రకాల చిట్కాలు చెబుతున్నారు. పరస్పర విరుద్ధ విషయాలుకూడా చెబుతున్నారు.

అపారంగా పెద్దమొత్తాన పరిశ్రమలు ప్రారంభించినట్లయితే కుటుంబంలో ప్రతి సభ్యునికి పని లభించగలదని శ్రీగిరి అన్నారు

దేశాన్ని పారిశ్రామికీకరణం చేయాలి శ్రీగిరి అంటూనే కేవలం చేతివృత్తులమీదనే ఆధారపడే యాంత్రీకరణను వ్యతిరేకించే "నయీతాలిం" పద్ధతి ప్రవేశపెట్టాలంటున్నారు వ్యవసాయ యంత్రాలనుండి అధునాతన పరిశ్రమల వరకు ఏ యితర దేశంమీద ఆధారపడకుండా పూర్తి ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించాలంటే "నయీతాలిం" ఎందుకూ కొరగాని అటకలోనే పడిపోతుంది, పాలకవర్గం కూడా అంగీకరించదు

నేడు దేశాన్ని శీఘ్రంగా పారిశ్రామికీకరణం చేయడానికి అడ్డంకిగా ఉన్న స్వదేశీ విదేశీ గుత్త పెట్టుబడిదారీ ఆర్థిక విధానాల మార్పును శ్రీ గిరి తన యోజనలో ప్రస్తావించినా తాదాత్మ్యంతో మరుగు పరుస్తున్నారంటే అందులో అతిశయోక్తి ఏమీలేదు.

పరిశ్రమల రంగంలో గుత్త పెట్టుబడి దారీ విధానాన్ని దాని ప్రభావాన్ని మరుగు పరుస్తున్నట్లే వ్యవసాయ రంగంలో తీసుకు రావలసిన విప్లవాత్మక సంస్కరణల ఆవశ్యకతను శ్రీ గిరి మరుగుపరచడానికి మరో చిట్కా చెబుతున్నారు

ప్రతి జిల్లాలో 1000 ఎకరాల భూమిని నేసాగా ఉంచినట్లయితే అక్కడ వ్యవసాయంలో నిరుద్యోగులైన యువకులు తగు ప్రత్యేక శిక్షణ పొందగలరని తద్వారా వ్యవసాయం బాధ్యత తీసుకొనే వారిగా చేసుకోడానికి సహాయపడతాయని శ్రీ గిరి సూచన.

అంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థగా నేడున్న విపరీత వ్యత్యాసాలు అట్టే ఉండవచ్చు భూమి యావత్తు కొద్ది మంది చేతులలో పోగుపడి ఉండ వచ్చు. కోట్లాది వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేద రైతులు భూమి లేని బాధగా ఉండిపోవచ్చు జిల్లాకు 1000 ఎకరాలు కేటాయించి నిరుద్యోగులైన యువకులకు వ్యవసాయ శిక్షణయిస్తే చాలు గ్రామీణ యువకులకు నిరుద్యోగ సమస్య పరిష్కారమై పోతుందన్న మాట!

సోషలిజం గురించి అంతవరకు ఉపన్యాసాలు చేస్తూ ఆచరణలో గుత్తపెట్టుబడిదారీ భూస్వామ్య విధానాలను పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ పాలకులను శ్రీ గిరి తప్పించలా చూస్తున్నారు. ఇదే [illegible] ప్రజలు [illegible].

తూ. గో. జిల్లానుండి రాష్ట్ర రైతు మహాసభకు ప్రతినిధులు

అమలాపురం మే 22

తూర్పుగోదావరిజిల్లానుండి రాష్ట్రరైతు మహాసభకు ఎక్కువమంది ప్రతినిధులను పాల్గొనేట్లు చేయాలని కృషిజరుగుచున్నది. అమలాపురం, రాజోలు, కొత్తపేట తాలూకాలనుండి కనీసం 20 మందిని, రామచంద్రపురం, పిఠాపురం ఇతర ప్రాంతాల నుండి మరొక 15 మంది తగ్గకుండాను వెళ్ళాలని ప్రయత్నాలు జరుగుచున్నవి. మహాసభనాటికి అనుకొన్న కోటా ప్రకారం సభ్యత్వం చేర్పించాలని కృషిసాగుతుంది. అమలాపురం తాలూకాలో శ్రీ యాతం రెడ్డి కొండలరావు సంగీత కులసిరావు సుబ్బారావు వెంకటేశ్వర్లు యూనియన్ దళంగా తిరిగి సభ్యత్వం చేర్పించి రైతుసంఘం గురించి ప్రచారంచేస్తున్నారు.

విద్యుచ్ఛక్తి ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరి

కరెంటు రావడంలో కల్గుతున్న అంతరాయంతో గిద్దలూరు, కంభం పట్టణ ప్రజల ఇక్కట్లు

గిద్దలూరు మే 22

కర్నూలుజిల్లా గిద్దలూరు కంభం పట్టణములలో విద్యుచ్ఛక్తి సరఫరా యిచ్చి చాలా సంవత్సరములైనప్పటికీ లోపాలను తెలుసుకుని సక్రమంగా పనిచేయడానికై విద్యుచ్ఛక్తి ఉద్యోగులు కృషి చేయడం లేదు

సక్రమంగావిద్యుచ్ఛక్తిసరఫరాగ జరిగి వని చేసిన ఉదాహరణ లేదు అంతేగాక ఒక్కరోజునైనా 5 6 సార్లు కరెంటు రావడం పోవడం కూడా కద్దు. సంవత్సరముల తరబడి అర్జీలు పంపుకొనడం పత్రికా ప్రకటనల ద్వారా పై ఉద్యోగుల దృష్టికి తెచ్చినప్పటికీ ఏమాత్రంమెరుగు పరచుకునేవిధంగా లేదు

ప్రతిరోజు సాయంత్రము అకస్మాత్తుగా ఈ కరెంటు పోవడంవల్ల చాలా చిక్కులకు గురియగుచున్నారు. హైస్కూలు విద్యార్థులకు ప్రయాణీకులు మిల్లులు వారలకు గురి యగుచున్నారు.

ఇప్పటికైనా పై ఉద్యోగులు శ్రద్ధ కనపరచి గిద్దలూరు కంభం ప్రజలకు కలిగిన విద్యుచ్ఛక్తి కష్టాలు విషయంలో జాగ్రత్త తీసుకోవడం అవసరం. ప్రతినెల కరెంటుబిల్లులు సకాలంలో చెల్లించకపోతే అపరంగా బిల్లు వేస్తున్నారు, కాని కరెంటు నష్టము చేయుటందుకు నష్టపరిహారం ఎవరు చెల్లింతురని ప్రజలు ప్రశ్నించుచున్నారు!

సభలు-సమావేశాలు

మే 28 వ తేదీ పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ 31 వ వార్షిక మహాసభ జరుగుతుందని మహాసభ కార్యదర్శి శ్రీ గోగినేని నాగేశ్వరరావు తెలుపుతున్నారు.

సబ్జక్ట్స్ కమిటీ సమావేశం మే 27 సాయంత్రం 2 గంటలకు గ్రామోద్యోగ భవన్‌లో జరుగుతుంది

• • •

తణుకు తాలూకా గ్రామోద్యోగులంతాసు యేకన్ సర్వోదయం మే 31 వ ఉదయం తణుకులో జరుగుతుంది

• • •

కృష్ణా జిల్లా అగ్నికులక్షత్రియ ప్రాంతీయ మహాసభ మే 25వ తేదీని ఆదివారం ఉదయం 9 గంటలకు [illegible] జరుగుతుంది. శ్రీయుతులు [illegible] నాగేశ్వరరావు సమావేశంలో పాల్గొంటారు

రు.7 లక్షల పార్టీనిధి

హైదరాబాదునగరంలో

రు. 25 వేల పార్టీనిధి వసూలుకు నిర్ణయం

హైదరాబాదు మే 22

రు 25 వేల పార్టీనిధిని వసూలుచేయడానికి హైదరాబాదు నగర కమ్యూనిస్టు సమితి పిలుపు యిచ్చింది.

ప్రజా స్వామిక రక్షణకు ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు పోరాడుతూ ప్రజలతో సన్నిహితంగా ఉంటున్న కమ్యూనిస్టు పార్టీకి ఉదారంగా విరాళాలివ్వాలని జంట నగరాలలోని ప్రజానీకానికి సమితి విజ్ఞప్తి చేసింది

జూన్ 1 వ తేదీనుండి పార్టీ కార్యకర్తలు విరాళాలకై ఫ్యాక్టరీలు, కార్యాలయాలు, తపాలా కార్యాలయాలు ఇండ్లు, దుకాణాలు వగైరా వద్దకు వస్తారని తెలియజేశారు

నగర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శిగా [illegible] అన్వర్ ఎన్నికయ్యారు.

రాష్ట్రంలో 40 వేలమంది ఉపాధ్యాయులను నిరుద్యోగులను చేయడానికి పూనుకున్న ఏకపాద నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సమితి తీర్మానించింది.

అభివృద్ధి నిరోధక విధానాన్ని మార్చుకొనేందుకు ప్రభుత్వంపై వత్తిడి తేవాలని ప్రజాస్వామిక శక్తులకు సమితి పిలుపునిచ్చింది.

ఇటీవల కృష్ణాజిల్లా గోపవరంగ్రామంలో అగ్ని ప్రమాదంలో మృతులైన వారి స్మృత్యర్థం సమావేశ ప్రారంభంలో రెండు నిమిషాల మౌనం పాటించారు

కమ్యూనిస్టుపార్టీకి పెండ్లికానుకగా రు. 300 విరాళం

కమలాపురం తాలూకా పాయసంపల్లిలో

కడపజిల్లా కమలాపురం తాలూకా పాయసంపల్లె వాస్తవ్యులైన శ్రీ యస్ వి. గోపాలరెడ్డి మే 11 వ తేదీన పులివెందులలో జరిగిన తన వివాహ మహోత్సవానికి జిల్లా కమ్యూనిస్టు నాయకులైన శ్రీ యామలూరు గజ్జల మల్లారెడ్డి, యస్. శివరామిరెడ్డి వై. ఈశ్వరరెడ్డిగార్లను ఆహ్వానించి కమ్యూనిస్టు పార్టీ నిధికిగాను మూడు వందల రూపాయలు సమర్పించారు

పార్లమెంటు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి ప్రత్యేకంగా వధూవరులను ఆశీర్వదించారు. (వి. వి.)

• • •

కృష్ణాజిల్లా కవ్వందొడ్డి గ్రామ వాస్తవ్యులు శ్రీ గుత్తికొండ వీరభద్రుడుగారు తమ కుమార్తె చి॥ వీరకోటేశ్వరమ్మను చి॥ నాగేశ్వరరావుకిచ్చిన వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీకి రు. 10 లు యిచ్చారు

• • •

ఉరవకొండలో మే 16వ తేదీ జరిగిన వివాహం దాసు శ్రీ సోమా వెంకటస్వామి తమ్ముని వివాహసందర్భముగ ఉరవకొండ పట్టణ కమ్యూనిస్టు సమితికి విరాళముగా 10.00 రూపాయలు వరుని తరఫున యిచ్చారు.

ఆస్ట్రేలియా అధికారులతో భారత అధికారుల చర్చలు

కాన్‌బెర్రా (ఆస్ట్రేలియా) మే 21

ఆస్ట్రేలియాలో 6 రోజులపాటు పర్యటించటానికి విచ్చేసియున్న భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ సుహృద్భావ పూర్వకమైన వాతావరణంలో గడిపారు.

ఆగ్నేయాసియా ప్రాంతాల సౌభాగ్యం కోసం, శాంతికోసం ఉభయ దేశాలు సంయుక్త కృషి జరిపే అవకాశాలను గూర్చి రేపు ఆమె ఆస్ట్రేలియా ప్రధానితో జరిపే సంభాషణలకు నాందిగా నేడు ఉభయదేశాల అధికారులు సంభాషణలు జరిపారు.

భారత విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ టి ఎన్ కౌల్, వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. డి దమూర్ ఈ. ఎద్మహ్యాం ఆస్ట్రేలియా అధికారులతో 3 గంటల పాటు సంభాషణలు జరిపారు

ఉభయదేశాల పరస్పర ప్రయోజనానికి ఉపకరించగల కొన్ని నిర్దిష్ట ఆర్థిక పథకాలగూర్చి వీరు తర్జన భర్జన జరిపారు.

ఉభయ దేశాల ప్రధానుల మధ్య రేపు జరుగు సంభాషణలలో ఆర్థిక సహకారం గూర్చి చర్చించబడగలదని తెలుస్తున్నది

ఆగ్నేయాసియాలో ఉభయ దేశాలు వహించగలపాత్ర ప్రధానంగా ఆర్థిక విషయాలకే పరిమితమౌతుందనీ సైనిక విషయాల జోలికి పోకూడదనీ దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు.

మార్క్సిస్టు మేధావి మృతి

న్యూఢిల్లీ, మే 21

ప్రఖ్యాత మార్క్సిస్టు మేధావి, "ప్రాచీన భారతావనిలో బానిసత్వం" గ్రంథ కర్త అయిన డాక్టర్ దేవరాజ్ చెన్నా గుండెపోటువల్ల మే 19 న ఇక్కడ మృతిచెందారు

డాక్టర్ చెన్నా ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ ఫాకల్టీలో సీనియర్‌సభ్యుడు. ఆయన స్వయంగా అనేక వ్యాసాలు, గ్రంథాలు వ్రాసారు.

విజయవాడ టెలిఫోన్ దరఖాస్తులు

సబ్ డివిజనల్ ఆఫీసర్ చే పరిశీలన

విజయవాడ, మే 21

టెలిఫోన్లు వెయిటింగ్ లిస్టు పాలసీ తదితర టెలిఫోన్ వ్యవహారముల ఇకమీదట విజయవాడ టెలిఫోను చందాదారులు డి. యి. టి కు కాక సబ్‌డివిజనల్ ఆఫీసర్ కోసం దరఖాస్తు చేయవలసియుంటుంది. వీటిని సబ్‌డివిజనల్ ఆఫీసర్ పరిశీలిస్తారు.

వివాహం

విజయవాడ, మే 20

విజయవాడ శ్రీ విజయటాకీస్ పార్ట్‌నర్ శ్రీ తంగిరాల రామబ్రహ్మం శ్రేష్ఠ పుత్రుడు చి॥ చంద్రశేఖరరావుకు పునాదిపాడు వాస్తవ్యులు పాటూరు గోపాలరావుగారి పుత్రిక చి॥ సౌ॥ వాణీదేవికి విజయవాడ కన్యకాపరమేశ్వరి సత్రంలో మే 8 వ తేదీ వివాహం జరిగినది. పై వివాహమునకు అధికార, అనధికార పుర ప్రముఖులు విచ్చేసి [illegible] వధూవరులను ఆశీర్వదించారు.

"సుకన్య" ప్రయాణానికి ఏర్పాట్లు ప్రారంభం

హైదరాబాద్, మే 21

గత శతాబ్దం ప్రమాణం చేయించారా కృష్ణా ముఖద్వారంలోకి ఒకసారి కొట్టుకు పోయి అంతరించిపోయింది నేటికి నెల్లూరు రోడ్డులో 94 అడుగుల "సుకన్య" నౌకను బయటకు తీయటానికి ప్రయత్నాలు జరుగుతున్నవని విశ్వసనీయ వర్గాలు తెలుపుతున్నవి

అంతరాయమేర్పడిన స్థలానికి 24 మైళ్ళ దూరంలో మునిగిన ఆ నౌక కృష్ణా నది ముఖద్వారంలో చేరుతున్నది.

కష్టమ్స్ అధికారులే దొంగరవాణాను నిరోధించేందుకు యీ నౌకను [illegible] ఉపయోగించుకున్నది మరియు మద్రాసు నుండి విశాఖపట్నం ప్రయాణం చేస్తుండగా యీ సంఘటన జరిగింది.

రేడియో

శుక్రవారం మే 24
శక 1890 ★ జ్యేష్ఠ 3

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం 6.00 వందేమాతరం. భక్తిరంజని ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని. శ్రీకృష్ణ కర్ణామృతం అక్షరదీ: 6 40 ఆం వా: 6 45 సూక్తిముక్తావళి 6 50 వాద్య సంగీతము: 7 00 తె వా: 7.15 గాంధీ మార్గము: 7 40 తల్లవల్లి కృష్ణమూర్తి 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8 30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12 30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి ఫిలిం కార్యక్రమం: 1.30 ఆం వా: 1.40 హిం వా: 1.50 తె వా: 2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం వా: 6.05 ప్రాం వా: 6.15 పద్యపఠనము: 6 30 చిత్ర తరంగిణి ఫిల్మ్ సంగీతం: 7.00 తె. వా: 7.15 పంట సీమలు: 7.45 క్రాంతిపథం: రూపకం. గ్రామీణ హృదయం అనుభూతి: 8 00 సాహిత్య సంచిక (హైదరాబాద్): 8.30 దల్లవల్లి కృష్ణమూర్తి 9.00 ఆం వా: 9 15 ఢిల్లీనుండి రిలే: 9 30 కోటిపల్లి ప్రకాశరావు - పియానో: 10 30 ఆం వా. 10 35 జన గణ మన - ప్రసార సమాప్తి

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ (740 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం-మంగళధ్వని - కార్యక్రమవివరణ: 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 గాంధీమార్గము: 7 40 స్వరవల్లరి 7 45 స్తుతిమాల 7.55 సూక్తి ముక్తావళి: 8.00 ఆం వా: 8.15 హిం వా: 8 30 ఉ మీరాకీ-గ్యారత: 9 00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1 00 ఢిల్లీ రిలే: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె వా: 2.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5 55 స్థానిక ప్రకటనలు: 6 00 ఆం. వా: 6 05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా ఉర్దూ: 6 25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం: 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 వెలుగుబాటలు 7.30 చిత్రసీమ: 7.45 ఢి. రిలే: 8 00 సాహిత్య సంచిక. సాహిత్య కార్యక్రమము ప్రబంధ సాహితీ పరిమళము - ప్రసంగం: 8.30 లలిత సంగీతం బి. సరోజిని ఎన్. సి.హెచ్. వి. రంగనాథ్: 9 00 ఆం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 ఢి. రిలే: 10.30 ఆం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసారసమాప్తి

కడప

333 3 మీ. (900 కిలో సై)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు
ఆదివారములు మాత్రము
సా॥ 5 55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.55 నుండి రా॥ 10 40 వరకు

హైదరాబాద్ - (బి)

288 మీ 1060 కిలో సై.

మధ్యాహ్నం 2 00 వాద్యసంగీత్: 2.10 ఉ. వా: 2 20 సుగంసంగీత్: 2 30 అగాలా అర్కలి - ఖయాల్: 3 00 ప్రసారసమాప్తి.

రాత్రి 7.30 ఉర్దూ డ్రామా - ఎమ్ ఆర్ గౌతమ్ ఫ్ సి. పవర్: 8 00 అగాలా అర్కలి జనాబ్: 8 30 సుగం సంగీత్: 8 45 హిందీలో కార్యక్రమము: 9 00 ధిగఫ్ షే 9.15 ఉ వా 9 30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తం.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం, మంగళధ్వని: 7 00 తె. వా: 7.15 అంజలిగీతం: 7.30 ఇక్కెస్క్వైర్ - ఎన్ బాలచందర్ - వీణ. ఎమ్. ఎన్ గోపాలకృష్ణన్ - వయొలిన్: 8.00 ఆం. వా: 8.15 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2 00 ప్రసార సమాప్తి

211.3 మీ (1420 కిలో సై)
సా॥ 5.30 నుండి 6 05 వరకు
60.98 మీటర్లపై గూడా]

సాయంత్రము: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం. వా: 6 05 ప్రాంతీయ శిలుగిగక్: 6 30 గజేంద్రమోక్షం: హరికథ - సరిక: 7.00 తె. వా: 7 15 సంగీతసుంజరి: 7.30 గీతమాలిక: 8.00 కమలా రామమూర్తి - గాత్రం: 8.30 ఈ మానవు పాటు: 8 45 వాద్య సంగీతం: 9 00 ఆం వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9 30 పాశ్చాత్య సంగీతం: 10 30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి

ఆత్మకూరులో హరిజనుల సాంఘిక బహిష్కారం

భూస్వాముల దౌర్జన్యాలకు అండగా మార్క్సిస్టుల శిఖండి పాత్ర

[విశాలాంధ్ర విలేకరి]

మంగళగిరి మే. 23

గుంటూరు తాలూకా ఆత్మకూరు గ్రామంలో పెత్తందార్లు, భూస్వాములు, హరిజనులపై సాంఘిక బహిష్కారం లాంటి దురాగతాలకు తలపడ్డారు.

హరిజనులలో కొందరు దొంగ లున్నారని వారు తమ పొలాలలో దొంగతనాలు చేస్తున్నారనే కారణంతో హరిజనులపైన అనేక నిర్బంధాలు విధించుకున్నారు.

గత రెండునెలలుగా చిన్న చిన్న ఘటనలతో ప్రారంభమై యీ దాడి హరిజనుల సాంఘిక బహిష్కారానికి ప్రోత్సహించింది. ఈ నెల 19 వ తేదీన హరిజనుడు యర్రమాల అబ్రహామ్, బాబాది యిస్మాయిల్ అనువారు కాఫీహోటల్లోకి కాఫీ యివ్వమని వెళ్ళగా, హోటల్ యజమాని హరిజనులైన యర్రమాల అబ్రహామ్, బాబాది ఇస్మాయిల్ మొదలైన వారికి కాఫీయివ్వ నిరాకరించింది. గ్రామ పెత్తందార్లు హరిజనులకు కాఫీయివ్వ వద్దని తన మీద అంక్షవిధించారని అది పాటించకపోతే జాగ్రత్త అని హెచ్చరించారని అందువల్ల కాఫీ యివ్వనని తెలియచేశారు

అదేరోజు కొందరు హరిజనులు బార్బరు షాపుకెళ్ళి క్షౌరం చెయ్యవలసినదిగా కోరారు. మంగలి పై కారణంచెప్పి క్షౌరం చెయ్య నిరాకరించారు ఈ విషయాలు హరిజనులు జిల్లాపోలీసు సూపర్నెంటుకు సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు టెలిగ్రాములు యిచ్చారు.

హరిజనులమీద పై ఆక్రమాలే కాకుండా ఎవరు పనులకు పిలవకూడదని, పొలం కావలికి పెట్టుకొనగూడదని ఈ నిబంధనలు గట్టిగా అమలు జరపటానికి గ్రామపెత్తందార్లు భూస్వాములు కలిసి గ్రామంలో ఉన్న వేలాది రూపాయలు వసూలుచేసి మార్క్సిస్టుపార్టీ ముఖ్యుడుగా గ్రామంలో తలామణి అవుతున్న శ్రీ గూడపాటి వెంకటేశ్వర్లకు నెలకు 60 రూపాయల జీతం 1 బస్తా వడ్లు రోజుకు రెండు రూపాయల ఇవ్వాలని ఈ దురన్యాయం గట్టిగా అమలు జరపటానికి నియమించారని హరిజనులు చెబుతున్నారు

గత కొన్నాళ్ళుగా హరిజనులకు యెవరు పనులకు పిలవటం లేదని, ఎవరైనా వారికి పొలం కవులు కిస్తే ఇవ్వకుండాఆపి వేస్తున్నారని, హరిజనుల ఇండ్లకు యెవరూ చాకలి కూడా పిలవటం లేదని హరిజనులు ఆందోళనతో తెలియచేశారు.

గత రెండురోజులుగా గ్రామంలో పోలీసు క్యాంపు పెట్టారు. ఈ పరిస్థితి విచారించటానికి డి. యస్. పి. వస్తారని తెలుస్తున్నది

అగ్ని బాధితులకు సాయం అందని స్థితి

గుంటూరు తాలూకా వీరనాయకునిపాలెంలో

గుంటూరు, మే 22

గుంటూరు తాలూకా పేకూరు శివారు వీరనాయకుని పాలెంలో మే 8 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో దాదాపు లక్ష రూపాయల ఆస్తి అగ్నికి ఆహుతి అయింది

39 వ్రత మిషనరీవారు అగ్నిబాధితులకు కొంత సాయం చేశారు. కాని ప్రభుత్వంవారు ఇంతవరకు అగ్నిబాధితులకు ఎట్టి సాయం చేయలేదు. పేరుకుమాత్రం కొందరు అధికారులు వచ్చి వివరాలు రాసుకొని పోయారు

కాని చేతఖర్చుమాత్రం ఎట్టిసాయం చేయబడలేదు

అగ్నిప్రమాదం జరిగిన సమయంలో కూడా అగ్నిమాపక దళంవారు వచ్చిరా ట్యూబులు పగిలిపోయాయని పనిచేయలేదు గ్రామస్తులు తమ కృషితోనే మంటలు ఆర్పుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్ మహాసభలు

మంగళగిరిలో జూలై మొదటివారంలో

మంగళగిరి, మే 20

మంగళగిరి ఫిలిమ్ ఫాన్సు అసోషియేషన్ సమావేశం స్థానిక శ్రీనివాస మహల్‌లో ఇటీవల జరిగింది. సమావేశానికి శ్రీ ఆర్. ఆనందరావు అధ్యక్షత వహించారు శ్రీ యమ్ శేఖర్ సమావేశం ఉద్దేశ్యం వివరించారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ ఫ్యాన్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మలపాటి కుటుంబరావు పాల్గొని, ఫిలిం ఫాన్సు అసోషియేషను ఆశయాలు వాటిని సాధించటంలో స్థానిక సంఘాల పాత్ర, జూలై మొదటివారంలో మంగళగిరిలో జరిగే ఫిలిమ్ ఫాన్సు అసోషియేషన్ మహాసభలు జయప్రదం చేయటానికి కృషి చేయవలసిన అవసరం గురించి, సినిమా ప్రేక్షక సంఘం 1960 సంవత్సరం ఏర్పడిన నాటినుండి ఈ నాటివరకు అది సాధించిన ప్రగతిని గురించి వివరించారు

ఇంకా ఈ సమావేశంలో సమాజంలో సినిమాల ప్రభావం గురించి వాటి మంచి చెడ్డల గురించి శ్రీయుతులు టి. రామారావు, లంకా నాగేశ్వరరావు చిమ్మిన నాగభూషణం ది. సీతారామయ్య, కామయ్య, పి. మాధవరావు ఎ. శివరామకృష్ణయ్య మొదలైనవారు మాట్లాడారు

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ ఫాన్సు అసోసియేషన్ మహాసభల నిర్వాహణకు ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారు.

స్థానిక అసోసియేషన్ కార్యదర్శి డా. వి వీరాంజనేయులు వందన సమర్పణతో సమావేశం ముగిసింది. అనంతరం ఆల్పాహార విందు జరిగింది. (వి. వి)

గిద్దలూరు సమితి అధికారుల నిర్లక్ష్యం

శ్రీ తుపాకుల బసవయ్య విమర్శ

గిద్దలూరు, మే 22

"గిద్దలూరు సమితిలో అధికారుల అశ్రద్ధ వలన పని స్తంభించి పోయిందని షెడ్లకు తెగులు, తగిలినా పశువులకు జబ్బులు వచ్చినా ఆదుకోవడంలేదని" ఇటీవల జరిగిన సమితి సమావేశంలో శ్రీ తుపాకుల బసవయ్య నిశితంగా విమర్శించారు

గిద్దలూరు పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం ఈ నెల 14 వ తేదీన సమితి ఆఫీసులో జరిగింది. సమావేశమునకు శ్రీ యం భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. సమితి కార్యకలాపములపై చర్చలు జరిగినవి ఈసందర్భంలో శ్రీ తుపాకుల బసవయ్య కలుగజేసుకొని సమితి సిబ్బంది సక్రమంగా పనిచేయుటంలేదని. ఉదాహరణకు పరిశ్రమలకు తెగుళ్ళువస్తే అగ్రికల్చరు డిమానుస్ట్రేటరు తగిన జాగ్రత్తలు తీసుకొనలేదని పశువులకు జబ్బువచ్చి చనిపోతున్నవని ప్రజలు పశువుల డాక్టరును కలుసుకుంటే మందులేదని సమాధానం వస్తున్నదని మహిళా మండలి తయారుచేసి ఇచ్చిన పైకమునకు తగిన వస్తువులు తెప్పించి ఇవ్వనందున వారికి తీవ్రమైన అసంతృప్తి కల్గిందని పేర్కొన్నారు

ఆఫీసు సిబ్బంది సక్రమంగా పని చేయనందున ఉపాధ్యాయులకు 1 వ తేదీకి జీతాలు ఇవ్వకపోవడం ప్రావిడెంటుఫండు ఇన్సూరెన్సు మొత్తాలు జిల్లా ఎరివర్‌కు సక్రమంగా జమ కట్టనందున వారికి పోవసుర రాకపోవడం అనేక చిక్కులకు గురియగుచున్నారని ఇంక్రిమెంట్ల విషయం పూర్తిగా పరిష్కరింపబడలేదని శ్రీ బసవయ్య తీవ్రంగా విమర్శన చేశారు.

అధ్యక్షులు మాట్లాడుతూ సమితి కార్యకలాపము కొంతవరకు స్తంభించిపోయిన మాట వాస్తవమేనని, యితర విషయాలు తెలుసుకొని పరిష్కరించుకొనుదని చెప్పారు.

ఆసుపత్రిసూపర్నెంటువైఖరికి నిరసనగా ప్రత్యక్ష చర్య

కడప బ్రాంచిమెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయం

కడప, మే 20

అపరిష్కృతంగా వున్న సమస్యలు పరిష్కరించనిచో ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పదని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కడప బ్రాంచి సర్వసభ్య సమావేశం అనుపత్రి సూపరింటెండెంటును హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కడప బ్రాంచి సర్వసభ్య సమావేశము మే 16 వ తేదీన జరిగినది. ఈ సమావేశమునకు శ్రీ వి. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు, బ్రాంచి కార్యదర్శియైన శ్రీ బి శివరత్నం సభను ప్రారంభిస్తూ - పాత సమస్యలను పరిష్కరించకనే యింకా అనేకమైన క్రొత్త సమస్యలను సృష్టిస్తున్న - కడప - ఆసుపత్రి సూపరింటెండెంటు వైఖరిని నిశితంగా విమర్శించారు

యూనియన్ పరిష్కారం కొరకు తీసుకొన్న సమస్యలను యింకా పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నందుకు యీ సమావేశం నిరసనను వెలిబుచ్చింది.

అంతే గాక. సూపరింటెండెంటుకు, యూనియను విషయమై ప్రత్యేకం రాసిన కాలంలో తగు చర్య తీసుకోకపోయినట్లయితే - ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని కూడా సమావేశం నిర్ణయించింది.

ఈ ఆందోళనలో భాగంగా తొలి దశలో 8 రోజులు ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి పనుల కెళ్లుతారు. రెండవ దశగా వేతన నిరాకరణ సమ్మె వహిస్తారు

మూడవ దశగా సూపరింటెండెంటు కార్యాలయం ముందు నిరాహార దీక్ష వహించటం చేస్తారు.

విశాఖ మునిసిపల్ ఎన్నికల కార్యక్రమం

విశాఖపట్నం, మే 22

విశాఖపట్నం మునిసిపల్ ఎన్నికలు జూన్ 27 న జరుగనున్నాయి.

జూన్ 3, 4, 5 తేదీన నామినేషన్లు దాఖలు చేస్తారు 6 వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుంది ఉపసంహరణ గడువు 10 వ తేదీ జూన్ 28 వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

గత జనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేసిన సిటిజన్స్ ఫ్రంట్ (ప్రతిపక్షాల అభ్యుదయ కాముకులు) తన అభ్యర్థులను వివిధ వార్డులలో పోటీ పెట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది (వి వి)

కాళహస్తి తాలూకా సర్వే సెటిల్మెంట్‌లో అవకతవకలు

రాష్ట్రమంత్రుల ఒప్పుకోలు

కాళహస్తి మే 22

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి దేవాదాయ శాఖామాత్యులు శ్రీ అర్ రామలింగరాజు గారి సందర్భంలో ఏర్పాటు చేయబడిన రైతుల సభలో తాలూకాలో పలు ప్రాంతాల నుండి రైతులు వచ్చి తమ తమ యిక్కట్టులను సభలో మంత్రి వర్యులకు కలెక్టరుకు అర్జీలు సుమారు నూటికి పైగా సమర్పించుకొన్నారు.

కావలి సత్యులు శ్రీ వి టి. సుబ్బరామ రెడ్డి మాట్లాడుతూ తాలూకా జమీందారి ప్రాంతమని, రైతులు అనాధీనములను అనాదిగా అనుభవించు కొనుచున్నారు. గత సర్వేలో నెంబర్లు తప్పువేయటము. అనాధీనము పోరంబోకుగా నమోదు పరచటము. పట్టా నేలను పోరంబోకుగా దాయితము యిట్టి పొరపాట్లు తాలూకాలో వేలాదిగా యున్నవనియు అనుభవం వున్నప్పటికీ రీజా ఎట్టాల సెటిల్‌మెంటువారు మంజూరు చేయటంలో చాలా అన్యాయాలు జరిగియున్నవనియు యీ తాలూకాకు ప్రత్యేక యేర్పాట్లుచేసి యీ లోపాలను సవరించి రైతాంగానికి సహాయ పడవలసి వదిగా కోరారు.

జిల్లాకలెక్టరు మాట్లాడుతూ యిది కొంత గించుటకు ప్రభుత్వం ఖచితముగా త్వరిత గతిలో తగు చర్యలు తీసుకొనగలదని హామీ యిచ్చారు.

సెటిల్మెంటు అసిస్టెంటు సెటిల్మెంటు ఆఫీసరు వారు మాట్లాడుతూ తాము సమర్పించిన అర్జీలు పరిశీలించి తగు న్యాయము చేకూర్చ గలమనియూ. యిప్పటివరకు తమవద్ద 14 ఫిర్యాదులు యీ తాలూకానుండి మాత్రం వున్నవనిచెప్పారు రైతులు తమవద్దయుండు పాత రికార్డులు కోటి తమ అభ్యర్థనలను వివరముగా తమ కార్యాలయమునకు తహశీలుదారువారి ద్వారా క్రొత్తగా అందచేసినా, వెంటనే విచారణ జరిపి తగు న్యాయమైన చర్యలు తీసుకొనగలమని హామీయిచ్చారు

మంత్రివర్యులు మహాజనులకు సమాధానం చెప్పుతూ ఫిర్యాదులు నిజమనియూ అధికారుల లోపమువల్లనే యివి జరిగినవి సవరింపబడగలవన్నారు

శ్రీ కలిదిండి స్మారక సభ

తణుకు, మే 22

శ్రీ కలిదిండి సూర్యనారాయణరాజు 18వ స్మారకసభ తణుకు తాలూకా పొలమూరు గ్రామములో మే 10వ తేదీన జరిగింది.

శ్రీ కలిదిండి స్తూపము వద్దకు 100 మంది జెండాలతో మృత వీరులకు జోహార్లు, కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్ మొదలగు నినాదములతో వెళ్ళారు జెండా ప్రతిష్ఠాపన అనంతరము జరిగిన సభకు, యార్లగడ్డ పోలిశెట్టి అధ్యక్షత వహించారు శ్రీ వంకా సత్యనారాయణ శ్రీ కలిదిండిని గురించి ఆయన ఆశయాలు నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ శపథము చేయాలని వివరించారు

రాత్రి జరిగిన బహిరంగసభకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ భూపతిరాజు సుబ్బరాజు అధ్యక్షత వహించారు జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ వంకా సత్యనారాయణ ప్రస్తుతరాజకీయాలు, మార్క్సిస్టుపార్టీ కమ్యూనిస్టు ఉద్యమాన్ని వివిధంగా విచ్ఛిన్నము చేసి ద్రోహము చేశారో వివరిస్తూ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి చైనా ద్రోహము గురించి ఎరుకపరిచారు. సభానంతరము వేల్పూరు యువకళా దళంవారిచే బుర్రకథ చెప్పారు.

18 సంవత్సరాలుగా పరారీలో వున్న వ్యక్తి అరెస్టు

విజయవాడ మే 21

18 సంవత్సరాల అన్వేషణ అనంతరం పరారీలో వున్న సామ్యూల్ అనే దావరి నాగయ్య అనే వ్యక్తిని పొన్నూరు పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు

దోపిడీ నేరంతో సహా 8 క్రిమినల్ నేరాలపై విచారణజరుగుతుండగా గుంటూరు జిల్లా పొన్నూరు సబ్‌జైలు నుండి నాగయ్య 1950 లో పరారీ అయ్యాడు

డాక్టరుగానటిస్తూ రాష్ట్రేతరుసహా జీవిస్తున్న నాగయ్యను మైసూర్ రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా సిరనగర్‌లో ఇటీవల అరెస్టు చేశారు

అరెస్టు అనంతరం అతనిని పొన్నూరు పోలీసులు కృష్ణాజిల్లా పెనమల్లిజైలునుంచి హాజరుపర్చారు

రాజమండ్రి మునిసిపల్ హైస్కూలు వార్షికోత్సవం

రాజమండ్రి మే 22

రాజమండ్రి మునిసిపల్ హైస్కూలువార్షికోత్సవం మే 17వ తేదీ సాయంత్రము 5 గంటలకు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి యం ఎల్ ఎ అధ్యక్షతన జరిగినది. టౌన్ హైస్కూలు చరిత్రను తనరిపోర్టులో విశేషముగ పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ యం వీరరాఘవరెడ్డి వివరించారు.

శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి విద్యార్థులు క్రమశిక్షణ అలవరచు కొనవలయునని దేశ భవిష్యత్తు వారిపై ఆధారపడినదని చెప్పారు. శ్రీ యం అరవిందము జాతి పౌరులను తీర్చి దిద్దవలసిన పాఠశాల శిక్షను వివరించారు బాలుర బాలికల బాధ్యతను గూడ తెలియచేశారు.

హైస్కూలుకి మరియొక భవనము, మునిసిపాలిటీవారు త్వరిత చూపవలయునని అర్థించారు

పోటీలలో నెగ్గిన విద్యార్థులకు 150 బహుమతులు సభకు శ్రీ యం అరవిందము పంచిపెట్టారు

హయగ్రీవాచారి ముఠాగూండా చర్యలు

వరంగల్ తాలూకా సోమదేవరపల్లిలో

సోమదేవరపల్లి, మే 22

వరంగల్ తాలూకా సోమదేవరపల్లిలో కాంగ్రెసు నాయకుడు శ్రీ టి హయగ్రీవాచారి ముఠా గూండాచర్యలు అధికమౌతున్నాయి మే 15 వ తారీఖు రామాపురంలో జరిగిన తాలూకా రైతు మహాసభకు ప్రతినిధులుగా సోమదేవరపల్లి నుండి వెళ్ళి వచ్చిన వారిని శ్రీయుతులు కొండపర్తి ఎల్లయ్య, కొండపర్తి మీనయ్యలను - 16 వ తారీఖు తప్పుంటగా, దారికాచి రైతు మహాసభలకు వెళ్ళినందుకు చంపుతామని బెదిరించారు. పైగా బూతులు తిట్టారు. ఈ విధంగా గూండా చర్యలకు పాల్పడిన వారిలో పోలు అక్కయ్య, గద్దం వెంకటయ్య, మంద బిద్దయ్య గారు.

మహాసభకు వెళ్ళివస్తున్న మరి కొందరు రావటంతో గూండాలు వెళ్ళిపోయారు.

కావట్టి యీ గూండా చర్యలను అరికట్ట వలసినదిగా గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యదర్శి శ్రీ కె. వెంకట్రాం నర్సయ్య కోరుతున్నారు

గుడివాడలో క్రికెట్ క్లబ్ ప్రారంభోత్సవం

గుడివాడ, మే 20

గుడివాడ "సత్యనారాయణపురం క్రికెట్ క్లబ్" ప్రారంభోత్సవం మే 13 వ తేదీ పురపుం గుడివాడ క్రికెట్ క్లబ్ కెప్టెన్ శ్రీ కె రామమోహనరావు అధ్యక్షతన జరిగింది

గుడివాడ గేమ్స్ (అండ్ స్పోర్ట్స్) అసోసియేషన్ కార్యదర్శి శ్రీ బి ఎ రావు క్లబ్ ప్రారంభోత్సవం గావిస్తూ క్లబ్‌స్థాపనోద్దేశమును కొనియాడారు. తమ అసోసియేషన్ తనుబంధ సంస్థగా దీనిని పరిగణింతగలమన్నారు. శ్రీ కె చలపతిరావు మాట్లాడుతూ ఆటల పోటీల ప్రాముఖ్యతను వివరించారు. క్లబ్ కార్యదర్శి కెప్టెన్ కూడా మాట్లాడారు.

మాచర్ల పంచాయతీలో దుర్వినియోగం

(8 వ పేజీ తరువాయి)

అరియని అయ్యాయంటే ఎంత దొంగం దోపిడో ఆలోచించండి?

ఇక లైటింగ్ అర్జీలన్నీ ఏ ఒకటి కీను కావలసిన లైట్స్ స్టేట్‌మెంట్లు యిచ్చారు కాని యీ పద్దు క్రింద రు. 1200 లు దిగమింగారు పండుగలు, కలపలు, యూనిఫారం. మందుల పేర్లతో రు 6000 లు హరించారు. తమ విలాసాల కవసరమైనవు దెల్లా కంట్రాక్టర్ల యిద్వారా. పెలవల జీతం పేర్లతో తట్టుకుద్దంగా పంచాయితీ సొమ్మును దిగమింగారు

ప్రజలకు ప్రత్యక్షంగా కన్పించే విచిత్రమైన పద్దు

పంచాయితీ కంపోస్టు ఎరువు ఒక నిర్ణీత స్థలంలో వెనుకటినుంచీ పోస్తుంటారు. ఇప్పటికి అక్కడే వుంది వీరి దొంగలెక్కలకు ఎప్పుడన్నీ దాటి పరిధిని మించే థర్డ్ కాలానికైనా, ఇంతేక్కడ రాయటమూ అని చూశారు ఈ ఎరువును ప్రక్కస్థలానికి ఎత్తిపోసినట్లుగా ఒకకథ అల్లారు. అ మార్చబోయే స్థలంలో చెట్లువున్నాయి అవి పీకించటానికి కొంతబిల్లు ఎరువుకుకొలంది వందుకు కొంత. మొత్తం ఆ పద్దు క్రింద రు 1622 25 లు భక్షించేశారు. ఎంత సాహసం!

గెస్టుహౌసు వీరి స్వంతయిల్లు

పంచాయితీ ఆదాకోవం లక్షరూపాయల ఖర్చుతో నిర్మించిన గెస్టుహౌసు యీ 6 మాసాలకాలం వారికి స్థానిక ఎం. ఎల్. ఏ వారి భక్తబృందాలకు విలాసాలకు వాడబడింది దానికివచ్చే అద్దెలు ఆదాయం అడుగంటిపోగా కరెంటుఖర్చులు టెలిఫోన్ ఛార్జీలు తెగపెరిగిపోయాయి వీరిస్వంతానికి వాడుకొన్న టెలిఫోను ఛార్జీలే రు 505 పంచాయితీఖర్చులో రాయబడియున్నది

డిపాజిట్లు నిల్వలుగూడా మటుమాయం!

జి ఓ యం యస్ నెం 65 పి ఆర్. పి. డి యస్) డి 19.1.1968 రూల్సు ప్రకారం అన్నుల పైకం డిపాజిట్లు పైకాలు యితర విధములుగా వినియోగించరాకూడదన్న నియమాన్ని తిరస్కరించి శ్రీ అంజనేయరెడ్డి యస్.బి.హెచ్ స్కీము క్రింద సిబ్బంది క్వార్టర్సు నిర్మాణం కొరకు అప్పుగా తీసికొనబడిన 40 వేల రూపాయలలో 30వేలు, కంట్రాక్టర్ల డిపాజిట్ల రు. 10 వేలు రూల్సుకు భిన్నంగా తనవిలాసాలకు వినియోగించాడు.

వీరికి రూల్సుతో పనిలేదు. తాను ఎలా అప్పు చేసినా పై అధికార్లతో ఎట్టి యిబ్బందులు కలగవు కారణం, పలుకుబడి గల్గిన కాంగ్రెసు నాయకులు అండగా వున్నారు. లేకపోతే ఏ అప్పులైనా ముందుగా పంచాయితీ ఆమోదం పొందిన తర్వాతనే కార్యనిర్వహణాధికారి అప్పు చేయాలి! ఆ విధంగా గాక పంచాయితీకి తెల్పకనే అప్పులుచేసి ఆ తరువాతగూడా పంచాయితీని మంజూరు కోరకుండా నేరాలు పంచాయితీ మీటింగుల్లో బయటపడునని భయంతో ఓటర్లను మీటింగుల్లో చూపేందుకైనా వీలులేకుండా అజెండా తిరిగిగా పంపుకుంటూ దాటవేయటం ఎంతైనా సామాన్యులకు సాధ్యమా!

పై అధికారుల మూగనోము

ఏ మటుకలేగాక మరెన్నో సాక్ష్యాలు యీ ప్రజలను చేస్తున్న ద్రవ్యాపహరణ తప్పుడు పనుల పై పై అధికార్లకు వివరాలతోను, సాక్ష్యాధారాలతోనూ రిపోర్టులు పంపటం, అవి అధికార్ల ఫైళ్ళలోనే నిద్రపోవటం సర్వసామాన్యమైంది ఒకనవ్యాయం శ్రీ అంజనేయరెడ్డికి బదిలీ అర్డరువచ్చి కూడా రాజకీయ నాయకుల జోక్యంతో రద్దుకాబడింది.

డి. 19.6 67 న 18 నెంబరు తీర్మానము లోనూ 19.3 68 తేదీ మీటింగులో, కొన్ని సందర్భాలలో, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చేసిన యీ నేరములు పంచాయితీలో ఏకగ్రీవముగా నిరసిస్తూ తీర్మానములు చేసి అధికార్లకు పంపినా ఇంతవరకూ ఏ చర్య తీసికోలేదు.

డి 5.9 67, డి. 24 5 67, డి 1 6 67, డి. 29 4 68 తేదీలలో వుత్తరములతో జిల్లా కలెక్టరు తదితర పంచాయితీరాజ్ ఉద్యోగులకు తెలియ పరచినప్పటికి యింతవరకు ఎట్టిచర్య తీసికొనియుండలేదు

ఏ జీతగాడో ఎక్కడో కడుపు కక్కుర్తికొద్దీ ఏ చిన్న దొంగతనమో చేస్తే వాణ్ని దొంగలు తన్నవలసింది అంటూ కేకలు వేసే మంత్రి వర్యులు యిలాంటి మహా దొంగల్ని వారి అనుయాయుల కోసం రక్షిస్తారా! ఒక యిప్పటికైనా నిష్పక్షపాతంగా విచారించి నేరస్తులను శిక్షిస్తారా?

2 లక్షల సాలీనా ఆదాయమున్న పంచాయితీ బంగడిగాడు ఈ నెలా కరెంటు బిలే సకాలంలో కట్టలేక స్టాపులో చాలా మందికి (ఆ ఓ అయిన వృందం మినహా) జీతాలు సకాలంలో అందక బాధపడుతున్నారు. యిప్పుడు వొడ్డుకొస్తున్న డబ్బు యే నాలుగు పండుల మాత్రమే! తప్పుడు ఓట తో సంగ్రహించిన మొత్తం రూపాయలు 20 వేల యిప్పటికి బయటపడింది. యింకా ఏమైనా వుంటే ముందు ముందు తెలుస్తుంది

ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యంకల్పించుకొని దోషులనే రద్దు చేస్తామని దప్పాలు కొడుతున్న వారికి బొద్దుకుంటో! లేక తప్పుడు ఉద్యోగుల్ని శిక్షించి పంచాయితీని ప్రజాసేవార్ధం ఒడ్డున పడవేస్తుందో వేచి చూడటమే మిగిలివుంది

లేఖలు

మంగళగిరి

టి. బి. ఆసుపత్రిలో దుర్భర పరిస్థితులు

అర్యా,

మంగళగిరి టి బి. ఆసుపత్రిలోని రోగుల పరిస్థితి దుర్భరంగా తయారయినది. సూపరింటెండెంటు డాక్టరుగా రాసిన్నాటి కాంట్రాక్టరు వీరందరూ రోగులపట్ల సూపరవైజన దృష్టిలో ప్రత్యేకశ్రద్ధ చూపటంలేదు వరిగ వారి కనీస బాధ్యతలనుకూడా నిర్వహించుటలేదు కంచెయే చేను మేసినట్లు యీలాంటి సంస్థను ఎంతో ఉన్నతాశయాలతో నిర్వహించవలసిన సూపరింటెండెంటుయే తన బాధ్యతలను విస్మరించి తన ధనసంపాదనకు ఈ అస్పత్రిని, రోగులను ఒక సాధనంగా ఉపయోగించుకొంటున్నారు. డబ్బు చెల్లించుకోనిదే ఏ రోగికి అనుపత్రిలో సీటు దొరకదు ప్రతివార్డులోనూ దాదాపు 10 మంచములు ఖాళీలు వుంటున్నా వరుస క్రమంలో 'పిస్తురా' అనినవారికి ఇవ్వకుండా డబ్బు చెల్లించినవారిని చేర్చుకుంటున్నారు. కొన్ని సందర్భాలలో అపోలేషన్ వాస్తుమండి వరావరి అడ్మిట్ చేసుకొని మందులు ఇస్తున్నారు. ఈ డబ్బుకూడా నెలవారిగా చెల్లిస్తూ వుండేనే వాళ్ళకు చికిత్స. లేకిటో డిస్‌చార్జి చేస్తున్నారు

ఈ డబ్బుకు సంబంధించిన లావాదేవీలు సూపరింటెండెంటు గారు డ్రైవరు షేక్ మొహిద్దీన్‌ను అనే బ్రోకరు ద్వారా జరుగుతున్నాయి వీరు రోగులను ఈ అంశాలకు సంబంధించిన వివరాలు ఎవరికీ చెప్పరాదనీ అలా చెప్పినట్లు తెలిస్తే అనుపత్రి నుంచి పంపివేస్తామనీ బెదిరిస్తూ వుంటారు.

ప్రభుత్వ అధికారి యీ విధంగా డబ్బు సంపాదనే ప్రధానంగా పెట్టుకొన్నందున మిగిలిన డాక్టర్లు వగైరా సిబ్బంది వారి బాధ్యతలు నిర్వహించటంలేదు సూపరింటెండెంటుకు వారిని అజమాయిషీ చేసే శక్తి లేకుండా పోయినది వీరందరూ కలసి రోగులను అసశైలీలకన్న హీనంగా చూస్తున్నారు రోగులను రెగ్యులర్ పరీక్ష చేయవలెంగాని, మందులు యివ్వటంగాని జరుగుటలేదు. ఎప్పుడో ఒకసారి తప్ప రాత్రిళ్ళు డాక్టరు ఉండటంలేదు పగలు 2 గంటలు డాక్టర్లు వెళ్ళిపోయిన తరువాత ఎవరికి ఏ ప్రమాదము సంభవించినా పట్టించుకొనే నాధుడు లేడు ఒకటవ వార్డులో ఒక రోగి చనిపోతే ఈ విషయం స్టాఫ్ నర్సు ఆర్. ఎం. ఓ కి తెలియజేసింది కనీసం ఆయన వచ్చి చూడనైనా చూడకుండా రూముకోకి మార్చమని కబురు చేశారు.

ఎప్పుడైతే డబ్బులంతా వారి బాధ్యతలను సరిగా నిర్వహించుటలేదో అప్పుడే కంట్రాక్టరు కూడా దీనిని అవకాశం చేసుకొని రోగులకిచ్చే పదార్థాలలో వ్యతిరేకమైన లాభాలు గుంజుతున్నారు అడిగే నాధుడులేడు. మొదటి రకం బియ్యం ఇవ్వవలసివుండగా అన్నింటికన్న తక్కువరకం బియ్యం ఇస్తున్నారు బొమికలులేని మాంసము రోగికి 100 గ్రాములు యివ్వవలసి వుండగా బొమికలు ప్రేగులతో కలసిన మాంసం 50 లేక 60 గ్రాములు మాత్రమే యిస్తున్నారు. ఒక్కొక్కసారి అదీ దుర్గంధపూరితంగా వుంటుంది. కుళ్లిపోయినవి వాడిపోయినవి తప్ప ఎప్పుడూ కాయగూరలు ఉండవు ఇవ్వగూడా 450 గ్రాములు ఇవ్వవలసి వుండగా 100 గ్రాములకంటే ఎక్కువ యివ్వరు. అరటిపండు ఒక రోజు వచ్చినా, ఒక రోజు మాగిపోయినవి ఇస్తారు.

ఇడ్లీలు ఆరిపోయి చెక్కలకట్టి ఉంటాయి. ఈ ఇడ్లీలు రోగులంతా మే 7 వ తేదీన తీసుకోటానికి నిరాకరిస్తే కొందరిని బయపెట్టి తినిపించారు. కొందరు రోగుల ఆపూట భోజనము గూడా మానివే సాయంత్రం సూపరింటెండెంటు వచ్చి సమర్థించి 'రేపటి నుంచి బాగుంటాయి' ఇస్తామని చెప్పి అన్నంతినిపించారు కాని మర్నాటి నుంచి మామూలుగానే వున్నాయి బాగుపడలేదు. ఈ విధంగా భోజనం మాని నందుకు కొందర్ని ముందు తెలుసుకుంటాననే డిస్‌చార్జి చేసినారు. ఈ వస్తువులన్నీ అప్పగింతలమేగాని అవి రోగులు తినటానికి కాదు కొన్నిసందర్భాలలో ఎవరూ తినటానికి పనికిరావు ఈ వస్తువులన్నీ సూపరింటెండెంటుగారికి కంట్రాక్టరు కొంపులు పంపుతారు దానికి ఇక్కడ రోగుల కిచ్చేవానికి దేనికైనా పోలికవుండదు

ఏకాంతకాలంలోనే ఆ కళలో దూరదూరాల నుండి వచ్చినరోగులు డబ్బుకూడా అక్కడ పెట్టక అస్పత్రి లో చేరిన తమ వాళ్ళ ఆదరణలో డాక్టర్ల కాకిపట్లను చూపుతున్న నిర్లక్ష్యాన్ని వారి కిస్తున్న ఆహారాన్ని గమనించి కొందరు చెప్పకుండా పారిపోవటము కొందరు బాపాలని డిస్‌చార్జి చేయించుకొని వెళ్ళటము తరచు జరుగుతున్నది.

అవసరమయినచో ఇంకనూ తెలిసిన విషయాలు వాస్తవమని ఆధార పూర్వకంగా రుజువుచేయగలమని మనవి చేస్తున్నాము

తెనాలి — ఇట్లు,
17 5.68 — భవదీయుడు

మల్కాపురంవద్ద నిర్మించే వంతెన

ప్రజలకు కల్గుతున్న అసౌకర్యాలు

మల్కాపురం, మే 22

తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా మల్కాపురం వద్ద గన్నవరం కాలువపై రాజోలు పంచాయితీ సమితివారిచే ఇండ్లవంతెన నిర్మాణం సాగుతున్నది

ఈ వంతెన మూలంగా యిప్పటికి మైలున్నర దూరంలో యున్న రామరాజు లంక. అప్పనరాముని లంక గ్రామాలకు రాకపోకలకు వీలు కల్పించబడుతుంది

రోడ్లకు, వంతెనకు ప్రస్తుతం అంచనా ప్రకారం దాదాపు 2 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు

దీని మూలంగా మల్కాపురంలో అనాదిగా వచ్చల రేవుగా ప్రసిద్ధి చెంది లక్షలాది రూపాయలు వ్యాపారం జరిగే కేంద్రం ధ్వంసం చేయబడి, పనికి రాకుండా పోతుంది. కొబ్బరికాయ, పలిని కర్ర, తొక్క, కాడు, తాళ్లు మొదలగునవి యిక్కడ నుండి ఎక్కువగా ఎగుమతి జరుగుతున్నవి

రాజోలు తాలూకాలోకెల్ల మల్కాపురంలో ఆదివారంనాడు పెద్దసంత జరుగుతుంది. పాలకొల్లు తదితర ప్రాంతంనుండి పడవలపై వచ్చి సరుకులు యిక్కడ దిగుమతి చేయబడును కలప కంకర ఇసుక వగైరా యిక్కడ దిగుమతి అవుతుంది. దీనితో వీటి నిటికి సున్న చుట్టబడుతుంది.

రోడ్డుకు ఆనుకొనియున్న నివాస గృహాలు. కొబ్బరికొట్లు. కాఫీ హోటల్సు బియ్యంకొట్లు మొదలగు వ్యాపారం సాగించే కొట్లపై కప్పులు వరకు పూడ్చివేయబడ్డాయి. దీని మూలంగా వ్యాపారం పూర్తిగా బంద్ కావటంతోపాటు, లక్షల విలువ చేసే ఈ ఆస్తి కొరగాకుండా పోయింది ఇండ్లనుండి కొట్లనుండి రోడ్డుపైకి రావటానికి దారి మూసివేయబడింది.

అంతే గాకుండా, గుడిమెళ్ళంక పైపు రహదారి మూసివేసి గోడ కడుతున్నారు. ఫలితంగా అటునుండి ఏ అత్యవసర సమయాలలోనయినా ఏటుండయినా పోవుటకున్న ప్రస్తుత సౌకర్యం పోతుంది.

వ్యాపార కేంద్రం పోవుటవల్ల ఈ రేవుపై ఆధారపడి కూలిపని చేసుకొనేవారి జీవనాధారానికి పెద్ద దెబ్బ తగిలింది.

ఈ వంతెనను గుడిమెళ్ళంక పైపుకు ఒక అర ఫర్లాంగు దూరంలో కడితే యింత నష్టం జరుగకుండా నివారింప వచ్చునని యింతకంటే తక్కువ వ్యయం అగునని యిక్కడ అంతా భావించుచున్నారు.

యిందరి సాంకేతిక లావాదేవీలు వీలా యున్నప్పటికీ ఈ వంతెన కడుతున్నతీరు చూస్తున్న వారంతా ముక్కుపై వ్రేలువేసు కొంటున్నారు ప్రజల ఆస్తిపాస్తులవల్ల, వ్యాపార కేంద్రాలమీద మన ఇంజనీర్లకు, పాలకులకు వున్న బాధ్యతారహిత వైఖరికి యిది తిరుగులేని మచ్చుతునక.

ప్రజల సొమ్ముతో లక్షలు వ్యయంచేసి కట్టే కట్టడం అప్పటయున్న వ్యాపార అభివృద్ధికి బహుళ సౌకర్యంగాను వుండుట అవసరం గాని దీనిమూలకంగా ప్రజలుపొందే సౌకర్యం కంటే నష్టమే అత్యధికమని ఏ కొంతం మతిస్థిమితం ఉన్న సామాన్యునికైనా సులభంగా అర్థమయ్యే విషయం.

మరి మన ఇంజనీర్లకు పాలకులకు ఈ స్వల్ప విషయం అర్థం గాలేదని ఎవరు అనుకోగలరు?

పిచ్చి తుగ్లక్కులు. దశమావంతయ్యగారి శిష్యబృందం చేష్టలను మరిపించే ఈ కట్టడం యొక్క తీరుమూలకంగా సంభవించే నష్టాన్ని నివారించవలసిందిగా అధికార్లకు, మంత్రి వర్యులకు యిప్పటివారు నివేదించు కొన్నారు, మంత్రి వర్యులు తమ సహజ ధోరణితో చూస్తాం! చేస్తాం! అంటూనే యున్నారట!

చివరకు ఈ దీనులమొర ఆలకించకుండా రుతుపవనాలపై వర్షం కురిసిన తుందంగా వంతెన పని శరవేగంతో సాగుతున్నది ప్రజల విజ్ఞప్తులకు మన పాలకులు యిచ్చే విలువే యింత.

ఈ దురంతం హద్దూ అదుపు లేకుండా పోవటానికి అసలు కారణం ఈ వెంటపరో నివసిస్తున్నవారు. నష్టపోతున్న వారిలో అత్యధికులు హరిజనులు. కేవలంకూలి, ప్రభుత్వంలో పలుకుబడి లేనివారు. అందువల్లనే లక్షల రూపాయలు వ్యాపారం జరిగే వచ్చల రేవు మూతపడినా కొంపగోడూ వ్యాపార కొట్లు కప్పులవరకు పూడ్చివేయబడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు మన ప్రభువులు వ్యవహరించుచున్నారు. పూర్తి నిర్లక్ష్యంతో అధికార్లు పనిని కొనసాగిస్తున్నారు.

యిప్పటికైనా పాలకులు, అధికార్లు ప్రజల విజ్ఞప్తిని ఆలకించి జరుగుతున్న నష్టాన్ని నివారించుటకు చిత్తశుద్ధితో ఆలోచించితే తగినమార్గం లేకపోలేదు. యిందుకు పూనుకుంటారని

4 సైనిక కేంద్రాలపై వీత్కాన్ రాకెట్ దాడి

— 8 మంది అమెరికన్ల వధ

సైగాన్, మే 21

హ్యూనగరం వద్దగల 4 అమెరికా సైనిక కేంద్రాలపై నేడు వీత్కాన్లు రాకెట్లతోనూ, ఫిరంగులతోనూ కాల్పులు జరిపి వాటికి తీవ్ర నష్టం కలుగజేశారు

ఈ దాడిలో తమవారు 8 మంది చనిపోయినట్లు, మరో 61 మంది తీవ్రంగా గాయపడినట్లు అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు వెల్లడించారు

హ్యూ నగరానికి దక్షిణంగా 8 మైళ్ళ దూరంలోగల అమెరికన్ విమాన సైనిక కేంద్ర కార్యాలయంపై వీత్కాన్ దాడి అర్ధరాత్రి తరువాత ప్రారంభమైంది

వీత్కాన్లు మొత్తం 300 రౌండ్లు ఫిరంగులు కాల్చినట్లు అమెరికన్ సైనిక అధికారి ఒకరు వెల్లడించారు.

ఫిరంగి, రాకెట్ దాడిఅనంతరం వీత్కాన్ దళాలు కార్యాలయంపై దాడి జరిపాయని అయితే ఆ దాడిని తిప్పికొట్టామని ఆయన వెల్లడించారు.

దక్షిణ వియత్నాంలోని ఉత్తరాది ప్రాంతంలో మరొక పెద్ద సైనిక స్థావరమైన "ఖెసాన్" కేంద్రంపై వీత్కాన్లు ఫిరంగి కాల్పులు జరిపారు. నష్టం స్వల్పమేనని అమెరికన్లు అంటున్నారు.

హ్యూకు ఈశాన్యంగా 8 మైళ్ళదూరంలో గల మరొక రెండు అమెరికా స్థావరాలపైన కూడా వీత్కాన్లు ఫిరంగులు కాల్చారు

హెలికాప్టరు కూల్చివేత

నిన్న మధ్యాహ్నం హ్యూ నగరానికి 10 మైళ్ళ దూరంలో ఒక అమెరికన్ హెలికాప్టరును వీత్కాన్లు భూమిపైనుంచి కాల్పులద్వారా కూల్చివేశారు.

అందులోని 7 గురు అమెరికన్లు మృతిచెందారు. మరో ఇద్దరికి గాయాలు తగిలాయి. హెలికాప్టరు పూర్తిగా నాశనమైంది

హ్యూ నగరంవద్ద నిన్న జరిగిన మరొక రెండు ఘర్షణలలో 9 మంది అమెరికన్లను వీత్కాన్లు వధించారు.

సైగాన్‌కు ఈశాన్యంగా 61 మైళ్ళదూరంలో వీత్కాన్లకు, అమెరికా, కిరాయి సైనికులకు మధ్య నేటి ఉదయం స్వల్ప ఘర్షణ జరిగింది.

మైసూరు శాసనసభ పార్టీ నాయకుని ఎన్నిక ప్రచారం

పతాకస్థాయిని చేరిన స్థితి

బెంగుళూరు మే 21

మైసూరు శాసనసభా పార్టీ నాయకుని ఏకగ్రీవ ఎన్నికకోసం జరిపిన యత్నాలన్నీ విఫలం అయినాయి.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, ఆహార మంత్రి శ్రీ శెట్టి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం సాగించారు.

పరస్పర ఆరోపణల వ్యక్తిగత విమర్శల గురించిన ప్రకటనలతో బెంగుళూరు మార్మ్రోగుతోంది.

తనవారసుడుగా చిత్తశుద్ధిగల యువకుడు మైసూరు ముఖ్యమంత్రి అయితే బాగుంటుందన్న శ్రీ నిజలింగప్ప ప్రకటన శెట్టి వర్గానికి ఆగ్రహ కారణం అయ్యింది. ఈ ప్రకటనకు శెట్టివర్గం అభ్యంతరం చెప్పింది. శెట్టివర్గంతో అటువంటి అభిప్రాయంవుంటే ఇంకా మేము చెప్పేది ఏమీలేదనిపాటిల్ వర్గంఅంటున్నది

175 మంది కాంగ్రెసు శాసనసభా పార్టీ సభ్యుల్లో 100 మంది తమ వెనుక వున్నారని శెట్టి వర్గం అంటున్నది తమ బలం సంగతి రేపు తెలుస్తుందని పాటిల్ వర్గం వారన్నారు.

పాటిల్‌ను బలపరుస్తున్నట్లు శ్రీ నిజలింగప్ప మాటగా చెప్పకపోయినా తన ఆశీర్వాదం పాటిల్‌కే ఉన్నాయనటానికే ప్రకటన చేశారని శెట్టివర్గం అంటున్నది.

పాటిల్‌ఎన్నిక విషయమై రాష్ట్రహైకోర్టు ఇచ్చిన తీర్పులో చాలాను ఉటంకించటంతో పాటిల్‌పై శెట్టివర్గం దుమారం లేవదీసింది. హైకోర్టు చేసిన వ్యాఖ్యలు "పాటిల్ ముఖ్యమంత్రి పదవికి పనికిరాడనటానికి" తార్కాణమని వారంటున్నారు.

ముఖ్యమంత్రి ఎన్నిక తతంగానికి ఏ ఐ సి సి పరిశీలకుడుగా డాక్టర్ శంకర్‌దాల్ శర్మ వస్తున్నారు.

తొలివార్తలు

మైసూరు ముఖ్యమంత్రి పదవికి ఎన్నిక జరగాల్సిందేననీ, రాజీ అనే సమస్యే లేదనీ, రాష్ట్ర ఆహార మంత్రి బి. డి. శెట్టి అనుయాయులు ప్రకటించారు.

ఇది యిలా ఉండగా, తన మాదిరిగా, శెట్టి అనుయాయులు యెలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ శాసనసభ పార్టీ నాయకుని ఎన్నికచేసే బాధ్యత కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి వదిలితే పోటీ నివారింపవచ్చునని, పి డబ్ల్యు డి. మంత్రి వీరేంద్ర పాటిల్ అంటున్నారు.

బెంగుళూరులో ఎన్నికలకు హడావిడి నేడు తీవ్ర స్థాయికి చేరుకొంది. ప్రచారాలు ప్రారంభం అయ్యాయి.

వీరేంద్రపాటిల్ అనుయాయులు రవాణా మంత్రి నివాసగృహంలో మంతనాలు జరిపారు.

తమ అనుయాయులు సంతకాలు సేకరిస్తామని చెప్పారనీ, యిలా చెయ్యడం మంచిది గాదని వలదన్నాననీ వీరేంద్ర పాటిల్ పి. టి. ఐ. విలేకరికి చెప్పారు,

తను యింకా తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించలేదనీ అయితే తనస్నేహితులు పోటీ చేయిస్తున్నట్లు అనధికారంగా తెలుసునంటూ అపహాస్యం చేశారు కాంగ్రెసు అధ్యక్షుడు ఉభయ పక్షాలకూ సామరస్యం కుదర్చడానికి ప్రయత్నిస్తున్నారు.

కె. యల్. రావు, బి. యస్. మూర్తి కంచికచర్ల రాక

విజయవాడ, మే 21

కేంద్ర ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి యస్ మూర్తి నీటిపారుదల శాఖ మంత్రి డా॥ కె యల్ రావు కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామాన్ని ఈ రోజు ఉదయం సందర్శించారు గత ఫిబ్రవరి 4 న ఈ గ్రామంలోనే ఒక హరిజన యువకుని సజీవదహనం చేసిన విషయం విశాలాంధ్ర పాఠకులెరిగినదే.

తర్వాత గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సంఘటన పట్ల తీవ్రవిచారాన్ని వ్యక్తీకరించారు ఈ లాంటి సంఘటనలవల్ల తమ బిడ్డలను రక్షించుకొనకుండా స్నేహంతో కలిసి జీవించవలసిందిగా వివిధ కులాలకు పిలుపు యిచ్చారు.

సజీవదహనం చేయబడిన యువకుని తల్లికి యివ్వవలసిందిగా, కేంద్రమంత్రి శ్రీ జగజీవనరామ్ పంపిన 501 రూపాయల చెక్కును ఆంధ్రప్రదేశ్ హరిజనసేవాసంఘం ప్రధాన కార్యదర్శికి మీరు అందచేశారు జూన్ 13 న శ్రీ జగజీవనరామ్ కంచికచర్లకు వస్తారని శ్రీ బి. యస్. మూర్తి బహిరంగసభలో ప్రకటించారు

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

కృష్ణనగర్ లోక్‌సభస్థానానికి

కృష్ణనగర్, మే 21

బెంగాల్లో కృష్ణనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి ఇలాపాల్‌చౌధురి గెలిచింది.

అధిక ఓట్లు వచ్చిన శశాంకశేఖర్‌సన్యాల్ మీద 41905 ఓట్లు అధికంగా వచ్చాయి

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సన్యాల్‌ను ఐక్య సంఘటన బలపరిచింది

శ్రీమతి చౌధురికి 1 34381 ఓట్లు రాగా, సన్యాల్‌కు 92898 ఓట్లు వచ్చాయి

మరో ఇండిపెండెంటు అభ్యర్థి వివేకానంద విశ్వాస్‌కు 15 580 ఓట్లు వచ్చాయి.

డిగోల్ ప్రభుత్వ రాజీనామాకై పార్లమెంటులో రొషెప్ డిమాండ్ :

అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభం

పారిస్, మే 21

'ఫ్రెంచి ప్రభుత్వం ఏకాకి అయిపోయింది! డిగోల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా సమీకృతులయ్యారు' అని నేడు ఫ్రెంచి పార్లమెంటులో కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి రొషెప్ ఉద్ఘాటించారు.

కమ్యూనిస్టుపార్టీ తదితర వామపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ప్రారంభమైన చర్చలో పాల్గొంటూ ఆయన 'డిగోల్ వ్యక్తిగత పాలనను ప్రజలు రుచి చూశారు' అని అన్నారు

డిగోల్ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు

అవిశ్వాస తీర్మానంపై ఓటింగు రేపు జరుగుతుంది.

డిగోల్ ప్రభుత్వం వెంటనే వైదొలగాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల డిగోల్ పాలనను వారు దుయ్యబట్టారు.

జైలు కెళతాము గాని, జరిమానాలు కట్టేదిలేదు

మహారాష్ట్ర కమ్యూనిస్టు సత్యాగ్రహుల నినాదం

గుల్బర్గా మే 21

మహారాష్ట్రలోని గుల్బర్గాజిల్లా బిదపూర్ తాలూకా మార్తూర్ గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ సత్యాగ్రహులు 5 గురిని పోలీసులు అరెస్టుచేశారు. డిప్యూటీకమిషనర్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చెయ్యడానికి వెళ్ళగా యీ అరెస్టులు జరిగాయి ఈ రోజు అరెస్టు అయిన దళం 11వ దళం.

వారిని ప్రిన్స్‌పల్ మేజిస్ట్రేటు ముందు హాజరుపరచి ఒక్కొక్కరికి 40 రూపాయల జరిమానాగానీ లేకపోతే 8 వారాలు జైలు శిక్ష విధించారు.

తాము జరిమానా చెల్లించేదిలేదనీ, జైలు కెళ్ళడానికి సిద్ధమేననీ, కమ్యూనిస్టు సత్యాగ్రహులు తెలియచేశారు

ఇంతవరకూ 75 మంది, సత్యాగ్రహులు జైలుశిక్ష అనుభవిస్తున్నారు.

కేరళలో కమ్యూనిస్టు కార్యకర్తకు కత్తిపోటు

మార్క్సిస్టుల దుశ్చర్య

తిరువనంతపురం మే 21

తిరువనంతపురం జిల్లా నెడుమంగడ్ తాలూకా కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ టి యం సుల్తాన్‌పిళ్ళెను నేడు ముంగడ్ వద్ద గత రాత్రి మార్క్సిస్టుపార్టీకి చెందిన ఒక కార్యకర్త కత్తితో పొడిచాడని యిక్కడికి అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది

అధికారంలోనున్న కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలమధ్య సంఘర్షణ జరిగిందనికూడా తెలియచేయబడింది.

సుల్తాన్ పిళ్ళెను తిరువనంతపురం హాస్పిటల్‌లో చేర్చారు

పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు

రాజ్ నారాయణ్ ప్రభృతుల అరెస్టు

సత్యాగ్రహం సందర్భంగా

వారణాసి, మే 22

యస్ యస్ పి నాయకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్ మరి నలుగురు యస్ యస్ పి. కార్యకర్తలను నేడిక్కడ అరెస్టు చేశారు.

రాష్ట్రవ్యాపితంగా ప్రారంభించిన సత్యాగ్రహం సందర్భంగా యీ అరెస్టులు జరిగాయి

కలెక్టర్ కార్యాలయంముందు సత్యాగ్రహం చెయ్యడానికి వెళుతుండగా వీరిని అరెస్టుచేశారు

రాష్ట్రకార్యాలయాల పరిస్తంభనకు కాంగ్రెస్ ఉద్యమం కేరళలో

కొచ్చిన్, మే21

కేరళలోని కేంద్ర కార్యాలయాలలో పనిని స్తంభింపచేసే నిమిత్తం మార్క్సిస్టులు కేంద్రవ్యతిరేక ఆందోళన జరిపినట్లయితే తాము రాష్ట్ర కార్యాలయాలలో పనిని స్తంభింపచేసే ఆందోళనను చేపట్టగలమని కేరళ పి సి సి అధ్యక్షుడు శ్రీ టి ఒ బావా నేడు హెచ్చరించారు

శ్రీ బావా పత్రికలవారితో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

ఐక్యసంఘటన మంత్రివర్గం పదవీకాలం 5 సంవత్సరాలు పూర్తయ్యేవరకూ కేరళలో ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని నడవనిచ్చే ఆలోచన తమకు లేదని ఆయన అన్నారు.

ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని మార్క్సిస్టు ముఖ్యమంత్రి "అర్థాంతర మృత్యువు" వైపుకు తీసుకుపోతున్నారన్న విషయాన్ని ఐక్యసంఘటనలోని మిగిలిన భాగస్వామ్యపక్షాలవారు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

పంజాబులో

శాసనసభ్యుల అలవెన్సులు రు. 400 లకు పెంపు

బిల్లుకు శాసనసభ ఆమోదం

చండీగర్, మే 21

శాసనసభ్యులకు ఇచ్చే అలవెన్సులను నెలకు రు 300 నుండి రు 400 లకు పెంచే బిల్లును నేడు పంజాబ్ శాసనసభ ఆమోదించింది,

అంతకుముందు సభలో జరిగిన చర్చలో బిల్లును అనేకమంది ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు.

శాసన సభ్యులు ప్రజలకు సేవచేయటం కోసం మాత్రమే సభకు ఎన్నికయ్యారనీ డబ్బుసంపాదించటం కోసం కాదనీ వారు విమర్శించారు

పెరిగిన జీవన వ్యయం దృష్ట్యా ఈ బిల్లు న్యాయసమ్మతమైనదని అధికార పక్ష సభ్యులు వాదించారు

శాసన మండలి సభ్యుల అలవెన్సులను కూడ నెలకు రు. 400 లకు పెంచే మరొక బిల్లును కూడ సభ ఆమోదించింది.

ఖర్చు బిల్లు సమర్పణ నిలిపి వేత

1968 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు అయ్యే ఖర్చును ఆమోదించే బిల్లును నేడు శాసనసభకు సమర్పించకుండా నిలిపివేయబడింది.

హైదరాబాదు వై యం సి ఎ వ్యాయామ శాఖ అధ్యక్షునిగా శ్రీ ప్రతాపసింగ్ హోంగార్డ్సు కమాండెంటు ఎన్నికైనారు.

మిగతా ప్రపంచంతో సంబంధాలు కోల్పోయిన ఫ్రాన్స్:

కార్మిక పోరాట వెల్లువ ఫలితం

పారిస్ మే 21

ఫ్రాన్సును కలదివేస్తున్న మహోజ్వల కార్మిక సమ్మెపోరాటంలో నేటికి 80లక్షలకార్మికులుచేరారు వామపక్షకార్మిక సంఘాలు నిరవధిక సమ్మెకు పిలుపు ఇవ్వడంతో ఇంకా లక్షలాది మంది కార్మికులు సమ్మెలో చేరనున్నారు మిగతా ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి దేశం ముట్టడిలో వున్నట్లు కనబడుతున్నది.

డిగోల్ ప్రభుత్వం రాజీనామా చేయాలని కమ్యూనిస్టుపార్టీ నాయకులు గత రాత్రి బహిరంగంగా డిమాండ్ చేశారు విద్యార్థి నాయకులకు 'క్షమాదానం' ప్రకటిస్తూ అధ్యక్షుడు డిగోల్ ఉత్తర్వులు ఇచ్చారు.

పారిస్‌లోని 'లాటిన్ క్వార్టర్స్'లో జరిగిన కల్లోలంలో నిర్బంధింపబడిన వారందరూ ఈ క్షమాదానంవల్ల విడుదల చేయబడతారు

నేడు అత్యవసరంగా ఏర్పాటుచేయబడిన మంత్రిమండలి సమావేశంచేసిన పై నిర్ణయాన్ని డిగోల్ ఆమోదించారు

బ్యాంకులు,షాప్‌ఎక్స్ఛేంజిలుమూతపడటంవల్ల ఇటీవల ఫ్రాన్స్ ఎదుర్కొనంతటి ఆర్థిక సంక్షోభం ఏర్పడింది,

పార్లమెంటులో డిగోల్ ప్రభుత్వంపై ప్రతిపాదింపబడిన తీర్మానం నెగ్గగలదని వారు ఆశాభావం ప్రకటించారు అయితే నూతనంగా ఏర్పడే ఏ ప్రభుత్వమైనా సరే కార్మికుల డిమాండ్లను తీర్చగలిగేదిగా వుండాలని వారు ఉద్ఘాటించారు

బ్యాంకి ఆఫ్ ఫ్రాన్సు ఉద్యోగులు సమ్మెలో చేరటంతో డబ్బుకొరత ఏర్పడింది డబ్బు తీసుకొనటానికి ఈ రోజు బ్యాంకుల ముందు వేలాదిగా చేరిన'ఖాతాదార్ల'ను అదుపులో పెట్టడానికి పోలీసులను పిలిపించారు. ఒక్కొక్కరికి 400 డాలర్లకన్నా మిక్కిలి డబ్బు ఇవ్వకపోయినప్పటికీ బ్యాంకులోని మొత్తం డబ్బంతా అయిపోయి బ్యాంకులను నిర్ణీత సమయానికి ముందే అధికారులు మూసివేశారు

విద్యాశాఖ తిరుగుబాటు కార్యాలయమోద్యోగుల దగ్గర నుండి, ఆదాయపుపన్నుశాఖ రవాణా నిబంధనలను ఉల్లంఘించినవారి దగ్గర జరిమానాలు వసూలుచేసే శాఖ వరకు అంతటా ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు.

పెట్రోలు కొరత

దేశవ్యాప్తంగా అనేక పెట్రోలు సంస్థలలో పెట్రోలు కొరతఏర్పడటంవల్ల డాక్టర్లకు అంబులెన్సులకుమాత్రమే పెట్రోలు లభించేవిధంగా అధికారులు కొన్ని కట్టుబాట్లు చేశారు

రచయితల మద్దతు

జీన్‌పాల్ సార్త్రే సిమోనె ద్యబ్యూవోర్ లాంటి ప్రముఖ నాయకత్వంలో ఫ్రెంచి రచయితలుకూడా ప్రస్తుత కార్మిక సాంఘిక విప్లవంలో ప్రముఖపాత్ర వహిస్తున్నారు.

కార్మికుల సమ్మె ఉద్యమంపట్ల సంఘీభావ సూచకంగా ఫ్రెంచి రచయితలు [illegible] రచయితల సంఘ భవనాన్ని వీరు ఆక్రమించుకున్నారు.

డిగోల్ పథకాలు

అత్యవసరకాలంలో మంత్రివర్గంలో తీవ్రమైన మార్పులు ప్రవేశపెట్టాలని డిగోల్ ఆలోచిస్తున్నట్లు కనబడుతున్నది

ఒకవేళ మంత్రివర్గం రేపు పార్లమెంటులో అవిశ్వాసతీర్మానంపై ఓటింగ్‌లో ఓడిపోతే శాసనమ్మతం త్వరలోనే ప్రజాభిప్రాయంకోసం నిలబడాలని కూడా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

పారిస్ సమావేశంలో సైగాన్‌కు ప్రవేశం

అమెరికా సూచన

పారిస్ మే 22

వియత్నాం సమస్యపై బ్రిటన్ సోవియట్ నాయకుల మాస్కో సమావేశం, పారిస్ సమావేశం పురోగతికి ఎంతో కొంత తోడ్పడవచ్చునని ఆశిస్తున్నాం అని అవెరెల్ హారిమన్ నిన్న యిక్కడ చెప్పారు.

ఉత్తరవియత్నాంపై అమెరికా దాడుల విరమణ జరిగితే యుద్ధతీవ్రత అనుకూల దాయకమైన ఉత్తర వియత్నాంనుండి తగ్గింపవచ్చునని హనోయ్ ప్రతినిధి వర్గం వారు యివరకు తెలుపుతూ వచ్చారు

వారు బాహాటంగా తెలిపిన ప్రకటనలో రాజకీయ పరిష్కారానికి దారితీసే సంభాషణల "రెండవ ఘట్టం"అని చెప్పారు ఈ మార్పు కూడా తగు విధంగా అనుకూల దాయకంగా వుండి. అని అమెరికన్ వర్గాలవారు అంటున్నారు.

అలాంటి రెండవ ఘట్టంలో జరిగే సంభాషణలలో దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి కూడా విధిగా ప్రాతినిధ్యం యివ్వవలసి వుంటుంది అని అమెరికా ప్రతినిధి వర్గం తరఫు వ్యాఖ్యాత ఒకరు చెప్పారు. అమెరికా ఒత్తిడిచేసినందున తప్ప సైగాను ఉత్తర వియత్నాంతో ఒప్పందానికి రావటానికి వీలు పడదన్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా దాడుల విరమణను ఆమోదం కుదిరితే ఆ తరువాత జరిగే సంప్రతింపుల్లో దక్షిణ వియత్నాంతో పాటు కొన్ని ఆసియా దేశాలను, వియత్నాం సమస్య విషయంలో అనుకూల సోవియట్ యూనియన్, బ్రిటన్ ఫ్రాన్సులాంటి దేశాలను కూడా చేర్చుకోవచ్చు అమెరికాకు సన్నిహితంగా ఉండే కొన్ని వర్గాలవారు బాహాటంగానే సూచన చేస్తున్నారు.

హ్యూస్టన్, మే 21

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్‌లో 4 వ గుండెమార్పిడి ఆపరేషన్ ఈ రాత్రి జరిగింది

న్యూయార్క్‌కు చెందిన మోటారు కార్ల వ్యాపారి లూ యూస్ జాన్‌కు ఈ ఆపరేషన్ జరిగింది.

వామపక్ష శక్తుల పురోగతి

ఇటలీ ఎన్నికలపై ఇజ్వెస్తియా వ్యాఖ్య

మాస్కో, మే 21

"ఇది వామపక్ష శక్తుల ప్రశస్తమైన పురోగామి ఉద్యమం" అని సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా, ఇటలీ ఎన్నికలపట్ల హర్షం ప్రకటించింది.

ఎన్నికలపై ప్రథమంగా వ్యాఖ్యానం చేస్తూ ఇజ్వెస్తియా ఇతర వామపక్ష పార్టీలు సాధించిన విజయాలపట్ల సంతృప్తి ప్రకటించింది

లూగీలాంగో ప్రకటన

ఇటలీ కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ లూయిగీ లాంగో ఎన్నికల జయాలపై వ్యాఖ్యానిస్తూ కమ్యూనిస్టుపార్టీ సాధించిన విజయం బ్రహ్మాండమైన విజయం అని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు సోషలిస్టు పార్టీ కార్యకలాపాలకు తీవ్రమైన దెబ్బ పెట్టాయనీ అది అనుసరించిన విధానాలవల్లనే తీవ్రంగా ఓడిపోయిందని అన్నారు

కమ్యూనిస్టుపార్టీతోపాటు క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీకూడా గొప్ప విజయాలు సాధించింది

ఈ పార్టీ చైర్మన్ మారియానో రూమోర్ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ తమ పార్టీ విజయం, ఉపయోగకరమైన అవసరమైన, కేంద్ర వామపక్షకూటమి ఐక్యతకు నూతన ఆదేశం" అని అన్నారు

సోషలిస్టుపార్టీ బలం బాగా పడిపోయింది

అమెరికా అధికార వర్గాల ఆదుర్దా

ఇటలీ ఎన్నికల ఫలితాలపట్ల

వాషింగ్టన్, మే 22

ఇటలీ పార్లమెంటరీ ఎన్నికల ఫలితాల పట్ల అమెరికా ప్రభుత్వ అధికార వర్గాలవారు విస్మయం ప్రకటిస్తున్నారు. కమ్యూనిస్టుల ఓటింగ్ బలం పెరగటం వారికి కన్నెర్రగా వుంది.

అయితేవారు పైకువడి ఎలాంటివ్యాఖ్యలు చేయటంలేదు. ప్రజావేదిక సంభాషణల్లో మాత్రం ప్రస్తుత మధ్యేమార్గ - వామపక్ష ప్రభుత్వం బ్రతికి బైటపడగలదనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

బ్రెజిల్ సర్వకళాశాల్లో 11 మంది విద్యార్థుల ఆహుతి

బెలిన్ మే 22

ఇటీవల బ్రెజిల్ వీధుల్లో పోలీసులకు విద్యార్థులకు మధ్య జరిగిన ఘర్షణల్లో11మంది విద్యార్థులు హతులైనారని అధికార విద్యార్థి ఉద్యమ నాయకుడు దేసియల్ ఈ రోజు నేడిక్కడ చెప్పారు

పోలీసులు ప్రయోగించిన బాష్పవాయువు ఇతర వాయువులవల్ల చాలా మందికి కండ్లు పోయాయని అన్నారు

బ్రెజిల్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

హైతీలో తిరుగుబాటు ఉధృతి

డొమినికన్ రిపబ్లిక్, మే 21

హైతీ రిపబ్లిక్‌లోనికి నిన్న చాలామంది సాయుధులైన గెరిల్లాలు దిగినట్లు తెలియవచ్చింది

దాని రాజధానిలో ఒక తిరుగుబాటు కేంద్రాన్ని ఏర్పాటుచేసి అధ్యక్షునికి వ్యతిరేకంగా బాహాటమైన తిరుగుబాటు ప్రచారం చేస్తున్నారు.

నాలుగేండ్ల అపస్మారకం పిమ్మట మరణం

మద్రాసు మే 17

ఆంధ్ర యూనివర్సిటీలో యమ్ ఎస్ సి చదువుతూ 1964 లో బస్సు ప్రమాదానికి గురైన శ్రీ బి రామమోహనరావు సుమారు నాలుగేండ్లు అపస్మారక స్థితిలోఉండి ఈనెల 11 వ తేదీన మద్రాసులో మరణించారు

ఈ విద్యార్థి కృష్ణాజిల్లా కైకలూరులోని జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ వేములపల్లి రామబ్రహ్మం కుమారుడు

1964 డిసెంబరులో హాస్టల్ విద్యార్థుల విహార యాత్రకు విజయనగరం వెళ్ళి తిరిగివస్తూ శ్రీరామమోహనరావు బస్సు ప్రమాదానికి గురైనారు. అప్పుడే స్మృతి కోల్పోయారు నాటినుండి అపస్మారక స్థితిలో ఉన్నారు ఈ నాలుగేండ్లుగా వారి తల్లిదండ్రులు, విశాఖ నెల్లూరు మద్రాసులలో దీర్ఘకాలం చికిత్స చేయించారు ఫలితం లేకపోయింది.

జూలై 22 నుండి పార్లమెంటు ఉభయ సభల సమావేశం

న్యూఢిల్లీ మే 21

రాజ్యసభ సమావేశం జూలై 22 నుండి ప్రారంభం అవుతుందని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియచేయబడింది. లోక్‌సభ సమావేశం కూడా అదే రోజు ప్రారంభం అవుతుంది ఆగస్టు 30 వరకు సమావేశాలు కొనసాగుతాయి

అమెరికా యుద్ధ చర్యలు మానితే

జెనీవా ఒప్పంద ప్రాతిపదికపై వియత్నాం సమస్యకు రాజకీయ పరిష్కారం: హనోయ్ ప్రతినిధి ఆశాభావం

పారిస్, మే 21

ఉత్తర వియత్నాంపై అన్నిరకాల అమెరికా యుద్ధచర్యలు నిలుపుదలగూర్చి ఒక ఒప్పందం కుదిరితే, వియత్నాం సమస్యకు రాజకీయ పరిష్కారంగూర్చి అమెరికా, ఉ వియత్నాం ప్రతినిధుల మధ్య సంభాషణలు జరుగగలవని హానోయ్ ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు

ఒక పత్రికా గోష్ఠిలో పాల్గొంటూ గుయెన్ థాన్‌లి 1954 జెనీవా ఒప్పంద ప్రాతిపదికపై ఈ సంభాషణలు జరుగగలవని వివరించారు

పట్టుబడిన అమెరికా పైలెట్లు మానవతా దృష్టితో చూడబడుతారని ఆయన ఉద్ఘాటించారు

ఇక్కడ జరుగుతున్న, వియత్నాం శాంతి సంభాషణలలో పాల్గొంటున్న హానోయ్ ప్రతినిధివర్గానికి ఆయన అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.

"వియత్నాం ప్రజలకు వ్యతిరేకంగా అమెరికా పైలెట్లు అనేక నేరాలు చేశారు అయినా ప్రధానమైన నేరస్తులు అమెరికా విధానాలను నిర్దేశిస్తున్నవారే అవుతారు అని ఆయన అన్నారు

ఆయన తమనాయకులకార్యాలయానికి తిరిగి వచ్చిన తరువాత విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ ప్రస్తుతం ఈ సంభాషణలు రెండు దేశాలకే పరిమితమనీ సంభాషణలు విస్తృతపర్చినప్పుడు, ఫ్రెంచి ప్రభుత్వం పాత్రను గూర్చి పరిశీలన జరుగుతుందనీ ఆయన వెల్లడించారు

పారిస్ సంభాషణల్లో ఏదైనా ఒక ఒప్పందం కుదిరితే ఆ ఒప్పందాన్ని అమలుపర్చటం కోసం అగ్రరాజ్యాల మహాసభ జరిపే అవకాశం వుందా అన్న ప్రశ్నకు జవాబిస్తూ ఆయన అటువంటి మహాసభ జరుగుతుందని తాను అనుకోవటం లేదనీ అయితే అటువంటి మహాసభ ప్రత్యేకించి ఆసియా దేశాలతో జరగటం అవసరమనీ ఆయన అన్నారు.

డిగోల్‌తో హారిమన్ భేటీ

అమెరికా రాయబారి అవెరెల్ హారిమన్ నేడిక్కడ ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్‌ను కలుసుకుని, ఆయనతో 30 నిమిషాలు సంభాషణలు జరిపారు

డిగోల్‌తో థియూ భేటీ

ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గ నాయకుడు క్సువాన్ థియూ నేటి మధ్యాహ్నం డిగోల్‌ను కలుసుకోనున్నారు.

భారత భూగర్భ పరిశోధనకు ఐరాస సహాయం

న్యూఢిల్లీ మే 21

భారత నూనె సహజవాయువుల కమిషన్ పరిశోధన శిక్షణా సంస్థకు ఈ సంవత్సరం అక్టోబరునుండి మూడేళ్ళవరకు ఐరాస అభివృద్ధి పథకంక్రింద 10లక్షలడాలర్ల సహాయం అందుతుంది

భారత ప్రభుత్వం ఐరాస సమిష్ఠి పథకం క్రింద 1963 లో ఈ పరిశోధనా సంస్థ ఏర్పడింది. నూనె సహజ వాయువులను కనుగొని వెలికితీయటం, సాంకేతిక, శాస్త్రీయ కార్యకర్తలకు శిక్షణ నివ్వటం ఈ సంస్థ ఆశయాలు

ఐరాస అభివృద్ధి పథకం క్రింద రెండు దశల్లో 30 లక్షల డాలర్ల సహాయాన్ని భారత్‌కు అందించింది

భారత్‌లో ఇటీవల వెలువడిన భూగర్భ విశేషాలను చూపే చిత్రపటాలు తయారు చేయబడుతున్నాయనీ ఇవి ఈ సంవత్సరాంతానికి పూర్తవుతాయనీ సంస్థ ఉన్నతాధికారి డాక్టర్ కాలియుకోవ్ యు ఎన్‌.ఐకు చెప్పారు ఇవి భవిష్యత్తులో భూగర్భ విశేషాలను కనుగొనేందుకు అత్యంత ఉపయుక్తం కాగలవని ఆయన అన్నారు

భారత్ జియాలాజికల్ సర్వేవారి పటాలను ఆయన ప్రశంసించారు అయితే అవి 1960లో తయారు కాబడ్డవి.

విజయవాడలో చదరంగం పోటీలు

ది స్టార్ అసోసియేషన్ విజయవాడ వారిచే జూన్ 29 వ తేదీనుండి చదరంగం పోటీలు నిర్వహించబడును. పాల్గొనదలచినవారు సెక్రటరీ గాయత్రి నిలయము గవర్నర్‌పేట విజయవాడ - 2 కు వ్రాసి వివరములు పొందవచ్చును (వి. వి.)

రాష్ట్ర ఎగుమతుల అభివృద్ధిపై గోష్ఠి

హైదరాబాదు, మే 22

రాష్ట్రంలోని ఉత్పత్తుల ఎగుమతులను అభివృద్ధి పరిచే విషయం చర్చించేందుకు ఇక్కడ వచ్చే జూలై నెల 10 వ తేదీన గోష్ఠి జరుగుతుంది

ఈ గోష్ఠిని ఎగుమతుల అభివృద్ధికౌన్సిల్ ఉస్మానియా వర్తక నిర్వహణ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నదని రాష్ట్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ కె వి నారాయణరెడ్డి అన్నారు.

ఈగోష్ఠిలో కేంద్రమంత్రులు శ్రీయుతులు దినేష్‌సింగ్, డాక్టర్ వి కె ఆర్. వి. రావు చాలమంది నిపుణులు పాల్గొంటారు.

కేంద్ర పరిశ్రమలమంత్రి దుర్గాపూర్ పయనం

న్యూఢిల్లీ మే 22

గనుల యంత్రాల కార్పొరేషన్ వ్యవహారం గురించి ప్రత్యక్ష పరిశీలన జరిపేందుకు, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు దుర్గాపూర్‌కు బయలుదేరి వెళ్ళారు

గత కొంది మాసాలుగా దుర్గాపూర్ పరిశ్రమ పని ఏమాత్రం సంతృప్తికరంగా లేదు, దీనికి పారిశ్రామిక అశాంతి కూడా తోడైంది.

ఈ పరిశ్రమలో యీ మధ్యనే లాకౌట్ జరిగి తదుపరి కలకత్తా లేబర్ కమిషనర్ జోక్యంతో విరమించబడింది

"మైనర్ ఇరిగేషన్ పథకాలు చేపట్టాలి

పత్తికొండ తా॥ రైతుమహాసభ డిమాండ్

పత్తికొండ మే 22

"తాలూకాలో తక్షణం మైనర్ ఇరిగేషన్ పథకాలు ప్రారంభించాలని, తెగిపోయిన చెరువులను తక్షణం రిపేరుచేయించాలని" కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా రైతు మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

పత్తికొండ తాలూకా రైతు మహాసభ గుత్తి యెర్రగుడి గ్రామంలో యీ నెల 14 15 వ తేదీల్లో శ్రీ వి. వెంకటప్ప అధ్యక్షతన జరిగింది

సభకు వివిధ గ్రామాలనుండి 80 మంది రైతు ప్రతినిధులు హాజరయ్యారు. మారెళ్ళ ముక్కెళ్ళ రాంకొండ చింతలకొండ గ్రామాల నుండి 16 మైళ్ళ దూరం ఎండలో నడిచివచ్చి ప్రతినిధులు హాజరయ్యారు. రాస్తాలో వున్న గ్రామాల్లో ఊరేగింపులు జరిపారు.

మహాసభకు శ్రీయుతులు వి. కె ఆదినారాయణరెడ్డి జిల్లా రైతుసంఘ అధ్యక్షులు పూల సుబ్బయ్య హాజరయ్యారు. 20 యేండ్ల కాంగ్రెసు పాలనలో భారత రైతాంగం యొక్క దీనావస్థను గురించి నాయకులు వివరించారు

సభా ప్రారంభంలో మార్టిన్ లూథర్‌కింగ్ యూరీ గగారిన్‌ల మరణానికి సంతాపం వెలిబుచ్చారు

తర్వాత క్రింది తీర్మానాలు యేకగ్రీవంగా ఆమోదించారు

పత్తికొండ తాలూకా శాశ్వత కరువుకు గురవుతున్న రాయలసీమ జిల్లాల్లో ఒకటి అంచేత కరువు ప్రాంతంగా కరువు పనులు చేపట్టాలి

రైతు రక్తాన్ని తాగుతున్న వడ్డీవ్యాపారుల భూస్వాముల దోపిడినుండి రక్షించాలంటే అప్పులపై మారటోరియం ప్రకటించి రక్షిత వడ్డీతో దీర్ఘకాలిక అప్పులు మంజూరు చెయ్యాలి.

తాలూకాలో వున్న అయిదు ఫిర్కాల్లోనూ పెరవలి పత్తికొండ దేవనకొండ మూడు ఫిర్కాలకు మాత్రమే కమిషన్ ఇచ్చారు ఇంతమాత్రం చాలదు మైనర్ ఇరిగేషన్ పనులు చేపట్టాలి

తాలూకాలో వున్న చెరువుల ఏ ఒక్కటి కూడా 6 నెలలకంటె నీటి వసతి కలిగివుండవు. కొన్ని చెరువులు నెల, రెండు మూడు నెలలమాత్రమే నీటివసతిగలవిగా వుంటాయి మిగతావి తెగిపోయాయి. వీటిని వెంటనే రిపేరు చేయాలి. లోతు చేయాలి

చెన్నంపల్లివద్ద లింగాలవాగుకు సప్లయి చానలు తవ్వి చెన్నంపల్లి, పగిడిరాయి జొన్నగిరి, యర్రగుడి చెరువులకు నీరుమళ్ళించాలి

ప్రస్తుతం కరెంటులేని గ్రామాలకు కరెంటును తాపులకు సప్లయిచేసి [illegible] తోడ్పడాలి

తర్వాత తాలూకా రైతు సంఘానికి మహాసభ యేకగ్రీవంగా క్రింది వారిని ఎన్నుకున్నది

శ్రీ వి వెంకటప్ప అధ్యక్షుడు, శ్రీ తడుపుల రామయ్య (కార్యదర్శి) కార్యవర్గసభ్యులు: జి అనుసుయ్య, ఏ ఏ ఈశ్వరయ్య, అప్పా వెంకటేశ్వర్లు, జి నాగన్న వి వెంకటప్ప ఎస్తాన్ కె, సుంకన్న, ఏ. రామన్న, యాం, గిడ్డయ్య, మరో ఇద్దరిని కోఆప్ట్ చేసుకునేందుకు కార్యవర్గానికి అధికారమిచ్చారు.

ఈనెల 27 28, 29 తేదీల్లో ఆళ్ళగడ్డలో జరిగే రాష్ట్ర రైతు మహాసభకు తాలూకా నుండి 30 మంది రైతు ప్రతినిధులను పంపాలని నిర్ణయించారు

15 వ తేదీ రాత్రి వందమందితో ఊరేగింపు జరిగింది తదనంతరం బహిరంగ సభ శ్రీ వి వెంకటప్ప అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు పూల సుబ్బయ్య, వి కె ఆదినారాయణరెడ్డి, తడుపుల రామయ్య ఉపన్యసించారు మహాసభ అత్యుత్సాహ వాతావరణంలో జయప్రదంగా ముగిసింది

ఇందిరాగాంధి

(1 వ పేజీ తరువాయి)

ట్యాబులను దిగుమతి చేసుకుంటున్నందుకు హర్షాన్ని వెలిబుచ్చారు

అంతకుముందు ఆస్ట్రేలియా ప్రధాని జాన్ గార్టన్ మాట్లాడుతూ భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని ప్రశంసించి భారత్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణార్థం తాము చేయగలిగినంతా చేస్తామన్నారు ఆస్ట్రేలియా లేబర్‌పార్టీ నాయకులు గౌఫ్‌విట్లామ్‌ గార్టన్‌ను బలపర్చారు.

ఆస్ట్రేలియా కన్న 40 రెట్లు హెచ్చు జనాభా భారత్‌కు ఉందనీ అయితే జాతీయ ఉత్పత్తి ఆస్ట్రేలియా ఉత్పత్తికన్నా రెండు రెట్లు మాత్రమేననీ విట్లాం అన్నారు

శ్రీమతి గాంధి, ఆస్ట్రేలియా ప్రధానికి, ప్రతిపక్ష నాయకునకు కృతజ్ఞతలు చెప్పారు.

భారత్ పర్యటనకై ఆస్ట్రేలియా ప్రధానికి శ్రీమతి గాంధి ఆహ్వానం

భారత్‌లో పర్యటించే నిమిత్తం భారత్‌కు వచ్చి నూతన భారత దేశాన్ని సందర్శించాల్సిందిగా భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆస్ట్రేలియా ప్రధానిని ఆహ్వానించారు

గార్టన్‌తో చర్చలు

న్యూఢిల్లీ మే 22

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆస్ట్రేలియా ప్రధాని జాన్‌గార్టన్ ఇతర మంత్రులతో నేడు కాన్‌బెర్రాలో రెండు గంటలపాటు సంభాషణలు జరిగాయని ఆస్ట్రేలియా[illegible] తెలిపింది

ఆర్థికాభివృద్ధిలోసహా వివిధమైన విస్తృత పరిధిగల విషయాలపై సంప్రదింపులు జరిగినట్లు రేడియో తెలియపర్చింది

ప్రపంచ సమస్యలు ఆస్ట్రేలియా భారత్‌ల మధ్య, ఆర్థిక సాంస్కృతిక సంబంధాలను గురించి వారు పరస్పర అభిప్రాయాలను వెలిబుచ్చారు

విందుకు 1 లక్షా 80 వేల రూపాయల ఖర్చు

భారత ప్రధానికి ఇచ్చే ఈ విందుకు 15 వేల డాలర్లు అనగా 1 లక్షా 80 వేల రూపాయలకన్నా హెచ్చు ఖర్చవుతుందని 'ది సన్' అనే పత్రిక రాసింది

విందులో పాల్గొనేందుకు వచ్చే 198 మంది పార్లమెంటు సభ్యుల పెట్రోలు ప్రయాణపు ఖర్చుకు 1 లక్షా 5 వేల రూపాయలు అవుతాయి వారి భోజనాలకు అదనపు ఖర్చు అవుతుంది

బెంగాల్ అంతటా కరువు పరిస్థితులు

సహాయ కార్యక్రమాలకై అభ్యర్థన; గవర్నర్‌కు కిసాన్ సభ మెమోరాండం

కలకత్తా మే 21

బెంగాల్‌లో అనేక ప్రాంతాలలో ఆహారపరిస్థితి తీవ్ర ఆందోళన కరంగా వుందనీ, వెంటనే సహాయక కార్యక్రమాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ బెంగాల్ రాష్ట్ర కిసాన్‌సభకు చెందిన ఒక ప్రతినిధి వర్గం బెంగాల్ గవర్నర్ ధర్మవీరకు ఒక మెమోరాండం సమర్పిస్తూ తెలియచేసింది

ప్రతినిధివర్గానికి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ విశ్వనాథ ముఖర్జీ నాయకత్వం వహించారు

మెమోరాండం సమర్పణ తర్వాత శ్రీ విశ్వనాథముఖర్జీ విలేకరులతో ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు

మిడ్నపూర్ హౌరా 24 పరగణాల నాడియా, హుగ్లీ జిలాలలోనూ అలాగే కొన్ని ఉత్తర బెంగాల్ జిలాలలోనూ తీవ్రమైనా ఆహార పరిస్థితి వున్నదని ఈ మెమోరాండంలో తెలియచేశారు. ప్రజలు ఆకలితో మలమల మాడిపోతున్నారనీ గ్రామీణ ప్రాంతాలలో వివిధ వర్గాలలో కరువు పరిస్థితులు సంభవిస్తున్నాయని తెలియచేశారు

అనావృష్టికి వరదలకు గురిఅయిన ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలనీ, రేషన్ షాపులద్వారా ప్రజలకు వీలు,తగినంత ఆహారం సరఫరా చేయించాలని యీ ప్రతినిధి వర్గం డిమాండ్ చేసింది.

చౌకగా ఆహార పదార్థాలు లభ్యమయ్యే కాంటీన్‌లు తెరవాలని, భారీయెత్తునసహాయ కార్యక్రమాలు సాగించాలని తెలియచేసింది

వ్యవసాయ అవసరాలు తీర్చుకొనడానికి వీలుగా రైతులకు, కౌలుదార్లకు తగినన్ని రుణాలు యివ్వాలని డిమాండ్ చేసింది. ప్రజా సంఘాల సహకారంతో దొంగ నిల్వదారులు,వ్యాపారస్తులు వ్యలాభార్జనపరులకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చెయ్యవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది ఆహార నేరస్థులను తీవ్రంగా శిక్షించవలసిందిగా కోరింది.

రాష్ట్ర ప్రభుత్వానికి 40000 టన్నుల గోధుమ, సహాయ కార్యక్రమాలకు డబ్బు ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని అడిగామని శ్రీ ధర్మవీర చెప్పారని శ్రీ విశ్వనాథముఖర్జీ చెప్పారు

కేంద్రసాయం రాగానే సహాయ కార్యక్రమాలు ప్రారంభించగలమని ఆయన చెప్పారని శ్రీ ముఖర్జీ తెలియచేశారు.

హాల్దియావద్ద నూనె జెట్టీకి ప్రారంభోత్సవం

కలకత్తా మే 21

కలకత్తా రేవుకు దిగువన 66 మైళ్ళలో హాల్దియావద్ద నూనె ఓడల రాకపోకలకు వీలుగా నిర్మించిన జెట్టీకి కేంద్ర రవాణా నౌకాశాఖ మంత్రి శ్రీ వి కె ఆర్ వి రావు నేడు ప్రారంభోత్సవం చేశారు

బరౌని హాల్దియాలమధ్య నూనె గొట్టాల నిర్మాణం పూర్తికాగానే, జూలై నుంచి ఈ రేవుకు నూనె ఓడల రాకపోకలు ప్రారంభం అవుతాయి బరౌనినుంచి నాఫ్తా ఎగుమతికి కిరోసిన్ దిగుమతికి ఈ జెట్టీ ప్రథమంగా వాడతారు దీని నిర్మాణానికి రెండు కోట్లు ఖర్చయింది. కలకత్తాపోర్టుకు చెందిన పైలెట్ వెసెల్ ఒకటి ఈ రోజు కేంద్రమంత్రిని తీసుకుని ఈ జెట్టీవద్దకు వచ్చింది, జెట్టీ నిర్మాణంలో పాల్గొన్న కార్మికులు ఉద్యోగులు మంత్రికి ఘనస్వాగతం యిచ్చారు

1971 నాటికి హాల్దియా రేవు వినియోగంలోకి వస్తుందని శ్రీ వి కె ఆర్ వి రావు ఈ సందర్భంలో మాటాడుతూ అన్నారు. మిడ్నపూర్ జిల్లాలో ఈ రేవు వుంది

కలకత్తా రేవు రద్దీని తగ్గించటం కోసం దీనిని నిర్మిస్తున్నారు. 9 చదరపుమైళ్ళ విస్తీర్ణంలోని దీనినిర్మాణం చురుగ్గాసాగుతోంది, 1971 నుంచి ప్రారంభించి బొగ్గు, ఇనుము ఉక్కు, ఎరువులు ఆహారధాన్యాల రవాణా ఈ రేవుద్వారా జరుగుతాయి ఏటా కోటిటన్నుల సరుకుల్ని ఈ రేవుద్వారా రవాణా చేయవచ్చు.

పశ్చిమపాకిస్తాన్‌లో ముస్లిం తెగలమధ్య ఉద్రేకాలు

పాకిస్తాన్ హోంమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ మే 21

పశ్చిమ పాకిస్తాన్‌లోని ముస్లింతెగలమధ్య ఉద్రేకాలు తీవ్ర మవుతున్నవి

ఈ విషయం పాకిస్తాన్ హోం మంత్రి ఖాజీ ఫజ్లుల్లా తీవ్రతర మవుతున్న ముస్లింతెగల మధ్య ద్వేషాన్ని విమర్శిస్తూ యీ మధ్య హత్యలకు దారితీస్తున్నదృష్ట్యా వెల్లడించుకున్నది

పాకిస్తాన్ పౌరులలో ఒకతెగవారి విశ్వాసాలను దెబ్బతీసే వ్యక్తులెవరైనా వుంటే ప్రభుత్వం వారిని కట్టిపెడుతూనేవుంటుందని ఆయన పశ్చిమ పాకిస్తాన్ శాసనసభలో ప్రకటించారు

పాకిస్తాన్‌లోని పౌరులందరికీ ఏమత విశ్వాసాలనైనా ఏ ప్రత్యేకతెగలోని విశ్వాసాలనైనా ఆచరించే హక్కు ఉన్నదని అటువంటివారికి ప్రభుత్వంతగు భద్రత కల్పిస్తుందని కూడ శ్రీ ఫజ్లుల్లా అన్నారు.

ఖారిజ్ తెగకు చెందిన ముస్లిం ప్రవక్తలు శుక్రవారం జూమా ప్రార్థనలోని 'ఖుత్బా' ఉపన్యాసాలు బాధ్యతా రహితంగాను రెచ్చగొట్టేవిగాను ఉన్నవని ఆయన తన విచారాన్ని వ్యక్తపరిచారు

ఆ ఉపన్యాసాలు ముసింలలోని మైనారిటీ తెగలైన క్వాదియన్లు, మీర్జాయిలు, దియోబందీలు, మౌదూదీలను, వహాబీలను, రెచ్చగొట్టేవిగా ఉన్నవని ఆయన వివరించారు.

ఇకమీదట ప్రభుత్వం అలాటి దుశ్చర్యలను సహించదని వారిపై కఠిన చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని కూడ ఆయన అన్నారు.

ఏ రాజకీయ పార్టీ పైనా ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోదనీ, అయితే ఒక మతంలోని వ్యక్తుల మధ్య, కొన్ని తెగల మధ్య అసంతృప్తి పెంచుతూన్న వారికి మాత్రం స్థానం లభించదని ఆయన అన్నారు.

100. వ. ఎయిర్ బ్లాస్ట్ సర్క్యూట్ బ్రేకర్ ఉత్పత్తి

హైదరాబాద్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో

హైదరాబాద్, మే 21

100 వ ఎయిర్ బ్లాస్ట్ సర్క్యూట్ బేకర్ త్వరలో హైదరాబాద్ హెవీ ఎలక్ట్రికల్ కర్మాగారంనుండి బయటకు రానున్నది. దీనిని ఉత్తరప్రదేశ్ విద్యుత్‌బోర్డుకు సప్లయి చేస్తారు

విద్యుచ్ఛక్తి లైన్లలో ఏవైనా పొరపాట్లు వుంటే విద్యుత్ ప్రవాహం దానంతట అదే ఆగేటట్లు ఈ బేకర్ చేస్తుంది. హైదరాబాద్ హెవీ ఎలక్ట్రికల్స్ 1965 లో ప్రారంభం అయ్యింది త్వరలో ఆయిల్ సర్క్యూట్ బ్రేకర్ కూడా యిక్కడ తయారు కానున్నది

"అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ మహాధినేత మహామహోపాధ్యాయులు సోవియట్ రాజ్య నిర్మాత రచించిన ఈ మౌలిక గ్రంథం ఆ రోజుల్లో అనేకమంది కమ్యూనిస్టులను పట్టుకుపీడిస్తున్న అతివాద, ఒంటెత్తు దుస్సాహసిక ధోరణులను అతి నిశితంగా దుయ్యబట్టింది మార్క్సిస్టు వ్యూహాన్ని ఎత్తుగడలను అది బహు చక్కగా వివరిస్తున్నది వర్తమాన సజీవ ప్రాధాన్యం కలిగిన గ్రంథం అది.

పేజీలు 160, వెల : రు 0-60

పోస్టేజి అదనం : ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజారు హైదరాబాద్

ADMARK

కమ్యూనిస్టు కార్యకర్తలపై దుండగుల దాడి

బీహార్‌లోని హజారీబాగ్ జిల్లాలో

హజారీబాగ్, మే 21

బీహార్‌లోని హజారీబాగ్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ శివానందన్ ఝాతో సహా మొత్తం 5 గురు కమ్యూనిస్టు కార్యకర్తలపై జాంధ్యావర. మ్యోహాన్ అనే గ్రామం వద్ద 30 మంది దుండగులు దాడి చేసి గాయపరిచారు ఈ సంఘటన గత ఆదివారం రాత్రి జరిగింది ఈ సమాచారం పోలీసు వర్గాలు తెలియచేశాయి.

ఆ గ్రామంలో బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం కమ్యూనిస్టు నాయకులు హజారీబాగ్‌కు తిరిగి వస్తుండగా దారి మధ్యలో ఈ దాడి జరిగింది,

వారు ప్రయాణం చేస్తున్న కారుకు దుండగులు నిప్పంటించారు. కమ్యూనిస్టు కార్యకర్తలు దగ్గరలో ఉన్న ఒక షాపులో తలదాచుకొనగా దుండగులు ఆ షాపుపై కూడా దాడి చేశారు

షాపులోని ఆహారపదార్థాలను, డబ్బును మొత్తం 7 వేల రూపాయల విలువ లూటీ చేశారు దగ్గరలో ఉన్న వైద్యాలయంపై దాడిచేసి 2వేల రూపాయల ఖరీదైన మందుల్ని డబ్బుని లూటీ చేశారు

అమలాపురం కాలువకు నీరు వదలని స్థితి

నారుమళ్ళకు తీవ్రనష్టం!

అమలాపురం మే 21

అమలాపురం కాలువలో ఇంతవరకు నీరు వదలనందువల్ల రైతులు వ్యాపారస్తులు ప్రజలు తీవ్ర అవస్థలకు గురి అవుతున్నారు

వ్యవసాయం పనులు పూర్తిగా నిలిచిపోయాయి ఇదివరకే నారుకై జల్లిన వరి నారు ఎండిపోతున్నాయి నీటి కొరతవల్ల కొత్తగా నారుకై నీళ్ళే అవకాశంలేదు పశువులు నీరులేక అల్లాడిపోతున్నాయి

ఈ కాలువకు మరమ్మతు అవసరంలేకున్నా వ్యవసాయ తరుణంలోనే పనివెల అమలాపురంపట్నం మధ్య మరమ్మతు చేస్తున్నారు. సహజంగా పద్ధతి ప్రకారం కాలువ మరమ్మతులు ఏప్రిల్‌నుండి 15 మే వరకు జరుగవలసి వుంది.

కావున వెంటనే అధికారులు జోక్యం చేసుకొని కాలువలో నీరు వదిలే ఏర్పాటు చేసి ఇంకా నష్టం కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

బెంగాల్ సచివాలయంలో పని బంద్ :

ఉద్యోగుల నాయకుని సస్పెన్షన్‌కు నిరసన

కలకత్తా మే 21

పశ్చిమ బెంగాల్‌లోని విద్యాశాఖలో ఒక ఉద్యోగిని సస్పెండు చేసినందుకు నిరసనగా బెంగాల్ ప్రభుత్వ సెక్రటేరియట్ సిబ్బంది నేడు "పనిబంద్" చేసి సెక్రటేరియట్ ఆవరణలో సుమారు నాలుగు గంటలపాటు ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శనలో ఎక్కువభాగం విద్యాశాఖకు చెందినవారు. ప్రదర్శన ముగిసిన వెంటనే యీ ప్రదర్శకులు శాంతియుతంగా విడిపోయారు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య సమన్వయ కమిటీ పిలుపునందుకొని మే 16న ఒక రోజు నిరసన సమ్మె జరుపుతున్న సందర్భంలో పనికి వెళుతున్న ప్రభుత్వోద్యోగుల అప్రెసమ్మెలో పాల్గొనేందుకు ఒత్తిడి చేశారనే నేరంపై శ్రీ విమలేందు భట్టాచార్యను మొదట అరెస్టుచేశారు అనంతరం అతనిని ఉద్యోగం నుండి సస్పెండు చేశారు

కోర్టులో కేసుదాఖలు చేయబడిన ఉద్యోగుల నందరినీ సస్పెండు చేయవలసిందిగా సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శి ఒక సర్క్యులర్ పంపారు.

నేటి సమ్మెదారులు విద్యాశాఖ డైరెక్టరును సెక్రటేరియట్‌లో కలుసు కునేందుకు ప్రయత్నించగా విద్యాశాఖ డైరెక్టరు వారిని కలుసుకొనేందుకు తాకకర్తురని వారికి తెలియజేశారు

దానిపై నేటి "పని బంద్" తదుపరి ప్రదర్శన జరుపబడింది

సోవియట్ పౌరుని 163వ జన్మదినం

న్యూఢిల్లీ, మే 22

బాకూ నగర సమీపంలోని అజ్ఞావా అనే ఒక చిన్న గ్రామంలో షిరాలిముస్లిమోవ్ అనే ఒక సోవియట్ పౌరుడు నిన్న తన 163వ జన్మదినోత్సవం అతి వేడుకగా జరుపుకున్నారు ప్రపంచంలోకల్లా అతి వృద్ధుడితడేనని టాస్ తెలియజేసింది.

ఇతని మునిమనుమడికి యిటీవలనే ఒక కుమారుడు జన్మించాడు.

ఈ జిల్లాలో వంద సంవత్సరాలకు పైబడిన వృద్ధులు మొత్తం 80 మంది వున్నారు. ఈయనలో ఇప్పటికీ వృద్ధాప్యపు లక్షణాలేవీ కన్పించవు అతడెన్నడూ పెద్దగా జబ్బుపడలేదు. కంటిచూపు శ్రవణశక్తి యీ నాటికీ దివ్యంగా వున్నాయి

పత్రికా ఉద్యోగుల వేతన సమస్య:

ఢిల్లీ ఒప్పందం సిఫారసుమాత్రమేనట

పత్రికా యజమానుల సంఘం తీర్మానం: పాత్రికేయ సంఘ నాయకుల ఆశ్చర్యం

న్యూఢిల్లీ, మే 21

పాత్రికేయులు, పత్రికారంగంలోని ఇతర ఉద్యోగుల వేతనాలబోర్డు సిఫారసుల అమలు విషయమై ఏప్రిల్ 28 వ తేదీన యజమానుల సంఘానికి, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులకు మధ్య కుదిరిన ఒప్పందాన్ని పత్రికా యజమానులంతా తూచ తప్పకుండా అమలు జరపాలని నిబంధనఏమీలేదని, ఆ ఒప్పందం కేవలం సిఫారసులాంటిదేనని పత్రికా యజమానులసంఘం కార్యవర్గం నేడొక తీర్మానం చేసింది

ఆ ఒప్పందం పై సంతకాలు జరిగే సమయంలోనే తామీ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి,ఉద్యోగుల సంఘాల ప్రతినిధులకూ తెలిపామని ఆ తీర్మానం అన్నది.

యూనియన్ నాయకుల ఆశ్చర్య ప్రకటన

పత్రికా యజమానుల సంఘం చేసిన ఈ ప్రకటనవల్ల అఖిలభారత పాత్రికేయుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ వి. యన్. భూషణ్ రావు పత్రికా ఉద్యోగుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. కొల్హాట్కర్‌లు నేడు తమ ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

"ఒప్పందాలను సిఫారసులుగా పరిగణించటం ఇంతవరకు మేము వినలేదు" అని వారన్నారు ఒప్పందంఅన్నాక దానిని అన్ని పక్షాలు ఆమోదించి అమలు జరపటం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

కొన్ని వార్తా పత్రికలకు సంబంధించి పనివారం గురించి ఆయా పత్రికల యజమానులకు - ఉద్యోగులకు మధ్య సంప్రదింపులు జరుపుతుండగా యజమానుల సంఘం ఇటువంటి ప్రకటన చేయటంవల్ల వాతావరణం కలుషితం కాగలదని యూనియన్ నాయకులు హెచ్చరించారు

వేతనాల సమస్యపై ఏ పత్రికలోనయినా సమ్మె జరిగితే అందుకు బాధ్యత యజమానుల సంఘానిదేనని స్పష్టం చేశారు

పత్రికా రంగంలో నేడేర్పడిన పరిస్థితిని గమనిస్తున్న ఆలోచనాపరులంతా యజమానుల వైఖరిని జాగ్రత్తగా గమనిస్తుండాలని కోరారు

పాత్రికేయేతరుల వేజ్‌బోర్డు సిఫారసుల విషయంలో ఇంకా చర్చలు కొనసాగింపటానికి తమ నాయకత్వం సిద్ధంగా వున్నదని యజమానుల సంఘం కూడా ఏ తర్వాతైనా చర్చలలో పాల్గొనాలని కోరారు

యజమానుల సంఘం తన సంఘ సభ్యులు అంగీకరించిన ఒప్పందాలను అమలుజరిపించలేకపోతే అందుకు బాధ్యత ఉద్యోగులదికాదని స్పష్టం చేశారు

భారత్ - పాక్ నిపుణుల చర్చలు పొడిగింపు

న్యూఢిల్లీ, మే 21

తూర్పుగా ప్రవహించే నదీజలాల వినియోగం విషయమై భారత్ - పాక్ నిపుణుల మధ్య జరుగుతున్న సంభాషణలు 23 వ తేదీవరకు పొడిగించబడ్డాయి.

మే 13న ప్రారంభమైన చర్చలు ప్రారంభమైన 4 రోజుల్లో ముగుస్తాయని భావించారు. కాని ఇంకా 2 రోజులకైనా చర్చలు ముగిసేటట్లు కనిపించటంలేదు

సాంకేతిక విషయాలగురించి చర్చలు జరుగుతున్నందున ఈ జాప్యం జరుగుతున్నదని చర్చలలో ఎటువంటి ప్రతిష్ఠంభన ఏర్పడలేదని తెలుస్తోంది

ఫరక్కా బ్యారేజి నిర్మాణస్థలం పరిశీలనకు పాక్ నిపుణులకు అనుమతి యివ్వటానికి భారత ప్రభుత్వం సమ్మతించింది.

తూర్పు పాకిస్తాన్‌లోని ప్రాజెక్టులను భారత్ నిపుణులు సందర్శించటానికి పాకిస్తాన్ సమ్మతించింది

బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

ఏకగ్రీవ ఎన్నికకై కేంద్ర కాంగ్రెస్ పెద్దల ప్రయత్నాలు

పాట్నా మే 21

కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగజ్జీవనరాం, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, శ్రీ సాదిక్ అలీ రేపు ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చిన తర్వాత బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగవచ్చునని భావించబడుతున్నది

బీహార్ కాంగ్రెస్ అధ్యక్ష పదవినుండి వైదొలగుతున్న రాష్ట్ర నాయకులు శ్రీ రాజేంద్ర మిశ్రా ప్రోద్బలంతో శ్రీ కె బి సాహే, శ్రీ యం పి సిన్హా, శ్రీ యస్ సిన్హా నేటి సాయంత్రం ఇక్కడ సదాకత్ ఆశ్రమంలో సమావేశమయి యీ విషయం చర్చించారు.

రేపు సాయంత్రం ఢిల్లీ నాయకులంతా వచ్చే వరకు ఈ చర్చలు కొనసాగుతాయి

నామినేషను ఆఖరి తేదీ మే 23 వరకు పొడిగించారు

అధ్యక్ష ఎన్నికకు ఒక ఏకగ్రీవ ఆమోదం జరుగనియెడల మాజీ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ ఎల్‌నాధ్‌ఖాన్ ఎం పి తాను పోటీ చేయవలెనని లాంఛనప్రాయంగా ప్రకటించారు.

మాజీ విద్యాశాఖమంత్రి శ్రీ యస్ యన్ సిన్హా, మాజీ ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఎ క్యు అన్సారి పేర్లుకూడ వినవస్తున్నాయి శ్రీ కె. బి సాహే అనుచరుడు శ్రీ సిన్హాను, కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుడు శ్రీ యం పి. సిన్హా అనుచరులు శ్రీ అన్సారీని బలపరుస్తున్నారు

ఏమైనప్పటికీ యీ ఎన్నిక తమ పదవి నిలబెట్టుకోవడం కోసం ఏకగ్రీవంగా జరగాలని కాంగ్రెసుపెద్దలు తంటాలుపడుతున్నారు.

ఏమైనప్పటికీ ఏకగ్రీవ ఎన్నికే జరగాలని శ్రీమతి తారకేశ్వరిసిన్హా అన్నారు. అయితే అవినీతిఆరోపణలకు గురైనవారెవరూ పోటీ చేయరాదని చెప్పే కాంగ్రెసు వాదుల పక్షపాతబుద్ధిని నేను వ్యతిరేకిస్తున్నాను అని ఆమె అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో కోర్టు రుసుం రెట్టింపు

లక్నో మే 21

ఉత్తర ప్రదేశ్‌లో రిట్ పిటీషన్‌లకు చెల్లించాల్సిన కోర్టు రుసుమును, 50 రూపాయలనుండి 100 రూపాయలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

అల్లరి చిల్లరగా కేసులను దాఖలుచేయటాన్ని నిరోధించేందుకు హైకోర్టుకు వృథా వ్యయం తగ్గించేందుకు యీ నిర్ణయం తీసుకొనబడింది.

పుదుచ్చేరి కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి డి.యం.కె.లో చేరిక

పుదుచ్చేరి మే 21

పుదుచ్చేరిలోని మాజీ కాంగ్రెసు ముఖ్యమంత్రి ప్రస్తుత యు డి యఫ్ శాసనసభ నాయకుడు అయిన శ్రీ ఎడ్వర్డ్ గూబర్ట్ డి. యం కె పార్టీలో చేరారు

రాష్ట్ర డి యం కె నాయకుడు తిరువరకర్ను యీ విషయాన్ని నేడిక్కడ ప్రకటిస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై శ్రీ గూబర్ట్‌కు సహృదయపు సందేశం పంపారని కూడా చెప్పారు

వచ్చే అక్టోబరులో జరగనున్న పుదుచ్చేరి మున్సిపల్ ఎన్నికలలో డి యం కె పార్టీ పోటీ చేస్తుందని కూడా ఆయన తెలియజేశారు

నార్వే నౌక మంటలపాలు

లండన్ మే 21

6000 టన్నుల బరువుగల నార్వే నౌక నేడు ఉత్తర సముద్రంలో మంటలపాలైంది అందులోని 187 మంది ప్రయాణీకులు, సిబ్బంది నౌకను వదిలి ప్రాణాలు దక్కించుకున్నారు

ఈ నౌకను 1951లో బ్రిటన్‌లో తయారు చేశారు. న్యూకాజిల్, ఓస్లో మధ్య ఈ నౌక నడుస్తోంది

ప్రయాణీకులను, సిబ్బందిని పడవల ద్వారా సురక్షిత ప్రదేశాలకు చేర్చారు.

డెన్మార్క్ ఓడరేవుకు యీ ప్రమాదం సంభవించిన స్థలం 170 మైళ్ళ దూరంలో ఉంటుంది.

అస్సాంకు కేంద్రం నుండి గోధుమలు

షిల్లాంగ్, మే 21

కేంద్రం అస్సాంలోని కరువు ప్రాంతాలకుగాను ప్రస్తుతం 14000 టన్నుల దేశవాళీ గోధుమలను కేటాయించిందని సరఫరాశాఖ మంత్రి శ్రీ రమేష్‌చంద్ర నేడిక్కడ అన్నారు.

వీటికి అదనంగా యింకా ఈ నెలలో 21000 టన్నుల విదేశీ గోధుమను కూడా సరఫరా చేయాలని కేంద్రం వాగ్దానం చేసిందని, వీటికితోడుగా భారత ఆహార సంస్థకు 3500 టన్నుల గోధుమలు సరఫరాకు ఆర్డరు యిచ్చామని ఆయన అన్నారు.

గోల్‌పారా, కరువు పరిస్థితులున్న గారో జిల్లాలో నీటి రాకవల్ల పరిస్థితి మెరుగు పడుతుందని ఆయన అన్నారు.

గోపవారి గూడెం అగ్ని బాధితులకు 5 వేల రూ॥ సహాయం

నిజాం ట్రస్ట్ ప్రకటన

హైదరాబాద్ మే 22

నిజాం ట్రస్ట్ వారు గోపవారిగూడెం అగ్ని బాధితులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నేడు ప్రకటించారు

ఈ సహాయం రెడ్‌క్రెస్ సొసైటీ ద్వారా పంపబడుతుంది పది రోజుల క్రితం గోపవారిగూడెంలో పెండ్లిపందిరి అంటుకొన్న సందర్భంలో 70 నిండు ప్రాణాలు ఆహుతై పోయిన విషాద సంఘటన పాఠకులు ఎరిగినదే

కాంగ్రెస్‌కు గుండె మార్పు: హర్యానా మధ్యంతర ఎన్నికలపై శ్రీ రాజాజీ వ్యాఖ్య

మద్రాసు మే 21

హర్యానా మధ్యంతర ఎన్నికలపై స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారి వ్యాఖ్యానిస్తూ "హర్యానా కాంగ్రెస్‌కు గుండె మార్పుగా పనిచేసిందని ఈ విషయం పత్రికలలో పతాక శీర్షికలు సంతరించుకున్నదని అన్నారు.

"గతంలోని కొన్ని మరుపురాని పాట్లు ఉన్నాయి అప్పుడు కాంగ్రెస్ పరాజయం ఒక పెద్ద వార్తగా భావించేవారు నేడు కాంగ్రెస్ విజయవార్తను ఒక అద్భుతంగా భావిస్తున్నారని స్వరాజ్య వార పత్రికలో శ్రీ రాజాజీ రాశారు.

స్వతంత్రపార్టీకి చాలా తక్కువ బలం మున్నదనే విషయంపై వ్యాఖ్యానిస్తూ అబద్ధపు వివాదాలతో అమాయకులైన ఓటర్లను మోసగించుటమంత సులభమని అన్నారు స్వతంత్రపార్టీ కార్యకర్తలు నమ్మకంతో దృఢదీక్షతో పనిచేయాలని అన్నారు

పాకిస్తాన్ వ్యతిరేక, ముస్లిం వ్యతిరేక వివాదాలిస్తూ విజయాలు సాధించవచ్చునని భావించిన జనసంఘ్ ప్రజల విశ్వాసాన్ని పొందలేకపోయిందని ఆయన అన్నారు.

నిజాం పంచదార ఫ్యాక్టరీ అమ్మకాల కార్యాలయ ప్రారంభం

విజయవాడలో

విజయవాడ, మే 22

నిజాం పంచదార ఫ్యాక్టరీ లిమిటెడ్‌కు చెందిన అమ్మకాల కార్యాలయానికి నేడు ఉదయం యిక్కడ కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ జహీర్ ఏ. ఖాన్ ప్రారంభోత్సవం చేశారు

ఈ సందర్భంగా జరిగిన సభకు గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షతవహిస్తూ ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకుమించి పరిశ్రమలు సాధించాయని నిజాం పంచదార ఫ్యాక్టరీ ఒక నిదర్శనమని అన్నారు

ఈ సభలో శ్రీయుతులు కె ఆర్ అయ్యంగార్, గోమెజ్, యం, సత్యనారాయణ ప్రసంగించారు,

సభ ప్రారంభంలో నిజాం పంచదార ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి ఎస్ ఎస్ మణి స్వాగతం చెబుతూ ఈ సంస్థ 30 ఏండ్ల క్రితం స్థాపించబడింది, రోజుకు 1200 టన్నుల చెరకును ఈ ఫ్యాక్టరీలో ఆడించటం జరుగుతున్నదని, ఈ సంస్థ క్రింద 16 వేల ఎకరాలున్నవని అన్నారు.

మొలాసిస్ వృథా పోకుండా దేశంలో కల్లా పెద్దదైన ఆల్కాహాల్ ఫ్యాక్టరీని నిర్మించటం జరిగిందని, కార్బండయాక్సైడ్ సిలెండర్లను కూడ సరఫరా చేస్తున్నామని తెలిపారు.

ఈ సంస్థ క్రింద పశువులకూ కోళ్ళకూ కావల్సిన ఆహారాన్ని ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ నిర్మాణం ఒక నెలరోజులలో పూర్తి అవుతుందని ఆయన చెప్పారు

శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది.

తదనంతరం అల్పాహారవిందు జరిగింది.

ఏలూరు రోడ్డులోని అమీనా మంజిల్ భవనంలో ఈ అమ్మకాల కార్యాలయాన్ని ప్రారంభించారు.

తాము అజేయులము! వెస్టు మోర్లాండ్ ప్రగల్భాలు

నహాట్రాంగ్ (దక్షిణ వియత్నాం). మే 21

వియత్నాం పోరాటంలో అమెరికా, దాని మిత్ర రాజ్యాలకు ఎన్నటికీ పరాజయం కలగదు అని దక్షిణ వియత్నాంలోని అమెరికా బలగాల అధిపతి జనరల్ వెస్ట్‌మోర్లాండ్ తాను పదవీ విరమణ చేస్తున్న సందర్భంలో తన గౌరవార్థం సైగాన్‌లో దక్షిణ కొరియా సైనికపటాలం యేర్పాటు చేసిన ఒక విందులో చెప్పారు.

19 సంవత్సరాలుగా వియత్నాం రంగంలో పనిచేసిన వెస్ట్‌మోర్లాండ్ జూన్‌నెలలో స్వదేశానికి తిరిగి వెళ్ళిపోతున్నారు. కొరియా యుద్ధంలోకూడా పాల్గొన్నారు "మనం కొరియా యుద్ధంలోనూ ఓడిపోలేదు" అని వెస్ట్‌మోర్లాండ్ చెప్పుకున్నారు

ఫ్రెంచి అణ్వస్త్ర పరిశ్రమ బంద్

దేశ వ్యాపిత సమ్మె ఫలితం

పారిస్ మే 22

ఫ్రెంచి కార్మికవర్గం ప్రారంభించిన దేశవ్యాపిత సమ్మె నిన్న అణుశక్తి కేంద్రాలకు కూడా వ్యాపించింది. ఫ్రెంచిఅణ్వస్త్ర బలగాలకు అవసరమైన పరంజామాను సమకూర్చే రెండు ప్రధాన కేంద్రాలలోని సిబ్బంది కూడా నిన్న సమ్మెలో చేరిన ఫలితంగా అవి మూతపడ్డాయి.

అణుబాంబులకోసం ప్లుటోనియం, హైడ్రోజన్‌బాంబులకోసం ట్రిటియమ్ సిద్ధం చేసే మార్కోల్ కర్మాగారం కూడా మూతపడింది.

ఈ కర్మాగారాలకు అనుబంధంగా పనిచేసే చిన్నచిన్న కేంద్రాలకూ ప్రయోగశాలలకు కూడా సమ్మె వ్యాపించింది

అరబ్ రాజ్యాల సైనిక బలం

ఇజ్రాయిల్ గూఢచారిశాఖ అధికారి వివరణ

మెల్బోర్న్, మే 22

అరబ్ రిపబ్లిక్ సిరియా దేశాలు పశ్చిమ ఆసియా యుద్ధంలో నష్టపోయిన ఆయుధ సంపత్తిలో చాలా భాగాన్ని సోవియట్ యూనియన్ అప్పుడే వాటికి సమకూర్చి పెట్టిందని ఇజ్రాయిల్ గూఢచారిశాఖ ఉన్నతాధికారిఒకరు ఇటీవల ఇక్కడ చెప్పారు.

ఇప్పుడు అరబ్బు దేశాలకు పూర్వం కంటే చాలా హెచ్చు ఆయుధాలు, సైనిక శక్తి వున్నది అని అతడు చెప్పాడు

"జాతి జీవనంలో రైల్వేల పాత్ర" ఫోటో ప్రదర్శనకు ఏర్పాటు

హైదరాబాదు, మే 21

దక్షిణ మధ్యరైల్వేఏర్పాటుచేసిన "జాతీయ జీవనంలో రైల్వేల పాత్ర" అనే ఫోటో ప్రదర్శనను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ఈ నెల 25 తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

ఈప్రదర్శనను హైదరాబాదులో రవీంద్ర భారతి ప్రక్కనవున్న కళాభవన్‌లో ఏర్పాటు చేశారు.

ప్రదర్శనను 25 వ తేదీన ఉదయం 9 30 నుండి సాయంత్రం 8 గంటలవరకు, 26 వ తేదీన ఉదయం 10నుండి సాయంత్రం 8 గంటలవరకు తెరచి ఉంటుంది.

మధ్యాహ్నం 1 గంటనుండి 4 గంటల వరకు విశ్రాంతి ఉంటుంది, ప్రదర్శనశాలలో ప్రవేశానికి రుసుము లేదు.

రక్షణ ఏర్పాట్లను అలక్ష్యం చేయరాదు

శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన

బెంగుళూరు, మే 21

భారత దేశానికి ఉన్న రెండు సమస్యల వల్ల చైనాపాకిస్తాన్‌ల నిరంతర బెదిరింపుల వల్ల భారత దేశ రక్షణ ఏర్పాట్లను ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయడానికి వీలులేదని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు ప్రకటించారు.

ఇక్కడి స్థానిక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌లో రక్షణ సంబంధ ఉత్పత్తి అభివృద్ధిని గూర్చి ప్రశ్నించగా శ్రీ స్వరణ్‌సింగ్, బెంగుళూరు కార్ఖానాను, నాసిక్ విభాగంలో మనకు కావలసిన విమానాల ప్రత్యామ్నాయ ఉత్పత్తి జరిగిందని అన్నారు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో ఎలక్ట్రానిక్ సాధనాల ఉత్పత్తి కొంతవరకు జరిగిందని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. వీటి నాణ్యత బాగున్నదని ఉత్పత్తివ్యయం విదేశాలకంటె మించలేదని ఆయన అన్నారు.

మరో ఎలక్ట్రానిక్ సాధనాల ఉత్పత్తి కేంద్రాన్ని ఎక్కడ నిర్మించాలనేది ఇంకా నిర్ణయం కాలేదని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు

భారతదేశానికి ఏ దేశం మీద దురాక్రమణ యుద్ధం చేయాలనే కోరిక లేదని, భారతీయులు శాంతి, సహజీవనాలనే ఎల్లప్పుడూ కోరుకుంటున్నారని కూడ ఆయన అన్నారు.

మనకు ఏ ఇతర దేశంలోనూ, నమ్మకంలేదనే మన పొరుగు దేశాల విమర్శ అర్థం లేనిదని ఆయన అన్నారు

ఆసియా ప్రాంతీయ సుస్థిరతకు ప్రాతిపదిక రక్షణగా వున్న భారత దేశమే శాంతి సుస్థిరతలకు ప్రధాన శక్తిగా ప్రపంచంలో పేరొందగలదని భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదని రక్షణ మంత్రి వివరించారు.

పాకిస్తాను, చైనాలో శిక్షణ అయిన సహాయాన్ని పొందుతున్న తిరుగుబాటు నాగాల విషయం ప్రభుత్వం జాగ్రత్తతో పరిశీలించిందని ఆయన అన్నారు,

మన రక్షణ ఏర్పాట్లు తగుకట్టుదిట్టం చేయబడ్డాయని తిరుగుబాటు నాగాలు ఏ మాత్రం ఉల్లంఘించినా వారిపై తీవ్రచర్యలు తీసుకోవటానికి సిద్ధంగా వున్నామని రక్షణమంత్రి వివరించారు.

తిరుగుబాటు నాగాల వ్యతిరేక చర్యలను ఎదుర్కొనడంలో నాగాలాండ్ ప్రభుత్వానికి కేంద్రం సహాయం చేస్తున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా దివితాలూకా అవుసుపూడి గ్రామ పంచాయితీలోని ఈ దిగువ సూచహించిన పనుల చేయుటకుగాను సీలు టెండర్లు ది 29 5.68 తేదీ బుధవారం సాయంత్రం 3½ గంటలవరకు ఈ దిగువ సంతకము చేసినవారిచే తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు హాజరయిన టెండరుదార సమక్షమున టెండర్లు తెరువబడును, టెండరుదార్లు నూటికి రు. 5/. చొప్పున చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
1.	కుక్కల వెంకటేశ్వరరావు యింటివద్దనుండి కావుల రామాలయం వరకు		
2.	ఏనుగ పుంటికోటయ్యయింటివద్దనుండి శివప్పచెరువు రేవువరకు		
3.	మరిపెట్టు వద్దనుండి కోనశెట్టివారి వీధి శివప్ప చెరువు రేవువరకు		
	పై మూడు రోడ్లు రప్పిపు వేయుటకు	రు 4000/	రు 200/

యేనుగ వెంకటేశ్వరరావు
సర్పంచ్, ది 20 5 68.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
బెల్డే ఎంటర్ ప్రైజెస్
141, రాష్ట్రపతి రోడ్
సికింద్రాబాద్ ఆం. ప్ర.
★
పని విధానము ఉచితముగా
చూపింతుము మీ దగ్గరి
రాలీఫాన్ డీలరును అడగండి

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకుడు: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ.